Published from Visakhapatnam PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 104 Issue No : 104 | గురువారం Thursday | మార్చి 19, 2026 19 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




# దివ్యాంగులకు ఎల్లప్పుడూ సంక్షేమాన్ని ఇచ్చేది మేమే



## దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- మంగళగిరి నుంచి పెనుమాక వరకూ వారితో కలిసి ప్రయాణించిన సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్
- తన నివాసంలో దివ్యాంగులకు సీఎం ఆత్మీయ విందు
- దివ్యాంగుల ముసుగులో లబ్ధిపొందుతున్న వారిని ఏరి వేయాలని సీఎంకు వినతి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

దివ్యాంగుల శక్తిని ప్రపంచానికి చాటేలా ఆత్మ స్థైర్యంతో పని చేసేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దివ్యాంగులు సాధికారత సాధించడానికి.. వారి గౌరవాన్ని మరింత పెంచడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని దివ్యాంగులకు అందుబాటులోకి తెస్తూ దివ్యాంగ శక్తి పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

ఈ పథకం ద్వారా ఏపీఎస్ ఆర్టీసీలోని సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. మొత్తంగా 21 కేటగిరీల బస్సుల్లో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ పథకాన్ని అమల్లోకి తెచ్చారు. దివ్యాంగుల వెంట వచ్చే సహాయకులతో కలిపి మొత్తంగా 12.76 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం కల్పించేలా ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి వచ్చింది. ఈ పథకం కోసం ఏటా రూ.207 కోట్ల రూపాయల

2 పేజీలో..

# ఎపికి రెడ్ అలర్ట్



## పలు జిల్లాల్లో పిడుగుపాటుతో కూడిన

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే మూడు గంటల్లో పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కలష్ణా జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల

2 లో..

## నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలమే

# పోలవరం ప్రాజెక్టు

## వారం రోజుల్లో డయాఫ్రాం వాల్ పూర్తి

- గత పాలకుల నిర్వాకంతో ప్రాజెక్టు 6-7 ఏళ్ల ఆలస్యం
- ప్రాజెక్టు నిర్వాసితులకు మూడోవిడతగా రూ.226 కోట్ల చెక్కు అందించిన సీఎం చంద్రబాబు
- భూసేకరణ, పునరావాస పరిహారం చెల్లింపుతో నిర్వాసితుల భావోద్వేగం, హర్షాతిరేకాలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పోలవరం ప్రాజెక్టు కోసం భూమిని, ఇళ్లను త్యాగం చేసిన నిర్వాసితుల్ని గుండెల్లో పెట్టుకుంటామని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. వారి త్యాగ ఫలితంగానే ప్రాజెక్టు సాకారం అవుతోందని ఆయన అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశమయ్యారు. భూసేకరణ పునరావాస, పరిహార ప్యాకేజీ కింద మూడో విడతలో రూ.226.61 కోట్ల చెక్కును నిర్వాసితులకు అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని మూడో విడతగా నిర్వాసితుల

2 లో..

## ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనంలో

# అగ్నిప్రమాదం

### 9 మంది మృతి



మిగతా 2లో..

## వచ్చే వారంతంలో

# పార్లమెంట్ సమావేశం

న్యూఢిల్లీ : పార్లమెంట్ వచ్చే వారాంతంలో ( మార్చి 28-29 తేదీల్లో) సమావేశం కానుంది. గురువారం 'ఉగాది', శుక్రవారం 'రంజాన్' సెలవులు కావడంతో.. పార్లమెంట్ వచ్చే వారాంతంలో సమావేశం కానుందని సంబంధిత వర్గాలు బుధవారం తెలిపాయి. గురువారం 'ఉగాది' శుక్రవారం ఈద్ సెలవులుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

2 పేజీలో..






# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- ఉచిత బస్సు సౌకర్యంతో పెరిగిన గౌరవం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీకాకుళం :

రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కొత్తగా ప్రారంభించిన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణస్తూ ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం..



## సంపాదకీయం

# పరాభవనామ ఉగాది !



కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది!

చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర-పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తులలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ష పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్షు అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్ ' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవు తుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్ల పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పనులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

## నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలమే

# పోలవరం ప్రాజెక్టు

మొదటి పేజీ తరువాయి



ఖాతాలకు ఈ మొత్తాన్ని జమ చేస్తున్నట్టు సీఎం వివరించారు.

పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి అని అది పూర్తి కావటంతో పాటు నదుల అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంగా వల్ల డయాఫ్రాం వాల్ దెబ్బతిందని... నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ రూ. వెయ్యి కోట్లతో కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. వారం రోజుల్లో డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి అవుతుందని, ప్రాజెక్టులో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయన్నారు. 21 నెలల్లో ప్రాజెక్టు పనులు ముమ్మరం చేశామన్నారు. వచ్చే ఏడాది ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని... రాష్ట్ర ప్రజలందరి కల సాకారం అవుతుందని సీఎం అన్నారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోలేదని... వరద నీటిలో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం నాటి సంగతులను గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టును, నిర్వాసితుల్ని దృష్టిలో ఉంచుకునే రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తోందని అన్నారు.

**21 నెలల్లో రూ.1943 కోట్ల పరిహారం చెల్లింపు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రాజెక్టు నిర్వాసితులకు వేగంగా చెల్లింపులు చేశామని సీఎం అన్నారు. 2025 జనవరిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మొదటి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు ఇచ్చామన్నారు. గత ఏడాది దీపావళికి రెండో విడతగా రూ. 916 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇప్పుడు మూడో విడతగా ఉగాదిని పురస్కరించుకుని నిర్వాసితులకు రూ.226.6 కోట్లను చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వివరిచారు. మొత్తంగా 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లను చెల్లించామని తెలిపారు. రెండు దశల్లో జరిగే ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తొలిదశలో 38,068 మంది నిర్వాసితులను తరలించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయని... ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. 2022లో గుర్తించిన 17,114 మంది నిర్వాసితులకు కాలనీలను నిర్మించి తరలించేలా చర్యలు చేపడుతున్నామని... 2027 ఏప్రిల్ కల్లా కాలనీలు పూర్తి చేసి పునరావాసం కల్పించేలా సంకల్పించామని వివరించారు. ఇంకా రూ.3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉందన్నారు. ప్రతీ నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నామని... ఇంటి జాగా కోసం ఇచ్చే మొత్తాన్ని రూ.2 లక్షలకు పెంచామని తెలిపారు. గత పాలనలో జరిగిన తప్పుల్ని సరిదిద్ది నిర్వాసితులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పునరావాస, పరిహారాన్ని పారదర్శకంగా నిర్వాసితులకు చెల్లిస్తున్నామని చెప్పారు. మూడో మారు గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందని... పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామన్నారు.


**గత పాలకుల నిర్వాకంతోనే ప్రాజెక్టు 6-7 ఏళ్ల ఆలస్యం**

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్టు 6-7 ఏళ్ల పాటు ఆలస్యం అయ్యిందని ముఖ్యమంత్రి నిర్వాసితులకు వివరించారు. కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను మార్చకుండా ఉంటే ప్రాజెక్టు పూర్తి అయిపోయేదని... నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం జరిగి ఉండేదన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే కంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.5 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులంతా ప్రజల హృదయాల్లో నిలిచి పోతారని సీఎం వ్యాఖ్యానించారు. నిర్వాసితులు అంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే తాము పనిచేస్తున్నామని అన్నారు. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని సీఎం ఆక్షేపించారు. పోలవరం నిర్వాసితుల పట్ల తమ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందన్నారు. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్మెంట్లోనూ శిక్షణ ఇస్తామని సీఎం వివరించారు. నిర్వాసితుల నుంచి వచ్చే అభినందనల్ని ప్రజాప్రతినిధులుగా తమకు, అధికారులకు గౌరవంగా భావిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

**పరిహారం చెల్లింపులతో నిర్వాసితుల్లో వెల్లువెత్తిన భావోద్వేగం**

గడచిన 21 నెలలుగా కూటమి ప్రభుత్వం తమ ఆవేదనను గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద డబ్బులు జమ చేస్తోందని నిర్వాసితులు ముఖ్యమంత్రికి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల నుంచి వచ్చిన నిర్వాసితులు హర్షాతిరేకాల మధ్య తమ అభిప్రాయాలను సీఎం ముందు వెలిబుచ్చారు. గత పాలనలో తమకు న్యాయం జరగలేదని... కూటమి అధికారంలోకి వచ్చాకే పునరావాస, పరిహార ప్యాకేజీ నిధులు తమ ఖాతాల్లోకి వచ్చాయని.. వీటితో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకుంటున్నామని వివరించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు కలకాలం పాలన సాగించాలని నిర్వాసిత మహిళలు భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ జి. సాయి ప్రసాద్, ఆర్ అండ్ ఆర్ అధికారులు హాజరయ్యారు.

# ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం



న్యూఢిల్లీ : ఢిల్లీలోని పాలెంలో బుధవారం నాలుగు అంతస్తుల భవనంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. ముగ్గురు గాయాలపాలయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. పాలెం మెట్రో స్టేషన్ సమీపంలోని శ్రీరామ్ చౌక్ వద్ద గల్లీ నెంబర్ -2లో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఆ బిల్డింగ్‌లోని బేస్మెంట్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో బట్టల దుకాణంతోపాటు కాస్మెటిక్స్ షోరం కూడా ఉంది. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. టాప్ రెండు ఫ్లోర్లలో ఇంటి యజమానులు ఉంటారు. వారు నిద్రిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులను ప్రవేశ్ (33), కమల్ (39), ఆషు (35), లాడో (70), హిమాన్షి (22)లుగా గుర్తించారు. వీరితోపాటు 15 ఏళ్లు, ఆరు, మూడు సంవత్సరాల చిన్నారులు కూడా అగ్నికి ఆహుతయ్యారు. దీపిక (28) అనే మహిళను ఇందిరిగాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చేసరికి మృతి చెందింది. ఈ ఘటనలో గాయపడిన అనీల్, సచిన్, ఓ బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టి మృతదేహాలను వెలికితీశారు.

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మృతులకు రెండు లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు తన సంతాపం తెలిపారు. ఈ ప్రమాద సమయంలో కాంగ్రెస్ సభ్యులు బాధితులకు సహాయం అందించాలని ఆమె కోరారు.

# దివ్యాంగులకు ఎల్లప్పుడూ సంక్షేమాన్ని ఇచ్చేది మేమే



ప్రజా ప్రభుత్వం ఖర్చు పెట్టనుంది. దివ్యాంగుల శక్తి పథకానికి సంబంధించిన ఈ నిధులను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది.

పథకం ప్రారంభించిన సందర్భంగా మంగళగిరి బస్టాండ్ నుంచి రాజధానిలోని పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బస్సులో ప్రయాణించారు. సుమారు 11 కిలో మీటర్ల మేర దివ్యాంగులతో ప్రయాణించిన నేతలు.. వారి కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను.. కార్యక్రమాలను వివరించారు. ఈ పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు, లబ్దిదారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు. దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసిన అనంతరం తన నివాసంలో దివ్యాంగ శక్తి పథకంలోని పలువురు లబ్దిదారులకు సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. విందుకు వచ్చిన వారిని ముఖ్యమంత్రి అప్యాయంగా పలకరించారు. వారితో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భోజనం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించటంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు. తమ వెంట వచ్చే సహాయకులకు ప్రయాణంలో 50 శాతం రాయితీ కల్పించటంపై హర్షం వ్యక్తం చేశారు.

**దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసం నింపుతాం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..." దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత వేడుకగా జరుపుకోండి. అందరికీ ఉగాది శుభాకాంక్షలు. 21 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. దివ్యాంగ శక్తి పథకం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోంది. నేను, పవన్ కళ్యాణ్, లోకేష్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో కలిసి ప్రయాణించటం సంతృప్తిని ఇచ్చింది. దివ్యాంగులంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశాం. దివ్యాంగులకు పింఛను కింద రూ.6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్ ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నాం. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. ఏటా పింఛన్ల కోసం రూ.33 వేలు ఖర్చు చేస్తున్నాం. ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. ఎలాంటి ఖర్చు లేకుండా దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. పనులకు, అవసరాలకు ఖర్చు లేకుండా ప్రయాణం చేయవచ్చు. నెలకు రూ.2 వేల దాకా ఆదా అయ్యే అవకాశం ఉంది. మొదటి నుంచి మేమే దివ్యాంగుల సంక్షేమానికి పని చేస్తున్నాం. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని ఆలోచనలు చేస్తాం. ఎంత ఖర్చు చేస్తున్నామో చూడడం లేదు... దివ్యాంగులకు గౌరవాన్ని ఏ మేరకు పెంచుతున్నామనే అంశం పైనే దృష్టి సారించాం. కూటమి అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమే. దివ్యాంగులకు అండగా నిలబడాలనే ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. మహిళల కోసం తెచ్చిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దివ్యాంగ శక్తితో లక్షల మందికి మేలు జరుగుతుంది. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను అభినందిస్తున్నాను."అని సీఎం అన్నారు.

**పేదల కోసం పని చేసే ప్రజా ప్రభుత్వమిది :** "దివ్యాంగులకు ఇంకా మేలు చేకూరుస్తాం... దానికి కొంచం సమయం పడుతుంది. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత దివ్యాంగుల సంక్షేమం కోసం కార్పొరేషన్‌ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. రూ.500గా ఉన్న పింఛను 2014లో టీడీపీ వచ్చాక రూ.1500 చేశాం. 2018-19 మధ్య రూ.3000కు పెంచాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ పెన్షన్ను రూ.6000 చేశాం. దివ్యాంగులను ఆదుకునే అవకాశాన్ని భగవంతుడు అందించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పని చేశాం. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలి.. పేదలను ఆదుకోవాలని ఆ ఎన్నికల్లో కలిశాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి అభ్యర్థులు గెలిచారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రాకుండా ఉంటే దివ్యాంగుల పింఛన్లు పెరిగేవి కాదు. దివ్యాంగ శక్తి పథకం వచ్చేది కాదు. స్కూటర్లు ఇచ్చినా ట్రై సైకిళ్లు అందించినా దివ్యాంగులను మిగతా వారికంటే ఎక్కువ ఆదరించాలి. దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లు అందించాం. వారికి మరింత మంచి చేస్తాం... మంచి చేసిన వారిని గుర్తుంచుకోవాలి. జరిగిన మంచిని 10 పది మందికి చెప్పాలి. సుస్థిర ప్రభుత్వం ఉంటే అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతుంది. ప్రతినెలా పేదల సేవలో కార్యక్రమం ద్వారా తెల్లవారు ఝామునే పింఛను ఇస్తున్నాం. అప్పులు చేసినా, కేంద్రం నుంచి నిధులు తెచ్చినా పేదల సంక్షేమం కోసమే. పట్టుదలకు దివ్యాంగులు మారుపేరు. కఠోర శ్రమతో సాధించే వరకు నిద్రపోరు. దివ్యాంగులకు క్రీడలు కూడా నిర్వహించాం...రాష్ట్రంలో ముందుకు వచ్చిన దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వెళ్లేలా చేస్తాం. గత ప్రభుత్వం చాలా తప్పులు చేసింది. దివ్యాంగుల పేరుతో బాగున్న వారు కూడా పింఛన్లు, ఉద్యోగాలు పొందారు. ఇది చాలా నీచం బాధాకరం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కూటమి కలకాలం ఉండాలి : దివ్యాంగులు :** సీఎం చంద్రబాబు ఇచ్చిన ఆత్మీయ విందుకు హాజరైన పలువురు దివ్యాంగులు తమ అభిప్రాయాలను... తమ భావాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ తో పంచుకున్నారు. కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఇలాగే కలిసి ఉండాలని... ప్రభుత్వం కొనసాగాలని కోరుకున్నారు. మంచి ప్రభుత్వం కొనసాగితే... తమకు సంక్షేమ పథకాలు ఇలాగే అందుతూ ఉంటాయని చెప్పారు. దివ్యాంగులుగా పుట్టినందుకు బాధగా ఉన్నా...ప్రభుత్వం తమను చూసుకుంటున్న విధానంతో సంతోషంగా ఉందన్నారు. తమను క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నారని...గత ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని పలువురు దివ్యాంగులు అభిప్రాయపడ్డారు. దివ్యాంగుల ముసుగులో కొందరు పింఛన్లు పొందుతున్నారని... పింఛన్ల వెరిఫికేషన్ చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అన్ని అవయవాలు సవ్యంగా ఉన్నారు కూడా దివ్యాంగులమని తప్పుడు సర్టిఫికెట్లు తెచ్చుకుని ప్రభుత్వ కోటాలో ఉద్యోగాలు పొందుతున్నారని... అలాంటి వారిని గుర్తించేలా వెరిఫికేషన్ చేయాలని సీఎంకు కొందరు దివ్యాంగులు విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అద్భుత విజయాన్ని అందుకుంది. అదే బాటలో ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' సూపర్ హిట్ అవుతుంది. ఇప్పటివరకు దాదాపు 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించారంటే ఈ పథకం ఎంతటి ఘన విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మొత్తం 12.70 లక్షల మంది దివ్యాంగులు ఉండగా.. ప్రస్తుతం 2 లక్షల మంది మాత్రమే పాస్‌లు కలిగి ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వారందరికీ పాస్‌లు అందేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం బస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వంద శాంతం మందికి పాస్‌లు అందజేసేలా పక్రియను సరళీకరణ చేస్తాం' అని అన్నారు.

## ఎపికి రెడ్ అలర్ట్



నిర్వహణ సంస్థ ఎండి ది ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం ఉండటంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## వచ్చే వారంతంలో పార్లమెంట్ సమావేశం

మార్చి 19,20 తేదీల్లో చేపట్టాల్సిన వివిధ మంత్రిత్వ శాఖల ప్రశ్నలను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. సుదీర్ఘ వారాంతం కారణంగా, వచ్చే శని, ఆదివారాలైన మార్చి 28,29 తేదీల్లో సభ యథావిధిగా పనిచేస్తుంది. అయితే ఆరోజుల్లో ఎటువంటి ప్రశ్నలు చేపట్టడం లేదు. రాజ్యసభలోనూ ఇటువంటి ప్రకటన చేశారు. గతంలో కూడా సభ వారంతంలో పనిచేసింది. ఇటీవల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు పార్లమెంట్ ఫిబ్రవరి 1వతేదీ ఆదివారం సమావేశమైన సంగతి తెలిసిందే.



# చేనేతకు చేయూతే లక్ష్యం..

- కళాత్మక చేనేత వస్త్రాలకు వేదికగా గాంధీ బునకర్ మేళా
- ఈ నెల 31వ తేదీ వరకు 14 రోజుల పాటు నిర్వహణ
- ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ చేనేత కళాకారులను ప్రోత్సహించాలి
- పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత, జౌళి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- చేనేతకు చేయూతే లక్ష్యంగా, చేనేత కార్మికులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి, ప్రోత్సహించేందుకు వీలుగా దేశంలోని ప్రముఖ చేనేత ఉత్పత్తులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్ర ప్రద ర్శన)ను నిర్వహిస్తున్నట్లు పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత, జౌళి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (చేనేత, జౌళి) ఆర్పీ సిసోడియా అన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత గాంధీ బునకర్ మేళాను ఆర్పీ సిసోడియా.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, అధికారులతో కలిసి విజయవాడలోని శ్రీ శేషసాయి కళ్యాణ వేదికలో బుధవారం ప్రారం భించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనా డు, ఉత్తర్ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానా తదితర రాష్ట్రాల చేనేత సంఘాలు, చేనేత సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన 115 స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి 112 చేనేత సంఘాలు, చేనేత సంస్థల స్టాళ్లు మేళాలో ఉన్నాయని.. రాష్ట్రం నుంచి 47 చేనేత సంఘాలు పాల్గొన్నాయని వివరించారు. గతేడా ది ఈ మేళాలో రూ. 3 కోట్ల విలువైన అమ్మకాలు జరిగాయని.. ఈసారి ఇది మరింత పెరిగే అవకాశముందన్నారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలతో పాటు పొరుగుజిల్లాల వస్త్ర ప్రేమికులు కూడా చేనేత వస్త్రాల విలువ, విశిష్టతను గుర్తించి ఈ మేళాను సద్వినియోగం చేసుకొని చేనేత కళను, చేనేత కార్మికులను ప్రోత్సహించాలని సిసోడియా కోరారు.

**వినూత్న డిజైన్లతో వస్త్ర మేళా:**

కలెక్టర్ డా. జి.లక్ష్మీశవినూత్న డిజైన్లతో అద్భుతమైన చేనేత వస్త్రాలకు గాంధీ బునకర్ మేళా వేదికగా నిలుస్తోందని, ప్రతిఒక్కరూ ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఉగాది, వేసవి నేపథ్యంలో జరుగుతున్న ఈ మేళాలో అపూర్వమైన వస్త్రాలు కొలువుదీరా యని.. ఎన్టీఆర్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల ప్రజలు మేళాను సందర్శిం చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతను, హస్తకళలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోందన్నారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ కింద ఉన్న కొండపల్లి బొమ్మలను వినూత్న డిజైన్లతో కళాప్రియులను అలరించేలా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎ.మురళీకృష్ణ, జాయింట్ డైరెక్టర్ జి.రాజారావు, ఆప్కో జీఎం కె.కన్నబాబు, విజయవాడ వీవర్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్సాహు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ సంకల్పం నుంచి దివ్యాంగ శక్తి పథకం

## -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,చల్లపల్లి: దివ్యాంగులను సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవించాలనే కూటమి ప్రభుత్వ సంకల్పం నుంచి "దివ్యాంగ శక్తి" పథకం ఆవిర్భవించిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ స్థాయి దివ్యాంగ శక్తి సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నియోజకవర్గంలో 41,938 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ రూ.18,47,09,500లు అందిస్తున్నట్లు తెలిపారు. వీరిలో దివ్యాంగులు 6,862 మంది, మంచానికి పరిమితమైన, వైద్య పింఛన్లు 321మంది పొందుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులను ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారన్నారు. ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పురస్కారానికి ఎంపికైన ఆచార్య మన్నవ సత్యనారాయణ, సత్యవాడ సోదరీమణులు అంధులు అయినప్పటికీ సాహిత్య, సంగీత రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దివ్యాంగులకు, వృద్ధులు, వితంతువులు, మంచానికి పరిమితమైన అభాగ్యులకు ఆసరాగా నిలిచేందుకు ఖచ్చితంగా ఒకటో తేదీ పెన్షన్లు అందిస్తోందని తెలిపారు. ఒకటో తేదీ సెలవు వస్తే ముందు రోజే పింఛన్లు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.తొలుత ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మండల పరిషత్ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట చలివేంద్రం ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, ఎంపీపీలు కోట విజయ రాధిక, తుంగల సుమతీదేవి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, గొరుముచ్చు ఉమా, పీఏసీఎస్ చైర్మన్లు బొందలపాటి వీరబాబు, గుత్తికొండ వంశీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ బాలాజీ, ఏఓ అతావుల్లా, సీనియర్ అసిస్టెంట్ శ్యాంసన్, అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కే.హనుమంతరావు, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, ఎంఈఓ పీ.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పీవీ మాధవేంద్రరావు, చెరుకూరి శ్రీనివాసరావు, కూటమి నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, బుల్లా కిషోర్, అనుమకొండ పూర్ణచంద్రశేఖర్, మిరియాల జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఉపాధ్యాయిని ఓలేటి ఉమా సరస్వతికి పురస్కారం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి: మచిలీపట్నం నేడు మచిలీపట్నం స్టార్ స్కూల్ నందు ఉగాది పండుగ సందర్భంగా మానవతా సేవా సంస్థ బహుముఖ రంగాలలో సేవ చేసిన ప్రముఖులకు ఉగాది పురస్కారాలు ప్రదానం చేసిం ది.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయినిగా , గిడుగు తెలుగు భాషా



పురస్కారం, పొందిన చల్లపల్లి మండలం పురిటిగడ్డ హైస్కూలు ప్లస్ లోని తెలుగు ఉపాధ్యాయుని డా.ఓలేటి ఉమా సరస్వతికి ఉగా ది పురస్కారాన్ని కోసూరి చంద్రశేఖర్ డి ఎస్పి డా.పి శ్రీరాం చేతులమీదుగా ప్రదానం చేశారు. దిట్టకవి వెంకటేశ్వరరావు,కొమరగిరిచంద్రశేఖర్, చింతలపాటి మురళీకృష్ణ మొదలగు వారికి ఉగాది పురస్కారం ప్రదానం చేశారు. డి ఎస్పి మాట్లాడుతూ తెలుగు భాష, పండుగలు సంస్కృతి పట్ల నేటి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి అని పిలుపు నిచ్చారు. పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే తనయుడు

## అత్యవసర స్థితిలో ఉన్న వ్యక్తి కోసం విజయవాడ వెళ్లి రక్తదానం చేసిన మండలి వెంకట్రామ్ (రాజాబాబు)

అవనిగడ్డ/ ప్రజాభూమి ప్రతినిధి రాజకీయమంటే అధికారం కాదు, అపదలో ఉన్న సాటి మనిషిని ఆదుకునే బాధ్యత అని నిరూపించారు మన అవనిగడ్డ నియోజకవర్గ యువనేత మండలి వెంకట్రామ్ (రాజా బాబు) గారు. తన తండ్రి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గారి అడుగుజాడల్లో నడుస్తూ, నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉండే ఆయన, తనలోని




గొప్ప మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. కొత్తపేట గ్రామానికి చెందిన చందన శ్రీనివాస రావు అనే వ్యక్తికి గుండె ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా AB+ve రక్తం అవసరమని మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ గ్రూప్ నిర్వాహకుల ద్వారా తెలిసిన వెంటనే, తన బిజీ షెడ్యూల్ను పక్కన పెట్టి హుటాహుటిన విజయవాడకు బయలుదేరారు. ఏమాత్రం తటపటాయించకుండా స్వయంగా రక్తదానం చేసి, ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టడంలో భాగస్వాములయ్యారు.నాయకుడంటే వేదికల మీద ఉపన్యాసాలు ఇచ్చేవాడు మాత్రమే కాదు, కష్టంలో ఉన్న కార్యకర్త కోసం, సామాన్యుడి కోసం తన రక్తాన్ని సైతం ధారబోసేవాడని రాజా బాబు గారు నిరూపించారు. ఆయన చూపిన ఈ సమయస్ఫూర్తి, సాటి మనిషిపై ఉన్న మమకారం నేటి యువతకు ఒక గొప్ప సందేశం. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలోనే నిజమైన తృప్తి ఉందనే విషయాన్ని ఆయన తన చేతలతో చూపించారు. సామాజిక బాధ్యతను గుర్తెరిగి, ప్రాణదాతగా నిలిచిన రాజా బాబు గారి సేవా నిరతికి మనందరం గర్విద్దాం. మీ ఉదారత మరెందరికో స్ఫూర్తిదాయకం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం.

# దివ్యాంగ శక్తి ప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు




ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పలు రాయితీలు కల్పించడంలో భాగంగా దివ్యాంగ శక్తి పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజా, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిలతో కలసి పామర్రు లోని సచివాలయం-1 నుండి దివ్యాంగులతో ఉన్న గూడూరుకు ఒక బస్సు, కూచిపూడి కి మరో బస్సు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పామర్రు నుండి గూడూరుకు నడిపిన బస్సులో జిల్లా కలెక్టర్ ప్రయాణించి స్వయంగా టికెట్ల యంత్రాన్ని మెడ లో ధరించి గూడూరుకు ఉచిత టికెట్లను వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివ్యాంగుల యోగక్షేమాలను విచారిస్తూ వారు ఎక్కడ నుండి వస్తున్నారు, ఏమేం పనులు చేస్తున్నారు, ఎవరికైనా ఆర్థిక సహాయం అందించాలా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందులో కొందరు కళ్ళం ఫణి కుమార్ రెడ్డి తనకు డైరీ అవుట్ లెట్ ఏర్పాటుకు, ఇటికాల రాంబాబు తనకు బడ్డీ కొట్టు పెట్టుకోవడానికి, శాంతిరాజు ఆటో కోసం , ఆర్థిక సహాయం అందించాలని కోరగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ వారి వివరాలను రాసుకుని బ్యాంకర్లతో అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు.అలాగే పామర్రు నుండి కూచిపూడి కి నడిపిన మరో బస్సులో పామర్రు శాసనసభ్యులు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ శక్తి కార్యక్రమం ఓ వినూత్న మైన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం అన్నిచోట్ల ప్రారంభించడం జరుగుతుందన్నారు. వర్గాల్లోనూ ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు.గతంలో నాలుగు రకాల దివ్యాంగులకు మాత్రమే సిటీ బస్సుల్లో పూర్తి రాయితీ ఉండగా మిగిలిన బస్సుల్లో 50% రాయితీ ఉండేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం పైబడి వికలత్వం ఉన్న వారికి ఒకే విధంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ,మెట్రో ఎక్స్ప్రెస్ ఇలాంటి అన్ని రకాల బస్సులలో నూటికి నూరు శాతం రాయితీ కల్పిస్తూ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశం మనకు చాలా రోజుల నుంచి మన దివ్యాంగులకి బస్సులో ఏం సౌకర్యం ఉంది దాన్ని చాలా వరకు మెరుగుపరచడం జరిగిందన్నారు. ఇది ఒక రకంగా వాళ్ళ జీవనోపాదులు పెంచుకునేదానికి కూడాను చాలా వరకు ఉపయోగపడుతుందన్నారు. చాలా మంది ఒక చోటు నుంచి ఇంకో చోటుకి వ్యాపారం కోసం గాని పని మీద గాని వెళ్లే దివ్యాంగులు కూడా చాలా మంది ఉన్నారన్నారు. వాస్తవంగా అలాంటి వాళ్ళందరికీ కూడాను చాలా వీలుగా ఈ యొక్క కార్యక్రమం పెట్టడం చాలా హర్షణీయం. ప్రతి ఒక్క దివ్యాంగ సోదరులు కూడాను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ తరపున కోరుతున్నానన్నారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజా మాట్లాడుతూ ఉగాది పండగ ఒకరోజు ముందే వచ్చిందన్నారు. .దివ్యాంగుల మొహంలో చిరునవ్వు చూస్తున్నానన్నారు. ఎలా అయితే ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం పింఛను 3000, రూపాయల నుండి 6000 రూపాయల వరకు అవసరమైతే పరిస్థితులను బట్టి 10 వేలు, 15000 ఈ రకంగా పెన్షన్లు ఇచ్చి దివ్యాంగులను ఆదుకుంటున్నామన్నారు.అదే తరహాలో ఉచిత రవాణా సౌకర్యంగా ఈరోజు దివ్యాంగుల శక్తి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంగరంగ వైభవంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమం. అన్నారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలో, జిల్లా కలెక్టర్ సమక్షంలో, అదేవిధంగా గురుమూర్తి ఆధ్వర్యంలో అందరి సమక్షంలో ఈరోజు ఈ కార్యక్రమాన్ని ముందడుగు వేయటం నాకు చాలా సంతృప్తిగా సంతోషంగా ఉందన్నారు.

మరి ఒక బస్సు ఇక్కడి నుంచి గూడూరు వెళ్తుంది, ఇంకో బస్సు ఇక్కడి నుంచి కూచిపూడికి దివ్యాంగులతో కలిసి తాము కూడా ప్రయాణం చేస్తున్నామన్నారు.. బస్సులో అక్కడి నుంచి ఆ కార్యక్రమానికి.చేరుకున్న తర్వాత అక్కడ ప్రభుత్వ తరపున భోజనాలు అందరం కలిసి భోజనం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏ రకంగా దివ్యాంగుల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని చెప్పారు. 21 నెలల్లోనే ఈ రకంగా అన్ని పథకాలను అమలు చేసిందన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి మాట్లాడుతూ ఎంత బ్రహ్మాండంగా దివ్యాంగులందరూ కూడా సంతోషంగ ఈ రోజు నుంచి బస్ టికెట్ అవసరం లేదు. బస్సు ప్రయాణం చేయవచ్చున్నారు. తద్వారా ఒక ధైర్యాన్ని, మనోధైర్యం, ఆత్మగౌరవాన్ని, ఆత్మ ధైర్యాన్ని దివ్యాంగులందరికీ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారన్నారుదివ్యాంగులు పైకి ఎదగడానికి ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఆ ప్రకారం బస్సులో గూడూరు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక అధికారి ద్వారా భోజన వసతి ఏర్పాట్లు చేశారు.అలాగే కూచిపూడి బస్టాండుకు చేరుకున్న బస్సులోని దివ్యాంగులకు అక్కడే భోజనం ఏర్పాటు చేసి శాసనసభ్యులు చైర్మన్ వారితో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గం ప్రత్యేక అధికారి డ్వామా పీడీ శివప్రసాద్, ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ నీలిమ, సహాయ మేనేజర్ జేమ్స్, కంట్రోలర్ కేఎస్ రావు, తహసిల్దారు రవికాంత్, డిప్యూటీ ఎంపీడీవో గంగాధరరావు, గూడూరు ఎంపీడీవో శైలజా కుమారి తదితర అధికారులు, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి: ఎస్ఎస్సి పరీక్షల సందర్భంగా కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు మచిలీపట్నం రామకృష్ణ పబ్లిక్ స్కూల్, ఎంపిఎల్ గర్ల్స్ హై స్కూల్ పార్క్, కేకేఆర్ గౌతం హై స్కూల్, భాష్యం హై స్కూల్, సెయింట్ జాన్ హై స్కూల్, ఎస్ ఆర్ ప్రైమ్ హై స్కూల్ గవర్నమెంట్ రాంజీ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అదేవిధంగా భాష్యం హై స్కూల్లో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ సెంటర్ను కూడా పరిశీలించారు. మొత్తం 8 ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను సందర్శించిన పిదప , పరీక్షల నిర్వహణ విధానం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు. ఆన్ డ్యూటీలో ఉన్న ఏఎన్ఎం పోలీస్ సిబ్బందితో చర్చించి, పరీక్ష కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లు మెడికల్ సదుపాయాలను పరిశీలించారు.

# దివ్యాంగ శక్తి..ఉచిత బస్సు ప్రయాణంతో కొత్త దిశ

## దివ్యాంగుల ఆత్మవిశ్వాసానికి ఊతం



## –సమాన అవకాశాల దిశగా కీలక అడుగు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాభూమి నందిగామ : నందిగామ పట్టణంలో "దివ్యాంగ శక్తి" కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా జరిగింది. సమాజ ప్రగతికి సమాన అవకాశాలే పునాది అన్న సంకల్పంతో దివ్యాంగుల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి నేతలతో కలిసి నందిగామ కొత్త బస్టాండ్ నుంచి కంచికచర్ల బస్టాండ్ వరకు దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న దివ్యాంగులతో కలిసి చేసిన ఈ ప్రయాణం వారికి మరింత ఉత్సాహం నింపింది.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, దివ్యాంగుల సామర్థ్యాలను గుర్తించి వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా వారి రోజువారీ జీవితం సులభతరం కావడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల పట్ల సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు, వారికి మరింత గౌరవం కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.



# దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## -దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించి బస్సుకు జెండా ఊపిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ/ ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ: దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయ తలపెట్టిన దివ్యాంగశక్తి పథకాన్ని అవనిగడ్డ బస్టాండులో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచిత బస్ పాసులు అందచేశారు. దివ్యాంగుల తొలి ఉచిత ప్రయాణ బస్సును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నలభై శాతం అంగవెల్యం ఉన్న వాళ్ళు పాస్ పొంది ఈ పథకం వినియోగించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 6,862 మంది దివ్యాంగ పింఛన్లు, 321మంది వైద్య సంబంధిత పింఛన్లు పొందుతున్నారని తెలిపా రు. నలభై శాతం వైకల్యం కలిగిన ప్రతి ఒక్కరూ ఆర్టీసీ డిపోల్లో ఉచిత బస్ పాస్ తీసుకుని దివ్యాంగ శక్తి పథకం వినియోగించుకోవాలని కోరారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్-ప్రెస్, మెట్రో ఎక్స్-ప్రెస్ బస్సుల్లో ఈ పథకం అమలు అవుతుందని తెలిపారు. నూరు శాతం అంధత్వం, బుద్ధి మాంద్యం ఉన్న వారికి తోడుగా ప్రయాణించే ఒకరికి యాభై శాతం రాయితీ లభిస్తుందన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు వేగంగా అమలులోకి తెచ్చారని తెలిపారు. అనంతరం అవనిగడ్డ నుంచి చల్లపల్లి వరకూ దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, డిపో మేనేజర్ కే.హనుమంతరావు,





ఎంపీడీఓ చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ సీహెచ్ శ్రీలక్ష్మి, కూటమి నాయకులు కొల్లూరు ఇమ్మానియేల్, గుంటూరు వినయ్, నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 19, మార్చి 2026

దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుస్థిర పాలనకు శ్రీకారం చుట్టడంతో పాటు అన్ని వర్గాల వారికి ప్రయోజనాలు కలిగించే ఎన్నో పథకాలు అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వమని ప్రజల మన్ననలు పొందుతోందని ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి చంటి పేర్కొన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఏలూరు పాత బస్టాండ్ లో దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు దివ్యాంగ ప్రయాణికులకు తొలి ఉచిత బస్ టికెట్లు అందజేసి వారితో కలిసి బస్సులో కొంత దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు అందుతున్న సంక్షేమ పథకాలు, వారి బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల వైసిపి విధ్వంస పాలన నుంచి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వికాసం వైపు ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తోందని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్క దాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాల వారికి బహుళ ప్రయోజనాలు చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే ఉగాది కానుకగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమానికి 7 సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం జరిగిందని, ఇప్పటికే ఆరు సమస్యలను పరిష్కరించి, ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా మిగిలిన ఆ ఒక్క సమస్యను కూడా పరిష్కరించినట్లు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, వాటిని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వాధినేతలు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని విషయాలను అర్థం చేసుకుని కూటమి ప్రభుత్వానికి మరింత మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ విజయవాడ జోన్ టు చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించిన కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు కూడా ఆ సౌకర్యాన్ని వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకుందని చెప్పారు. దివ్యాంగశక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు,ఏలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వాణి పాల్గొన్నారు.

జనసేన క్రియాశీలక సభ్యత్వ

## నమోదు గడువు మార్చి 24 వరకు పొడిగింపు

–రెడ్డి అప్పలనాయుడు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

జనసేన పార్టీ క్రియాశీలక ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు కేంద్ర కార్యాలయం అధికారికంగా ప్రకటించిందని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్క జనసైనికుడు, వీర మహిళలు పార్టీ పొడిగించిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ నెల 17వ తేదీతో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగిసినప్పటికీ క్షేత్రస్థాయిలో పార్టీ నాయకుల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. పొడిగించిన ఈ సమయాన్ని ఏలూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న ప్రతి ఒక్క జనసైనికుడు వినియోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరించి, ఉద్యమి సభ్యత్వాలను పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో జనసేన సభ్యత్వాలను పెంచడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని

## 44వ డివిజన్‌లో చీరల పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలూరు నగరంలోని 44వ డివిజన్ కొత్తపేట నూకాలమ్మ అమ్మవారి గుడి వద్ద కార్పొరేటర్ పొలిమేర దాసు ఆర్థిక సౌజన్యంతో సుమారు 100 మంది ముస్లిం మహిళలు,వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు హాజరై చీరలను పంపిణీ చేసి ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44వ డివిజన్ ప్రజల పట్ల సేవాభావంతో కార్పొరేటర్ పొలిమేర దాసు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తున్నారని అభినందించారు. ప్రజల సమస్యలు, సానిటేషన్, డ్రైనేజీ, వాటర్ సప్లై, రోడ్ల సమస్యలపై వెంటనే స్పందిస్తూ మంచి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, నాయకులు ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, అగ్గాల శ్రీనివాస్, కొండల ప్రసాద్, బోండా రాము నాయుడు, కూనిశెట్టి మురళీకృష్ణ, స్థానిక నాయకులు పొలిమేర కిరణ్ తదితరులు,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### సామాజిక సేవకు గుర్తింపు - సంధ్యారాణికి ఉగాది పురస్కారం

ప్రజా భూమి ప్రతినిధి – విజయవాడ



సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న ఆనంద మహిళా మండలి అధ్యక్షురాలు పి. సంధ్యారాణికి 2026 సంవత్సరానికి ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారం లభించింది. విజయవాడలో విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల మహోత్సవంలో ఫౌండేషన్ అధ్యక్షుడు బొగ్గవరపు బ్రహ్మానందం చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, చిన్నారుల హక్కులు, మహిళా సాధికారత, బాల్య వివాహాల నిర్మూలన, బాలల మానవ హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో ఇంకా ఉత్తమ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## పురుగు మందుల షాపులపై ఆకస్మిక తనిఖీలు

–నిబంధనలు పాటించాలి: డీఏఓ హబీబ్ బాషా



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా ఆగిరిపల్లి మండలంలోని పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, శ్రీ రామా ఎంటర్‌ప్రైజెస్, హేమశ్రీ ఎంటర్‌ప్రైజెస్ షాపులను పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పురుగుమందులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, బిల్లుపై బ్యాచ్ నంబరు, రైతు సంతకం ఉండాలని తెలిపారు. అధీకృత కంపెనీల నుంచే మందులు కొనుగోలు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. డీలర్ల వద్ద నుంచి సాంపిల్స్ సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపించాలని మండల వ్యవసాయాధికారికి సూచించారు. అనంతరం బొద్దనపల్లి, అమ్మవారిగూడెం గ్రామాల్లో "రైతన్న మీకోసం" సర్వేను పరిశీలించి రైతులతో మాట్లాడి, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఫార్మర్ యాప్ ద్వారా వాతావరణం, మార్కెట్, పంటల సమాచారం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జె. భవాని, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం మరియు ఒకేషనల్ కోర్సుల పరీక్షలు బుధవారంతో ప్రశాంత వాతావరణంలో ముగిశాయని ప్రధాన పర్యవేక్షకురాలు జి. సుజాత తెలిపారు. పరీక్షల సమయంలో ఎలాంటి మాస్ కాపీఇంగ్ చోటుచేసుకోలేదని ఆమె స్పష్టం చేశారు. ఈ పరీక్షలకు కళాశాల విద్యార్థులతో పాటు ఈదర పాఠశాలల ప్లస్ వన్ విద్యార్థులు కూడా హాజరయ్యారని తెలిపారు. ప్రథమ సంవత్సరం 126 మంది విద్యార్థుల్లో నలుగురు గైర్హాజరుకాగా, ద్వితీయ సంవత్సరం 89 మంది విద్యార్థులు శత శాతం హాజరైనట్లు వెల్లడించారు. కళాశాల ఏప్రిల్ 1వ తేదీ నుంచి తిరిగి ప్రారంభమవుతుందని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సాధారణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సు తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మార్చి 21వ తేదీ నుంచి ఉపాధ్యాయులు ఏలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే స్పాట్ మూల్యాంకన కార్యక్రమానికి హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు ఎస్సై శుభ శేఖర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపడుతున్నారని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు పవర్‌పేట లోని ఎంసీయూపీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. గ్యాస్ సమస్య ఉందని వారు తెలిపగా, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతున్నదా అని అడిగి తెలుసుకున్నారు. మంత్రి నారా లోకేష్ విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వినియోగం చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, అధికారులు తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. వంటగది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, స్పెషల్ ఆఫీసర్ పంకజ్ కుమార్ పాల్గొన్నారు.

ఏలూరు నగర ప్రజలపై

## నూకాలమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని మేయర్ నూర్జహాన్ ప్రార్థన

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు



నగర ప్రజలందరిపై నూకాలమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ – ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు ప్రార్థించారు. స్థానిక కొత్తపేటలో ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి 46వ జాతర మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మేయర్ నూర్జహాన్ – పెదబాబు దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం తమకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. తమ కుటుంబంతో పాటు ఏలూరు నగర ప్రజలందరిపై కూడా శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. గత 46 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నూకాలమ్మ అమ్మవారి జాతర ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు జాతర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచి ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను మేయర్ దంపతులు అభినందించారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ షేక్ నూర్జహాన్ – పెదబాబు ఆదేశాల మేరకు అమ్మవారి గుడి పరిసరాల్లో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేకంగా శానిటేషన్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కమిటీ సభ్యులు మేయర్ దంపతులను నూతన వస్త్రాలతో సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు, సబ్బన శ్రీనివాసరావు, దేవరకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వాడపాలెంలో హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు.
- విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం వాడపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూలును ఎమ్మెల్యే సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధం చేసిన భోజనాన్ని పరిశీలించారు. మెనూ అమలు, నాణ్యత పరిశీలించారు. ఆహారం నాణ్యత ఎలా ఉంటోంది? అని ఎమ్మెల్యే విద్యార్థులను ప్రశ్నించగా వారు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్ చేసి భోజనం ఎలా ఉంటుంది అని తెలుసుకున్నరు. తన ప్లేట్ తానే శుభ్రం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరతాన్నధాత్రిగా ఖ్యాతి పొందిన డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారం, రుచికరమైన పదార్థాలతో వడ్డిస్తున్నట్లు తెలిపారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయటం ద్వారా విద్యార్థులకు పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం ఇవ్వడం ఈ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు.

### పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక



లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం 16-03-2026 నుండి 29-04-2026 వరకు మండల వ్యాప్తంగా పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని పశు యజమానులు అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేశారు. తమ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కార్యాలయ అధికారి వెటర్నరీ ను సంప్రదించి రానున్న రోజుల్లో పశువులు వ్యాధి భారిన పడకుండా పశువుల రైతులకు ఈ టీకాలు ఎంతో ఉపయోగకరమని తెలుగు దేశం పార్టీ మండల కార్యదర్శి కనితి మధు అన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన గ్రామ కార్యదర్శి వాసం శెట్టి రామకృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్లు దుర్గాప్రసాద్ ,వెంకన్న బాబు , రాజు, నరేష్ మరియు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి హిందీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పదవ తరగతి హిందీ పబ్లిక్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ-1) శిలారపు హేబేలు తెలిపారు. ఈ పరీక్షకు ఆగిరిపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ఎస్ఎఫ్ఎస్, ఎస్‌వి పబ్లిక్ పాఠశాల పరీక్షా కేంద్రాలలో మొత్తం 601 మంది విద్యార్థులకు గాను 593 మంది హాజరయ్యారని, 8 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ పరిశీలించి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగలేదని స్పష్టం చేశారు. అన్ని కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు సమకూర్చి ఎటువంటి అంతరాయం లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### సిఐటియు నూతన కమిటీ ఎన్నిక



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని నెక్కలం గొల్లగూడెం గ్రామంలోని కుశలవ కంపెనీలో బుధవారం సిఐటియు జనరల్ బాడీ సమావేశం, 6వ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహరావు, డీవీ కృష్ణ, ఆర్ లింగరాజు, డివిఎన్‌వీడి ప్రసాద్, జి రాజు, రాజులపాటి చంటి, ఎం నరేష్ పాల్గొన్నారు. సిహెచ్ నరసింహరావు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, శ్రమదోపిడి, లేబర్ కోడ్స్‌లోని కార్మిక వ్యతిరేక విధానాలను వివరించి, ఐక్యతతోనే హక్కులు సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుశలవ నూతన కమిటీగా 31 మందిని ఎన్నుకుని, అధ్యక్షుడిగా ఎం అయ్యప్ప, ప్రధాన కార్యదర్శిగా బీఎన్ఎస్ శ్రీనివాస్, కోశాధికారిగా జె సామ్యూల్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కెవీకె ప్రసాద్ ఎన్నికయ్యారు. సమావేశం పేత్రు అధ్యక్షతన జరిగి, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### రంజాన్ కానుకగా ముస్లీం కుటుంబాలకు చీరల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

నూజివీడులో రంజాన్ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తన సొంత నిధులతో సుమారు రూ.15 లక్షలు వెచ్చించి 1500 మంది ముస్లీం కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు. నూజివీడు పట్టణంలోని 23వ వార్డులో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఓఎస్డీ ప్రకాష్ రావు ద్వారా కానుకలు అందజేశారు. వర్చువల్‌గా మాట్లాడిన మంత్రి రంజాన్ పవిత్రత, ఉపవాసం ద్వారా క్రమశిక్షణ, సహనం పెరుగుతాయని తెలిపారు. పేదలకు సహాయం చేయడం ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అన్నివిధాలా చేయూతనందిస్తుంది

- దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం.
- కొత్తపేటలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. దివ్యాంగ శక్తి పేరుతో ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే పథకాన్ని కొత్తపేటలో ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి తో కలిసి ప్రారంభించారు. ముందుగా వారితో కలిసి బస్సులో ప్రయాణించారు అనంతరం దివ్యాంగులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలకు స్త్రీశక్తి పథకం కింద ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, ఇప్పుడు దివ్యాంగులు ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. 40 శాతం, అంతకంటే ఎక్కువ శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందన్నారు. గత ఏడాది డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు వారికి ఇంద్రధనస్సు పేరిట ఆరు పథకాలు ప్రకటించారన్నారు. అందులో ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కూడా ఒకటన్నారు. కేవలం రెండు నెలల్లోనే ఇచ్చిన హామీని అమలుల్లోకి తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి దక్కుతుందన్నారు. ఈ పథకంతో రాష్ట్రంలో 11 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దివ్యాంగులకు మొదటి నుంచి టీడీపీనే ప్రాధాన్యత ఇస్తుందనీ, దివ్యాం



గుల సంక్షేమానికి, ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదన్నారు. టీడీపీ దివ్యాంగుల కోసం అమలుచేసిన ప్రత్యేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు అమలు చేసినట్లే దివ్యాంగులకూ ప్రత్యేక రాయితీ రుణాలు పథకం అమలు చేసిందన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా టీడీపీ అమలు చేసిన రాయితీ రుణాలు మంజూరు ప్రక్రియను జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే నిలిపివేశారనీ, ఈ నిర్ణయం దివ్యాంగుల్లో తీవ్ర అసంతృప్తిని నింపిందన్నారు. టీడీపీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి రాగానే 40 శాతం నుంచి 79 శాతం వరకు వైకల్యం ఉన్న దివ్యాంగులకు అప్పటివరకు అందుతున్న రూ.500 పింఛన్ రూ. 1000కి పెంచిందనీ, 90 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి రూ.1500 చేసిందనీ 2019లో 79 శాతం లోపు వైకల్యం ఉన్న వారికి రూ.2 వేలు, అంతకంటే ఎక్కువ ఉన్న వారికి రూ.3 వేలు చొప్పున అందించిందన్నారు. ఇలా ఐదేళ్ల వ్యవధిలో దివ్యాంగుల పింఛన్ మొత్తం రూ.500 నుంచి రూ.2వేలు, రూ.3వేలకు పెంచడంతో కొందరికి 300 శాతం, మరికొందరికి 500 శాతం లబ్ధి చేకూరిందన్నారు. 2019 జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే వైకల్య శాతంతో పని లేకుండా పింఛన్ అందరకీ ఒకేలా చేసి దివ్యాంగుల సంక్షేమం గాలికి వదిలేసిందన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల పింఛన్ ను రూ.3 వేల నుంచి రూ.6వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిడదవోలులో "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

- పచ్చ జెండా ఊపి దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారితో కలిసి విందు భోజనం చేసిన మంత్రి దుర్గేష్
- నిడదవోలు నియోజకవర్గంలో 4,436 మంది దివ్యాంగులకు లబ్ధి కలుగుతుందని వెల్లడి
- సహాయకులకు టికెట్ ధరలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నామని ప్రకటన
- దేశంలోనే దివ్యాంగులకు రూ. 6,000 పింఛను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వెల్లడి
- రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంచేలా ప్రతిష్టాత్మకమైన "దివ్యాంగ శక్తి" ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని చేపట్టిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని 'ఐ లవ్ నిడదవోలు' సెంటర్ వద్ద మంత్రి దుర్గేష్ పచ్చ జెండా ఊపి, రిబ్బన్ కట్ చేసి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి దుర్గేష్ స్వయంగా బస్సులోకి కూర్చొని దివ్యాంగులకు తొలి 'జీరో టికెట్'ను అందజేశారు. అనంతరం వారితో కలిసి సమిశ్రగూడెం ఎంపీడీవో కార్యాలయం వరకు బస్సులో ప్రయాణించారు. నిడదవోలు నియోజకవర్గంలోని రూరల్ లో 1464, అర్బన్‌లో 538, పెరవలి మండలంలో 1213, ఉండ్రాజవరంలో 1221 మొత్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా 4,436 మంది దివ్యాంగులకు ఈ పథకం ద్వారా మేలు జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలో 11 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని, ప్రస్తుతం 2 లక్షల మంది ఆర్టీసీలో దివ్యాంగులు పాస్ లు వినియోగించుకుంటున్నారని వెల్లడించారు. దివ్యాంగుల సంక్షేమానికి, ఆత్మగౌరవానికి



కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసినట్లుగానే దివ్యాంగులకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ డబ్ల్యూడీ చట్టం 2016 ప్రకారం గుర్తింపు పొందిన 21 రకాల దివ్యాంగుల్లో 40% లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత్వం ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీకి సంబంధించిన సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు మరియు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 100 శాతం ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఇది కేవలం 50 శాతం మాత్రమే ఉండేదని గుర్తుచేశారు. అదే విధంగా ఏసీ డీలక్స్, నాన్–స్టాప్, సప్తగిరి మరియు అంతర్రాష్ట్ర సర్వీసుల్లో 50 శాతం రాయితీ కొనసాగుతుందని స్పష్టం చేశారు. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చేవారికి కూడా టికెట్ ధరలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నామని వెల్లడించారు."దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు. వారిలో ఆత్మవిశ్వాసం నింపడానికి ఇప్పటికే టూ వీలర్లు అందించాం. తీవ్ర ఆరోగ్య ఇబ్బందులు ఉన్నవారికి రూ. 10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేల పింఛను అందిస్తున్నాం. మహిళల కోసం ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఇప్పటికే 52 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయి, ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' ద్వారా లక్షలాది మందికి లబ్ధి చేకూరుతుంది. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఆర్టీసీకి ఏటా రూ. 207 కోట్లు చెల్లిస్తోంది" అని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. నిడదవోలులో దివ్యాంగుల కోసం ప్రత్యేక భవన నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిల్ ద్వారా స్థలం కేటాయించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా తమకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చివరగా మంత్రి దుర్గేష్ నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## జనన గణనపై అవగాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

జనన గణనలో భాగంగా సిబ్బంది చేపట్టాల్సిన విధానాల పై అవగాహన కల్పిస్తూ తాళ్లపూడి ఏ.ఎస్.ఓ నాయుడు అవగాహన కల్పించారు. 2027 జనాభా లెక్కలు నిర్వహణ లో గృహాల వివరములు 150 నుండి 180 ఇళ్లను ఇమ్రేషన్ బ్లాక్ గా గుర్తిస్తామని, సుమారు 800 మంది జనాభా ఒక బ్లాకు గా గుర్తిస్తామని అనే విషయాల పై మండల వీఆర్వోలు మరియు విలేజ్ సర్వేయర్లు లకు అవగాహన కల్పించారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసారు. జనాభా సెన్సస్ సజావుగా పూర్తి చేయాలని సూచించారు. ఏ.ఎస్.ఓ సీఎచ్. నాయుడు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య కార్యాల సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

## రావులపాలెంలో సి.ఆర్.సి సిల్వర్ జూబ్లీ నాటికల పోటీలు నేడు ప్రారంభం

### ప్రథమ బహుమతి రూ.1 లక్ష – మూడు రోజుల పాటు సాంస్కృతిక విందు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఉగాది పండుగ సందర్భంగా రావులపాలెంలో సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ ఆహ్వాన నాటికల పోటీలు గురువారం (మార్చి 19) నుంచి ప్రారంభమవుతున్నాయి. మార్చి 21 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ నాటకోత్సవాలు ప్రాంతీయ కళా ప్రియులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. బుధవారం సి.ఆర్.సి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షుడు తాడి నాగమోహనరెడ్డి, కార్యదర్శి నల్లమిల్లి వీర రాఘవ రెడ్డి, రూపశిల్పి గొలుగూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ, మరుగున పడుతున్న నాటక రంగానికి పునర్జీవం పోయాలనే లక్ష్యంతో గత 25 ఏళ్లుగా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి సూచనలతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా మార్చి 19: హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ -- "అమ్మ చెక్కిన



బొమ్మ", కాకినాడ బి.వి.కె. క్రియేషన్స్ – "కన్నీటికి విలువెంత", మార్చి 20: గుంటూరు అభినయ ఆర్ట్స్ – "సహన", విశాఖపట్నం తెలుగు కళాసమితి – "చిటికెన వేలు", విశాఖపట్నం చైతన్య కళా స్రవంతి – "అ. సత్యం", మార్చి 21 కాకినాడ ఎస్.వి. రంగారావు కళా స్రవంతి – "ఆ చమనం", విశాఖపట్నం భద్రం ఫౌండేషన్ – "దొందూ దొందే", అదేవిధంగా చివరిగా సి.ఆర్.సి ప్రత్యేక ప్రదర్శనగా "బంగారు లేడి" నాటికను ప్రదర్శించనున్నారు. ఈ పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.1 లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేల, తృతీయ బహుమతిగా రూ.50 వేల నగదు బహుమతులు ఇవ్వనున్నారు. అదనంగా ప్రతి నాటికకు రూ.25 వేల పారితోషికం, వ్యక్తిగత ప్రతిభకు ప్రత్యేక బహుమతులు కూడా అందజేయనున్నారు. సిల్వర్ జూబ్లీ సందర్భం గా ఈ ఏడాది పోటీలను మరింత వైభవంగా నిర్వహించేం దుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రావులపాలెం పరిస ర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నాటికలను వీక్షించి కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సి.ఆర్.సి ఉపాధ్యక్షుడు చిన్నం తేజారెడ్డి, ట్రెజరర్ కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, డైరెక్టర్లు కె.సూ ర్య, నడింపల్లి వెంకట సుబ్బరాజు, సత్తి సూర్య భాస్కరరెడ్డి, కేశవరపు రంగనాయకులు పాల్గొన్నారు.

## రొయ్యల రైతుల సమస్యలు పరిష్కరించాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్


ప్రజా భూమి ప్రతినిధి –ఏలూరు

రొయ్యల రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఫీడ్ ధరలు పెరగడం, రొయ్యల ధరలు తగ్గడం వల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. అలాగే నాణ్యతలేని ఫీడ్, సీడ్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రొయ్యలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, ఫీడ్ మరియు సీడ్ ధరలపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. రైతులను మోసం చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రొయ్యల సాగుకు విద్యుత్ యూనిట్ రూ.1.50 సబ్సిడీ టారిఫ్ అమలు చేయాలని, దేశీయ మార్కెట్‌లో రొయ్యల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రొయ్యల రైతుల ఆందోళనకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంపూర్ణ సంఘీబావం ప్రకటించింది.



## రైతన్న మీకోసంలో...ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

### సాగులో మెళకువలు నేర్చుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి –దెందులూరు

"సాగులో మెళకువలు నేర్చుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి" అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రైతులకు సూచించారు."రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం దెందులూరు మండలం దెందులూరు గ్రామంలో ఆయన పర్యటించి రైతులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాలను రైతులకు స్వయంగా వివరించారు.అలాగే రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎన్నికల హామీలను అమలు చేస్తూ పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రైతుల పట్ల కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నందాపురం పి హెచ్ సి లో బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్.



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

మండలంలోని నందాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరముల వయసుగల బాలికలకు హోమం వైరస్ నివారణకు వ్యాక్సిన్ అందజేశారు. ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ అమూల్య, డాక్టర్ నవ్య చౌదరి మెడికల్ సూపర్వైజర్ పెద్దిరాజు ఆధ్వర్యంలో బుధవారం 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ను వేశారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను పర్యవేక్షించిన పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ హ్యూమన్ పపిలోమా వైరస్ నివారణకు అనగా గర్భాశయ ముఖ ద్వార ఇన్ఫెక్షన్స్ క్యాన్సర్ కారకాలుగా మారకుండా నివారించుట కొరకు కేంద్ర ప్రభుత్వం బాలిక, మహిళల సంరక్షణ కోసం పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు ఉచితంగా వ్యాక్సిన్నును అందిస్తున్నట్లు చెప్పారు. బహిరంగ మార్కెట్లో, ప్రవేట్ ఆసుపత్రుల్లో మనం హెచ్ పి వి టీకా తీసుకోవాలంటే సుమారుగా పదివేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం బాలికల సంరక్షణ కోసం అందిస్తున్న హెచ్ పి వి టీకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు ప్రత్యేక చొరవతో ఏజెన్సీ ప్రాంతానికి కావలసిన వ్యాక్సిన్ సమకూర్చినట్లు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాలిక సంరక్షణకు చేస్తున్న కృషిలో భాగంగా హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నట్లు చెప్పారు. క్యాన్సర్ బారి నుంచి మహిళల రక్షణ కు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, అందరూ వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి.




ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

భారతీయ జనతా పార్టీ ఎస్సీమోర్చఅంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్యా ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పన తల సురేష్ సూచన మేర రాష్ట్రంలోని పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలని పిలుపునిచ్చారు. కావున బుధవారం నాడు అమలాపురం మున్సిపాలిటీ కార్మికులను ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షులు పొనుగుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా సమాజం ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేవని వారిని గౌరవించడం ప్రతి పౌరుడు మీద ఉందని ఆయన తెలియజేశారు మహిళా కార్మికులను సాలువల కప్పి వారికి ప్రధాన నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ ఫోటోను వారికి బహుకరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ . టౌన్ అధ్యక్షులు అయ్యల భాషా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దిగుమర్తి ఏడుకొండలు అయితా బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 22న ఆక్వా రైతు ఛలో వీరవాసరంకు భారీగా తరలి రావాలి

### –గాంధీ భగవాన్ రాజు పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

22న ఆక్వా రైతు ఛలో వీరవాసరంకు భారీగా తరలి రావాలి అని గాంధీ భగవాన్ రాజు పిలుపు జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు పిలుపు నిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో ఛలో వీరవాసరం కార్యక్రమము నిమిత్తం బుధవారం ఎస్ ఎస్ ఎస్ కళ్యాణమండపం నందు మీటింగు యార్పాటు చేసినారు. ఈ సమావేశం లో మాట్లాడారు.ఇందు నిమిత్తం 22.3.2026 నాడు వీరవాసరం తులసి కన్వెన్షన్ లో ఉదయం 9.00 గంటలకు జరగబోవు మీటింగు కు పెద్ద ఎత్తున రైతు సోదరులు ర్యాలీ గా బైల్దేరాలని తెలిపారు.ఇందు నిమిత్తం కార్యాచరణ చేసి మీటింగు కి సిద్ధం కావాలని భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తెలిపారు.ఈ సమావేశం లో బోనం వెంకట నర్సయ్య, పి సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

నూజివీడు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో దివ్యాంగులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్ ప్రయాణ పథకాన్ని సబ్ కలెక్టర్ బి. వినూత్న మరియు అధికారుల సమక్షంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్చువల్లో మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం వర్తిస్తుందని చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాది మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఓఎస్డీ ప్రకాశరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## “దివ్యశక్తి”తో దివ్యాంగులకు ఎంతో ప్రయోజనం

### -ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

దివ్య శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో దివ్యశక్తి పథకం కింద దివ్యాంగుల ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ముని రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించేందుకు దివ్యశక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు వంటి గుర్తింపు కార్డులను దివ్యాంగులు చూపించి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సాగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు తదితర టిడిపి నాయకులు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతలు స్వీకరణ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన +.ా. నెం. 284, తేదీ 10-03-2026 ప్రకారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ని అనంతపురం నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, పౌరులకు నాణ్యమైన సేవలను అందించడం, కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

## నూతన తెలుగు సంవత్సర శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించాలి: డిఆర్ఓ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఉగాది వేడుకలను నిర్వహించాలని ఆదేశించిందని, ఈ నేపథ్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రేపటి రోజున గురువారం ఉదయం 9:30 గంటల నుండి 11.00 గంటల వరకు కార్యక్రమాల ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మాలోల ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో వివిధ శాఖల అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సర ఉగాది కార్యక్రమంలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో తొలుత ప్రార్థన, అనంతరం కొంతసేపు భక్తి గీతాల గేయాలపన, అలాగే పంచాంగ శ్రవణం, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు జరుగుతాయన్నారు. “శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలను” సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం శాఖ అధికారి జయ కుమార్, దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి పద్మలత, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, విద్యాశాఖ ఏడి శ్రీనివాసులు, పురావస్తు శాఖ అధికారి స్వామి నాయక్, ఆన్ సెట్ మేనేజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా లో 41 పరీక్ష కేంద్రాల్లో 20 వ రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయన్నారు. బుధవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు కెమిస్ట్రీ పరీక్ష జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 6520 మంది విద్యార్థులకు గాను 6407 మంది విద్యార్థులు హాజరయ్యారు. 113 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. బుధవారంతో సైన్స్, ఆర్ట్స్, వొకేషనల్ విద్యార్థులందరికీ పరీక్షలు పూర్తి అయ్యాయని చెప్పారు. ఒక్క లాజిక్ సబ్జెక్ట్ మాత్రమే ఈ నెల 21వ తేదీన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు , 23వ తేదీన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కదిరి పట్టణంలో జరుగుతుందన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు, కస్టోడియన్ లు జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలను పరిశీలించినట్టు తెలిపారు. ఏ పరీక్ష కేంద్రంలో కూడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులు మృతి పట్ల సంతాపం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం లో సీనియర్ పాత్రికేయులు గా పనిచేసిన సీతారామశాస్త్రి బుధవారం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక ప్రెస్ ప్రెస్ క్లబ్ లో నివాళులర్పించారు. సీతారామశాస్త్రి హిందూపురంలో ప్రముఖ దినపత్రికలో ఇన్చార్జిగా పనిచేయడంతో పాటు సొంతంగా పత్రికలు నిర్వహించి అందరి మన్ననలు పొందాలని పాత్రికేయులు కొనియాడారు. ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులు సీతారామశాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రాగానే రూ.3వేలు పింఛన్ పెంచాం.. ఇప్పుడు ఉచిత ప్రయాణం

- దివ్యాంగుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇది
- దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- ధర్మవరంలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన సునీత
- బస్సుల్లో దివ్యాంగులకు సహకరించాలన్న ఎమ్మెల్యే సునీత



ప్రజాభూమి, ధర్మవరం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 3వేల రూపాయలు పింఛన్ పెంచిందని.. ఇప్పుడు అదే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగిన దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ధర్మవరం ఆర్టీసీ డిపో ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ఆర్టీసీ అధికారులు, దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జెండా ఊపి దివ్యాంగులు ప్రయాణించే బస్సును ఎమ్మెల్యే సునీత ప్రారభించారు. అనంతరం వారితో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. జీరో ఫేర్ టికెట్ ను వారికి అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదు.. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. వారికి ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. దివ్యాంగులను మొదటి నుంచి ప్రోత్సహిస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వం రాక ముందు అందరికీ ఇస్తున్నట్టుగానే దివ్యాంగులకు కూడా 3వేల రూపాయలు మాత్రమే పెన్షన్ ఇచ్చేవారన్నారు. కానీ ప్రభుత్వం రాగానే దివ్యాంగుల స్థితిగతుల్లో మార్పు తేవాలని.. వారికి ఆర్థిక చేయూతనందిచాలని.. పింఛన్ ను 6వేలు చేశారన్నారు. గతంలో 50శాతం మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఉండేదన్నారు. ఇప్పుడు దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. 100శాతం వికలత్వం ఉన్న వారికి సహాయంగా వచ్చే వారికి కూడా టికెట్ లో 50శాతం రాయితీ ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 11లక్షల మందికి దీని ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు కూడా అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారు దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యత వారిగా దీనిని అందిస్తారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేటప్పుడు వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులకు సీట్లు ఇచ్చి తోటి ప్రయాణీకులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు....

# “దివ్యాంగ శక్తి”కి శ్రీకారం-ఉచిత బస్సు ప్రయాణం దివ్యాంగులకు ఎంతో ఉపయోగకరం

**-: అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, తదితరులు..**

**-: దివ్యాంగ శక్తి కింద 21 కేటగిరీలకు చెందిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం -: హర్షం వ్యక్తం చేసిన దివ్యాంగులు**



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం “దివ్యాంగ శక్తి” (దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దివ్యాంగ శక్తి ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ఎం.కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్య జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, తదితరులు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు దివ్యాంగులతో కలిసి ఉచిత బస్సుల్లో ప్రయాణించారు. అర్బన్ ఎమ్మెల్యే స్వయంగా బస్సు నడిపారు. ఇందులో భాగంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం పోస్టర్లను ఆవిష్కరించారు. దివ్యాంగ శక్తి కింద ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం హర్షం వ్యక్తం చేస్తూ దివ్యాంగులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. గతంలో ఉన్న పెన్షన్లను 3,000 నుండి 4,000 రూపాయలకి దివ్యాంగులకు 6,000కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని పేర్కొన్నారు. వైద్య సాయం కింద అందించే మొత్తాన్ని 10,000 రూపాయలకు, అలాగే తీవ్రమైన వెన్నెముక సమస్యలు ఉన్నవారికి 15,000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ‘దివ్యాంగ శక్తి’ పథకం ద్వారా 74 శాతం ఆర్టీసీ బస్సులలో (ప్రీమియర్ ఏసీ బస్సులు మినహా) దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. తోడుగా వచ్చే వారికి రాయితీ అందిస్తామని, నిబంధనల ప్రకారం ఎక్కువ అంగవైకల్యం ఉన్న దివ్యాంగులతో పాటు వచ్చే సహాయకులకు కూడా ప్రయాణం ఛార్జీలలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నారన్నారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు దాదాపు 45 కోట్లకు పైగా ప్రయాణాలు సాగాయని, ప్రభుత్వంపై ఏడాదికి 3,500 కోట్ల భారం పడినా వెనకాడకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. దీపం పథకం, పరిశ్రమలకు రాయితీలు యువత కోసం మంత్రి లోకేష్ తీసుకుంటున్న చొరవను గుర్తుచేశారు. గత ఐదేళ్లలో ఆర్టీసీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, తమ ప్రభుత్వంలో ఇప్పుడు మళ్ళీ ప్రత్యేక బోర్డులు మరియు చైర్మన్లను నియమించి ఆర్టీసీకి పూర్వవైభవం తెస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ‘దివ్యాంగ శక్తి’ పథకం ద్వారా రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండి, చదువుకోవడానికి పట్టణాలకు వెళ్లే విద్యార్థులకు ఉద్యోగస్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘సూపర్ సిక్స్’ పథకాల్లో భాగంగా, ‘స్త్రీశక్తి’ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం విజయవంతంగా అమలవుతోందని, దీనికి కొనసాగింపుగా, దివ్యాంగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి మరో కీలక నిర్ణయం తీసుకున్నారని, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం అవుతోందన్నారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులందరూ ఈ పథకానికి అర్హులు అని, గతంలో దివ్యాంగులకు టికెట్ ధరలో 25 శాతం నుండి 40 శాతం వరకు రాయితీ ఉండేదని, కానీ ఇప్పుడు 100 శాతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందన్నారు. ఈ పథకం ద్వారా అనంతపురం జోన్ పరిధిలో సుమారు 16,000 మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరనుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హర్షదుల్లా, ఇంచార్జి ఆర్డిఓ రామ్మోహన్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, దివ్యాంగులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## శింగనమల నియోజకవర్గం పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో ఒక పార్క్ మరియు గ్రౌండ్ను ఏర్పాటు చేయండి. భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులు రెడ్డి.



ప్రజాభూమి, పుట్లూరు.

సింగనమల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పార్కులను మరియు గ్రౌండ్ లను ఆటలకు అనుకూలంగా పిచ్ ఉండేలా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఒక పార్క్ మరియు గ్రౌండ్ ఉండటం వల్ల కలిగే సానుకూల అంశాలు మరియు ఉపయోగాలు పార్క్ వల్ల సానుకూల అంశాలు మరియు ఉపయోగాలు ప్రజలు ఉదయాన్నే లేదా సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయడానికి, యోగా మరియు వ్యాయామం చేయడానికి అనువైన స్థలం లభిస్తుంది. దీనివల్ల డయాబెటిస్, బీపీ వంటి జీవనశైలి వ్యాధులు తగ్గే అవకాశం ఉంది. పచ్చదనం మధ్య కాసేపు గడపడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుంది. రోజువారీ జీవితంలోని ఒత్తిడి నుండి ఉపశమనం పొందే అవకాశం ఏర్పడుతుంది. పార్కులో ఊయలలు, జారుడు బండలు వంటివి ఉండడం వల్ల పిల్లలు ఆడుకోవడానికి సురక్షితమైన స్థలం దొరుకుతుంది. ఇది వారి శారీరక మరియు మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుంది. పార్కు అనేది అన్ని వయసుల వారు, అన్ని వర్గాల ప్రజలు కలిసే కేంద్రంగా మారుతుంది. గ్రౌండ్ వల్ల సానుకూల అంశాలు మరియు ఉపయోగాలు యువత క్రికెట్, వాలీబాల్, ఫుట్బాల్, క్రికెట్ వంటి క్రీడలు ఆడుకోవడానికి తగిన స్థలం లభిస్తుంది. దీంతో గ్రామీణ స్థాయిలోనే క్రీడా సామర్థ్యాలు వెలికి రావడానికి అవకాశం ఏర్పడుతుంది. క్రమం తప్పకుండా గ్రౌండ్లో ఆటలు ఆడటం వల్ల యువత శారీరకంగా దృఢంగా ఉంటారు. గ్రౌండ్ అనేది గ్రామసభలు, ప్రజా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడానికి ఒక వేదికగా ఉపయోగపగపడుతుంది. జాతీయ పండుగలు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి సందర్భాల్లో గ్రౌండ్లోనే జెండా వందనం కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, మొత్తంమీద, ప్రతి మండల కేంద్రంలో ఒక పార్క్, గ్రౌండ్ ఉండటం వల్ల ఆ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మరియు ఆరోగ్య రంగాల్లో కూడా సానుకూల ప్రభావం చూపుతుందఅఱ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్,పి.రామాంజనేయులు, వి.భార్గవ్,రామిరెడ్డి నరసింహ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


## 24న సాధారణ సర్వసభ్య సమావేశం.

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఈనెల 24వ తేదీన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అలివేలమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశమునకు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి, మండల స్థాయి అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని ఆమె తెలిపారు.

## నకిలీ గ్యాస్ తనిఖీ పేరుతో మోసాలు

### -ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- తహశిల్దార్ వెంకటేష్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ, మండలంలో గ్యాస్ సరఫరా పేరుతో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా తీసుకుని గ్యాస్ ఏజెన్సీలు రద్దు అయ్యాయి. మేమే కొత్తగా గ్యాస్ సరఫరా చేస్తామంటూ ఇంటింటికీ వెళ్లి భయాందోళనలకు గురిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన తహశిల్దార్, ఇటువంటి ప్రచారాలు పూర్తిగా తప్పుడు, మోసపూరితమని స్పష్టం చేశారు. హిందూపురం పట్టణ, మండలంలో గ్యాస్ సరఫరా ఎలాంటిఅంతరాయం లేకుండా కొనసాగుతోందని తెలిపారు. పట్టణ, మండలంలో కేవలం అధికారిక గ్యాస్ ఏజెన్సీల ద్వారానే సరఫరా జరుగుతుందని వెల్లడించారు. మనోజ్ ఇండేన్ సర్వీస్, పిఎన్ఆర్ కంబైన్స్, సిరి నరసింహ గ్యాస్ ఏజెన్సీ, సాయి శ్రీకాంత్ ఇండేన్ గ్రామీణ విత్రక్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. బుక్ చేసిన వినియోగదారులకు మాత్రమే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయబడతాయని స్పష్టం చేశారు. గుర్తుతెలియని తెలియని వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ముందస్తుగా డబ్బులు చెల్లించవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అధికారిక గ్యాస్ ఏజెన్సీల ద్వారానే సేవలు కొనసాగుతాయని తహశిల్దార్ వెంకటేష్ వెల్లడించారు.

## ముగిసిన పాలకవర్గం కాల పరిమితి

### -ప్రత్యేక అధికారుల చేతుల్లోకి పాలన -హిందూపురం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘాల్లో పాలకవర్గాల కాలపరిమితి ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా పురపాలక సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ప్రత్యేక హోదా కలిగిన హిందూపురం పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 17తో పాలక వర్గం గడువు ముగిసింది. దీంతో పెనుకొండ అర్జీఓను హి హిందూపురం పురపాలక సంఘ ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసింది. అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురంతో పాటు తాడిపత్రి పురపాలిక సంఘాలకు ప్రత్యేక అధికారుల నియమకంలో మార్పులను ప్రభుత్వం చేసింది. ప్రస్తుత పాలకవర్గం గడువు ముగియడం, తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు పరిపాలనలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ పురపాలక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించనున్నారు. పట్టణంలో మౌలిక వసతులు, శుభ్రత, తాగునీరు, వీధి దీపాలు వంటి కీలక అంశాలపై ప్ర త్యేక దృష్టి సారించనున్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచనలు జారీ చేసినట్లు సమాచారం. పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ఇక త్వరలోనే పురపాలక ఎన్నికలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చే అవకాశముంది. త్వరలోనే హిందూపురం పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ బాధ్యతలు తీసుకున్నట్లు సమాచారం.

# స్థానిక ప్రభుత్వాలకుసకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం

## అప్రజా స్వామీ కం, చట్ట విరుద్ధం,రాజ్యాంగ ఉల్లంఘన -డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



ప్రజా భూమి,కడప సిటీ :
స్థానిక ప్రభుత్వాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం అప్రజాస్వామికం, చట్టవిరుద్ధం, రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 పురపాలక సంఘాలు, 29 నగర పంచాయతీలు ఉన్నాయన్నారు. ఇందులో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు, 75 మున్సిపాలిటీలకు నగర పంచాయతీలకు నిన్నటి రోజుతో అనగా 2026 మార్చి 17తో పాలకవర్గాల కాలపరిమితి ముగిసింది. మార్చి 18 బుధవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలనలో వచ్చింది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పాలకవర్గాల కాలపరిమితి ముగిసేలోపు వీటికి ఎన్నికలను నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ఎన్నికల కమిషన్ మీద, రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది.ఎన్నికలు సకాలంలో నిర్వహించకపోవడం రాజ్యాంగ ఉల్లంగనే అవుతుందని తులసి రెడ్డి అన్నారు. అలాగే రాష్ట్రంలో 13,324 గ్రామపంచాయతీలు ఉన్నాయి.2026 ఏప్రిల్ రెండవ తేదీతో వీటి పాలకవర్గాల కాల పరిమితి ముగుస్తుంది. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారము 2026 ఏప్రిల్ 2 లోపల గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలి.కానీ దురదృష్టవశాత్తు ఆ ప్రయత్నాలు జరగడం లేదు. గ్రామపంచాయతీలకు కూడా ప్రత్యేక అధికారులను నియమించి యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు కనిపిస్తుంది . ఇది రాజ్యాంగ ఉల్లంగనే అవుతుంది. రాష్ట్రంలో 13 జిల్లా పరిషత్తులు, 688 మండల ప్రజా పరిషత్తులు ఉన్నాయి. వీటి కాలపరిమితి 2026 సెప్టెంబర్ 24 తో ముగుస్తుంది.73వ రాజ్యాంగ సవరణ ప్రకారము ఆ లోపల జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్లకు ఎన్నికలు నిర్వహించాలి. ఆ ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లు కనిపించడంలేదు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తన బాధ్యతను విస్మరించి,నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచనీయం. స్థానిక ప్రభుత్వాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకుండాఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి స్థానిక ప్రభుత్వాలకు వచ్చే నిధులు నిలిచిపోతాయి. ఆ విధంగా అటు స్థానిక ప్రభుత్వాలు,ఇటు రాష్ట్రము ఆర్థికంగా నష్టపోతాయ్. కాబట్టి వీలైనంత త్వరగా మున్సిపల్ కార్పొరేషన్ లకు,మున్సిపాలిటీలకు, నగర పంచాయతీలకు, గ్రామపంచాయతీ కు ఎన్నికలు నిర్వహించాలని,జిల్లా పరిషత్తులకు,మండల పరిషత్తులకు సెప్టెంబర్ 24 లోపల ఎన్నికలు నిర్వహించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మదనపల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు

## ప్రత్యేక అధికారి మధుసూదన్ రావును కలిసి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా....



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి
మదనపల్లి మున్సిపల్ కౌన్సిల్‌కు సంబంధించిన ఐదేళ్ల పదవీకాలం 2021 మార్చి 18 నుండి 2026 మార్చి 17 సాయంకాలం వరకు కొనసాగి, నిర్ణీత గడువు నాటికి పూర్తయినది.ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ సంస్థలలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిన దృష్ట్యా, పరిపాలనలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించనున్నది.ఈ క్రమంలో మదనపల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావు నియమితులయ్యారు.బుధవారం ఉదయం మదనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావ్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు మదనపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నామని తాగునీటి సరఫరా, పారిశుధ్యం, కాలువల శుభ్రత, చెత్త నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సేవలలో ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే నగర అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే, ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ వేగవంతంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని, వాటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మున్సిపల్ పరిపాలన పారదర్శకంగా, సమర్థవంతంగా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మదనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావ్ కు మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సిబ్బంది, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో జిల్లా పోలీస్ కార్యాలయం ఘనంగా ప్రారంభం

- శాంతిభద్రతల పరిరక్షణలో మరో కీలక అడుగు.
- ఎమ్మెల్యే షాజహాన్ బాషా, డీఐజీ కోయ ప్రవీణ్, కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి చేతుల మీదుగా ప్రారంభమైన జిల్లా పోలీస్ కార్యాలయం
- ఇంక 'పోలీస్ పాలన, గ్రీవెన్స్ వేదిక మదనపల్లి నుంచే.



మదనపల్లి, మార్చి 18, ప్రజాభూమి ప్రతినిధి :-
అన్నమయ్య జిల్లా పరిపాలనలో బుధవారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రజలకు రక్షణను, పారదర్శక సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మదనపల్లిలోని బెంగళూరు రోడ్డు, రేస్ కళాశాల మైదానంలో నూతనంగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని (ఎస్పీ ఆఫీస్) బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. మదనపల్లి ఎమ్మెల్యే ఎం. షాజహాన్ బాషా, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, ఐపీఎస్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,మరియు జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, కలిసి రిబ్బన్ కత్తిరించి కార్యాలయ ప్రవేశం చేశారు.. వేద పండితుల ఆశీర్వచనాలు మంగళ వాయిద్యాల నడుమ, సాయుధ పోలీసు దళం (ఏఆర్) గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అధికారులు కార్యాలయంలోని వివిధ విభాగాలను, రికార్డు గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. మదనపల్లి ఎమ్మెల్యే ఎం. షాజహాన్ బాషా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పాలనను ప్రజల చెంతకు చేర్చడంలో భాగంగానే ఈ కార్యాలయ నిర్మాణం జరిగింది. మదనపల్లి కేంద్రంగా ఎస్పీ కార్యాలయం పని చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. ప్రభుత్వ సహాయ సహకారాలతో పోలీసు శాఖకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పోలీసు శాఖకు ఇది ఒక మైలురాయి లాంటిదన్నారు. అత్యాధునిక సాంకేతికత మెరుగైన వసతులతో ఈ కార్యాలయాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. టెక్నాలజీని వాడుకుంటూ నేర నియంత్రణలోనూ ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో అన్నమయ్య జిల్లా పోలీస్ ముందంజలో ఉండాలని ప్రజల నమ్మకాన్ని చూరగొనేలా ప్రతి అధికారి అంకితభావంతో పని చేయాలని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ పాలనా వికేంద్రీకరణ వల్ల సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభతరం అవుతాయి జిల్లా కలెక్టరేట్ , ఎస్పీ కార్యాలయం సమన్వయంతో పని చేస్తూ జిల్లా అభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తాయి. కొత్త కార్యాలయం అందుబాటులోకి రావడం పట్ల జిల్లా యంత్రాంగం తరపున హర్షం వ్యక్తం చేస్తున్నాను. మదనపల్లె కేంద్రంగా జిల్లా అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమైన పోలీస్ సేవలు అందిస్తారని తెలిపారు.
జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ నేటి నుండి ఎస్పీ కార్యాలయం పూర్తి స్థాయిలో మదనపల్లి నుండే తన కార్యకలాపాలను సాగిస్తుంది. ముఖ్యంగా ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పి జి ఆర్ ఎస్) ఇకపై ఈ నూతన కార్యాలయంలోనే నిర్వహిస్తామని చెప్పారు ఫిర్యాదుదారులు ఈ మార్పును గమనించగలని కోరారు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో బాధితులకు తక్షణ న్యాయం అందించడమే పోలీస్ ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి పని చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, ఏఆర్ డిఎస్పీ డి. ఏడుకొండలరెడ్డి, వివిధ విభాగాల సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా, మిగిలి ఉన్న స్వల్ప నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# దివ్యాంగుల దినోత్సవం రోజున హామీ ఇచ్చాడు - అమలు చేసేశాడు

## దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన కూటమి నాయకులు






ప్రజాభూమి,,పులివెందుల
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసెంబర్ మూడవ తేదీన దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు నెరవేర్చాడని దివ్యాంగుల సంక్షేమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘు నాథరెడ్డి లు అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగ శక్తి పథకాన్ని జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, పులివెందుల నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మిలు జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా వారిని ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్ ఆర్టీసీ ఎస్టీయూ కుల్లాయప్ప లు దుశాలవాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా ఆత్మ గౌరవంతో జీవించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించ దం జరిగిందన్నారు. ఈ దివ్యంగా శక్తి పథకం ద్వారా దివ్యాంగులతో పాటు సహాయకులకు 50 శాతం బస్సు టికెట్ లో మినహాయింపు ఉంటుంద న్నారు.పులివెందుల గడ్డపై ప్రతి ఒక్క దివ్యాంగుడి కి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని, వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు కేవలం ఆర్థిక సహాయమే కాకుండా, స్వయం ఉపా ధి కోసం ప్రత్యేక నైపుణ్య శిక్షణ కూడా అందిస్తామ ని వెల్లడించారు. కార్యక్రమంలో దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాలను పంపిణీ చేయడంతో పాటు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా వారిని ఆర్టీసీ డిఎం ప్రేమ్ కుమార్ ఆర్టీసీ ఎస్టీయూ కుల్లాయప్పలు దుశాలవాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి , నల్లగారి భాస్కర్ రెడ్డి ,పులివెందుల మండల వైస్ ఎంపీపీ విశ్వనాథ రెడ్డి ,రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష ,పుష్పగిరి విద్యాసంస్థ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, ఆర్టీసీ ఎస్టీఐ కుల్లాయప్ప,ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం పాఠశాలలో వైభవంగా ముందస్తు ఉగాది వేడుకలు




ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1 పంచాయతీ, పార్వతీపురం గ్రామంలోని ఎస్.పి.బి.వి.డి. సభ హైస్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ మరియు హెడ్మాస్టర్ ఎం.డి. మధుసూదన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణపతి, సరస్వతి పూజలు నిర్వహించి, ఉగాది పచ్చడిని స్వయంగా తయారు చేశారు. ఉగాది షడ్రుచుల ప్రాముఖ్యతను వివరిస్తూ, జనవరి 1 కాదని, ఉగాది పండుగే మన తెలుగు నూతన సంవత్సరమని చాటిచెప్పారు. అనంతరం అందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోపా పంపిణి

- రంజాన్, ఉగాది పండుగలను ప్రజలంతా సంతోషంగా జరుపు కోవాలని ఆకాంక్ష
- శుభాకాంక్షలు తెలిపిన అధ్యక్షురాలు పద్మా వతమ్మ, కోశాధికారి కృష్ణ పూజిత, ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి



మదనపల్లె, ప్రజాభూమి ప్రతినిధి,
మదనపల్లె పట్టణం కోళ్ల బైలు గ్రామ పంచాయతీ వైయస్సార్ కాలనీ నందు గల నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోపా కానుకలు పంపిణి చేశారు. బుధవారం జి. కృష్ణ మూర్తి స్వగృహం నందు జరిగిన కార్యక్రమానికి అధ్యక్షురాలు పద్మా వతమ్మ, కోశాధికారి కృష్ణ పూజిత లు హాజ రయ్యారు. అనంతరం ముస్లిం సోదరులు పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ అవసరమైన ఆహార పదార్థాలతో కూడిన తోపా కానుకలను అందించారు. అనంతరం నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు పద్మా వతమ్మ, కోశాధికారి కృష్ణ పూజిత, ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి లు మాట్లాడుతూ ముస్లిం సోదరులంతా నెలరోజుల పాటు కఠిన ఉపవాసాలు నుండి భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగ పురస్క రించుకుని పేదలు రంజాన్ సంతోషం గా జరుపుకోవాలనే ఆకాంక్షతోనే తోపా కానుకను అందించామన్నారు. పేదరికానికి కులం, మతం ఉండవని, ఆపదలో ఉన్నవారికి, పేదలకు తోడుగా నిలవడమే మా సొసైటీ ప్రధాన ఉద్దేశమన్నారు. అలాగే తెలుగు ప్రజలు ఉగాది పండుగ ప్రజలంతా సంతోషంగా జరుపు కోవాలని కోరారు. అలాగే ప్రజలందరికీ రంజాన్ మరియు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పచ్చడి షడ్రుజుల సమ్మేళనంతో హిందూ ముస్లిం లు, కుల మతాలకతీతంగా సోదర భావంతో పండుగలను సంతోషంగా జరుపు కోని, దేశ సమైక్యతను చాటి చెప్పా లన్నారు. అలాగే లబ్ధిదారులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటుతూ పేదలకు అండగా నిలవడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుంద న్నారు. నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ముస్లిం సోదరులకు 'రంజాన్ తోఫా' పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియ జేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు నిర్ణీత పరిమితిని మించి విద్యార్థులను ఎక్కించరాదు




ప్రజాభూమి,పులివెందుల
పాఠశాలలకు విద్యార్థులను తీసుకు వెళ్లే ఆటో డ్రైవర్లు నిర్ణీత పరిమితిని మించి ఆటోలో విద్యార్థులను ఎక్కించరాదు అని అర్బన్ ఎస్సై మధుసూదన్ రెడ్డి ఆటో డ్రైవర్ల కు సూచించారు. పట్టణంలో శ్రీనివాస థియేటర్ సమీపంలో రోడ్డుకు అడ్డంగా వాహనాలను ఉంచి ప్రభు త్వ నిబంధనల కు మించి ఆటోలో విద్యార్థుల ఎక్కిస్తున్న ఆటో డ్రైవర్ లను ఎస్సై మధుసూదన్ రెడ్డి, ఏ ఎస్ ఐ వర్మ లు మందలించారు. రోడ్డుకు అడ్డంగా ఆటోల ను ఉంచడం వలన ట్రాఫిక్ అంతరాయం కలుగు తుందన్నారు అలాగే పాఠశాల విద్యార్థులను సురక్షి తంగా ఇంటికి చేర్చే బాధ్యత పాఠశాల ఆటోడ్రైవర్ల దే అని కావున ఎటువంటి ప్రమాదాలు సంభవించ కుండా జాగ్రత్తలు వహించాలన్నారు.ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించేలా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం పర్యవేక్షించాలన్నారు.

# దొంగే దొంగ దొంగ అన్న సామెతగా శ్రీనివాసులు, సుబ్బరాజేశ్వరరావు మీడియా సమావేశం

## భూ కబ్జాదారులును జైలుకు పంపాలి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కాశినాయునాయున మండలం భూ కబ్జాదారులైన బసన్న పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు దొంగే దొంగ దొంగ అన్న సామతిగా మీడియా సమావేశం నిర్వహించటం హాస్యాస్పదంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్, వి అన్వేష్ అన్నారు. బుధవారం ఉదయం కడప వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. శివకుమార్, వి. అన్వేష్ మాట్లాడుతూ కాశినాయన మండల పరిధిలో అక్కింగుండ్ల సావిశెట్టిపల్లె కత్తెరగండ్ల ఇటుకలపాడు రెవెన్యూ గ్రామాలలో బసన్న పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు దాదాపు 300 ఎకరాలు ప్రభుత్వ భూములు ఇనాం మాన్యం భూములు బోగస్ ఎక్స్ మిలటరీ పట్టాలు దొంగ పాసుబుక్కులు ఆన్లైన్లో చేయించుకొని బినామీ పేర్లతో దౌర్జన్యంగా సాగు చేస్తున్నాడు. దళితులపై భౌతిక దాడులు చేసి కేసులు నమోదు చేయించిన వారికి పోలీసులు రక్షణ కల్పించాలా ఇటుకలపాడు గ్రామం కబ్జాదారుడు సుభ రాజేశ్వరరావు వీఆర్వో వేణుగోపాల్ కలిసి ప్రభుత్వ భూములుకు దొంగ పట్టాలు అడంగళ్లు తప్పుడు రికార్డులు సృష్టించి బద్వేలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో యనమల రాములు ఆమె పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. వారు బుధవారం పోరుమామిళ్లలో విలేకరుల సమావేశం పెట్టి అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. బసన్న పల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు కొండరాజు పల్లి చెరువును ఆక్రమించి సాగు చేస్తే ప్రస్తుత ఆర్డిఓ చంద్ర మోహన్ బోర్లు సీజ్ చేసి కరెంట్ కట్ చేయడం జరిగింది. ఇటువంటివారు మీడియా దృష్టికి వస్తున్నారంటే రెవెన్యూ యంత్రాంగం ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు నమోదు చేయకుండా వదిలి పెట్టడం వల్లనే బరితెగించారు అన్నారు. ఇటుకలపాడు గ్రామానికి చెందిన గంజికుంట సుభరాజేశ్వరరావు, యనమల రాములు ఆమె ప్రకాశం జిల్లా సియాస్ పురం మండలానికి చెందినది. కానీ ఇటుకలపాడు గ్రామంలో నివాసం ఉన్నదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యనమల రాములు ఆమె ఇటుకలపాడు గ్రామా నివాసి కాదు అని ఆధారాలతో సహా నిరూపిస్తామన్నారు. సుబ్బరాజేశ్వరరావు విఆర్ఓ వేణుగోపాల్ 2019 ఇంచార్జి తాసిల్దార్ సుధీర్ కుమ్మక్కై సర్వే నెంబర్ 458 ప్రభుత్వ భూమికి తప్పుడు పద్ధతిలో రికార్డులు సృష్టించి సుభరాజేశ్వరరావు ప్రభుత్వ భూమి 18 ఎకరాలు 40 సెంట్లు స్వాధీనం చేసుకున్నారు అన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 19 మార్చి 2025


## నారావారిపల్లెలో ఘనంగా నారా రామ్మూర్తి నాయుడు 74వ జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి నారావారిపల్లె.
రామ్మూర్తి నాయుడు జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని.(ఎన్ఆర్ఎన్) ఘాట్ లో నిర్వహించిన



రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారిని అభినందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే నారా రాముర్తి నాయుడు కుమారులు, నాయకులతో కలిసి (ఎన్ఆర్ఎన్) ఘాట్లో పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే నారా రాముర్తి నాయుడుకు చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేను... నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన వ్యక్తి నారా రాముర్తి నాయుడు. ఎమ్మెల్యే వెంట నారా రోహిత్, నారా గిరీష్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజలకు తొలి పండుగ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల తెలుగు ప్రజలకు జన సైనికులకు వీర మహిళలకు అభిమానులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు,ప్రభుత్వ అధికారులుకు, జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరఫున ,ఉగాది పండుగ, సందర్భంగా , దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రులకు శాసన మండలి సభ్యులకు శాసన సభ్యులకు పార్లమెంట్ సభ్యులకు టిడిపి బీజేపీ నేతలకు జనసేన పార్టీ తరపున ముందుగా ప్రత్యేక శుభాకాంక్షలు, తెలుపుతున్నట్టు, మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు మరియు, చంద్రగిరి నియోజకవర్గశీ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి తెలిపారు. ఈ కొత్త సంవత్సరం ప్రారంభం కాగానే మీ జీవితం సానుకూలత , శాంతి మరియు శ్రేయస్సుతో నిండి ఉండాలని ఈ పవిత్రమైన ఉగాది సందర్భంగా మీ జీవితం అంతులేని అవకాశాలు ఆశీర్వాదాలు మరియు విజయాలతో నిండి ఉండాలని రాబోయే సంవత్సరం మీకు సంపన్నంగా ఉండాలని కోరుతున్నట్లు,మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు, చంద్రగిరి నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి తెలిపారు.

## శ్రీకాళహస్తి లో 'దివ్యాంగుల శక్తి' పథకం ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్
దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందించేందుకు అమలు చేస్తున్న దివ్యాంగ శక్తి పథకాన్ని ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండు నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు బస్సులో దివ్యాంగులతో కలిసి బొజ్జల బృందమ్మ,ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, కమిషనర్ భవాని ప్రసాద్, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొట్టే సాయి,బిజెపి నేత కోలా ఆనంద్, డిపో మేనేజర్ ఎం.రేవతి ప్రయాణించారు. బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అందరికీ సమాన అవకాశాలు అందించేలా దివ్యాంగుల ప్రయాణాన్ని సులభతరం చేస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపేలా పథకాన్ని అమలు చేయడం చాలా సంతోషకరమని . ఈ దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులు ఐదు రకాల ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించొచ్చు. వీటిలో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులు ఉన్నాయి. మొత్తం 21 కేటగిరీల్లో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయొచ్చు. దివ్యాంగులతో పాటుగా వారి వెంట వచ్చే సహాయకులతో కలిపి 12.76 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. ఈ దివ్యాంగ శక్తి పథకం కోసం ఏపీ ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం దివ్యాంగులకు కల్పించిన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వంలో పేదలకు మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ నాయుడు ముని రాజా నాయుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదికి గౌరవం ఎక్కడ? ఇఫ్తార్ విందులు ఉంటే ఉగాది బహుమతులు ఎందుకు లేవు - జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
రాష్ట్రంలో పండుగల సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్ స్పందించారు. ముఖ్యంగా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి, అదే విధంగా తెలుగువారి తొలి పండుగ అయిన ఉగాదికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం పట్ల ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షుడు మహేష్ దేగల లేవనెత్తిన ప్రశ్న సమంజసమేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమే అయినప్పటికీ, హిందువుల ప్రధాన పండుగ అయిన ఉగాదికి కనీసం ఉగాది పచ్చడి వంటి ప్రతీకాత్మక బహుమానం కూడా ప్రకటించకపోవడం ఆశ్చర్యకరమన్నారు.హిందువులు ఈ దేశంలో రెండవ శ్రేణి పౌరులా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయని, అన్ని మతాల పండుగలకు సమాన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. తెలుగువారి సాంప్రదాయం, సంస్కృతికి ప్రతీక అయిన ఉగాది పండుగకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.రాబోయే ఉగాది పండుగను పురస్కరించుకుని కనీసం ఒక పండగకు అయినా హిందువులకు బహుమతులు ప్రకటించాలని ఆయన సవినయంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా న్యాయం జరుగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లాలో దివ్యాంగ శక్తి (దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం)పథకాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎం.ఎల్.ఎ.

### దివ్యాంగులకు స్వేచ్ఛగా ప్రయాణం, సమాజంలో భాగస్వామ్యం, జీవన ప్రమాణాల మెరుగుదల కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

### దివ్యాంగులపై ఉండే ఆర్థిక బారం తగ్గించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం: ఎం.ఎల్.ఎల్ ఆరణి శ్రీనివాసులు







ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.
రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, గౌరవప్రద జీవనానికి కట్టుబడి "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక తిరుపతిలోని అలిపిరి బస్ డిపో నందు ఏర్పాటు చేసిన దివ్యంగ శక్తి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవి నాయుడు, హస్తకళాభివృద్ధి ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ సి.ఆర్. రాజన్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సదాశివమ్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు స్వేచ్ఛగా ప్రయాణం, సమాజంలో భాగస్వామ్యం, జీవన ప్రమాణాల మెరుగుదల కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందులో భాగంగా నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ పథకం ప్రారంభమైందని, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా నెలకు రూ.6 వేలు పెన్షన్, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు వరకు పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలోనే 30 వేలకు పైగా మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎ పి ఎస్ ఆర్ టి సి.ద్వారా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని 40% పైగా వికలాంగత కలిగిన వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చన్నారు. జిల్లాలో 5385 మంది పి.హెచ్.సి పాసులు ఉన్న దివ్యాంగులు ఉన్నారని ఈ పథకం అమలు ద్వారా దివ్యాంగులకు సంవత్సారానికి రూ. 12 కోట్ల 78 లక్షలు ఆదాయం చేకూరనున్నదని తెలిపారు. సప్తగిరి, అల్ట్రా డీలక్స్ వంటి కొన్ని సేవల్లో 50% రాయితీ కూడా అందుబాటులో ఉంటుందని వివరించారు. అవసరమైన వారికి సహాయకులకు కూడా 50% రాయితీ వర్తిస్తుందని తెలిపారు. బస్సు ప్రయాణ సమయంలో దివ్యాంగులకు సౌకర్యం కల్పించేందుకు డ్రైవర్లు, కండక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ర్యాంపుల వినియోగం, ప్రత్యేక సీట్ల కేటాయింపు, ఎక్కడం-దిగడంలో సహాయం వంటి అంశాల్లో సిబ్బంది సున్నితంగా వ్యవహరించాలన్నారు. పిడబ్ల్యూడీ కార్డు పొందేందుకు సదరం సర్టిఫికేట్ ఆధారంగా సులభ విధానాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బస్టాండ్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి నమోదు, సహాయం అందించాలన్నారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో దివ్యాంగుల అవసరాలు గుర్తించి, అవసరమైన ఉపకరణాల కోసం అంచనాలు పూర్తి చేసినట్లు తెలిపారు. మే-జూన్ నెలల్లో వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా చిత్తూరు-తిరుపతి జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేస్తున్నామని చెప్పారు. దివ్యాంగులపై అవగాహన పెంపొందించేందుకు "వికలాంగులు" అనే పదం స్థానంలో "దివ్యాంగులు" అనే గౌరవప్రద పదాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా అర్హత ఉన్న వారు సదరం సర్టిఫికేట్ పొందాలని, తప్పుదోవ పట్టించే వ్యక్తులను నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు. తిరుపతి ఎం.ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.... ఎన్నికల్లో భాగంగా మాట ఇచ్చిన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు . తిరుపతి నియోజకవర్గంలో దాదాపు చాలామంది దివ్యాంగులు ఉన్నారనీ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కార్యక్రమం వీరికి ఎంతగానో ఉపయోగపడనున్నదని అన్నారు. మన జిల్లాలో పది డిపోల బస్సుల్లో ఇప్పటికే 307 బస్సులలో మహిళలకు ఉచితంగా ప్రయాణిస్తున్నారనీ, అలాగే దివ్యాంగులకు కూడా మరో 327 బస్సులు కూడా ఉచితంగా ప్రయాణించేందుకు ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా సుమారుగా 600 బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ వసతి కల్పించే దిశగా మన రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దివ్యాంగులతో పాటుగా వారి సహాయకులు కూడా టికెట్టులో 50 శాతం రాయితీ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడశీ మంచి విషయమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇప్పటికే స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రవేశ పెట్టగా ఇప్పుడు దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి .కి కృతజ్ఞతలు, తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక ఎం.ఎల్.ఎ, ఇతర ప్రజాప్రతినిధులతో కలసి జిల్లాలో దివ్యంగ శక్తి పథకాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఆర్డినరి, ఎక్స్ ప్రస్ బస్సులలోని దివ్యాంగ ప్రయాణికులకు ఉచిత బస్ టికెట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిజనల్ మేనేజర్ జగదీష్,నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ జనరల్ సెక్రెటరీ విజయ శేఖర్ రెడ్డి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, పిడబ్ల్యుడి ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ శారీరక దివ్యంగా ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు ప్రకాష్, ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది, దివ్యాంగుల సంఘ నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య సాహిత్యంలో తెలుగు వివాహ సంప్రదాయాల వెలుగు - డా.ఉషారాణి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
అన్నమయ్య కీర్తనల్లో తెలుగు వివాహ సంప్రదాయాలు, ఆచారాలు సజీవంగా ప్రతిబింబించినట్లు, భక్తి, సాంస్కృతిక విలువలను సమన్వయంతో తెలియజేస్తాయని చిత్తూరు ప్రభుత్వ కళాశాల తెలుగుశాఖాధ్యక్షులు డా. ఉషారాణి పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 523వ వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో నిర్వహిస్తున్న సాహితీ సదస్సులు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన డా.ఉషారాణి "అన్నమయ్య -- కళ్యాణ సంకీర్తనలు" అనే అంశంపై ఉపన్యసిస్తూ, అన్నమయ్య కాలంలోని సామాజిక పరిస్థితులు, సంప్రదాయాలను ఆయన కళ్యాణ కీర్తనల్లో ప్రతిబింబించారని తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ అలమేలు మంగల అమ్మవారి దివ్య కల్యాణాన్ని వర్ణించే ఈ పెళ్లి పాటలు తెలుగు వివాహాలలో ప్రధానంగా వినిపిస్తూ, ఆచార వ్యవహారాలు మరియు భక్తి భావాలను సమన్వయంగా ప్రతిబింబిస్తాయని చెప్పారు. మంగళహారతులు, తలంబ్రాల పాటలు, నలుగు పాటలు వంటి వివాహ సంప్రదాయాలు అన్నమయ్య సంకీర్తనల్లో విశిష్ట స్థానం పొందినట్లు ఆమె వివరించారు.
టీటీడీ ప్రచురణల విభాగం ఉప సంపాదకులు డా॥ నరసింహాచార్య "అన్నమయ్య - నరసింహ కీర్తనలు" అనే అంశంపై , హంపిలో 1400వ సంవత్సరానికి శ్రీ నారసింహ ఆలయం ఉన్నట్లు, అన్నమయ్య ఆరు కీర్తనలలో శ్రీ నారసింహస్వామిని కీర్తించినట్లు వివరించారు. అన్నమయ్య హంపిలోని వివిధ ఆలయాలను దర్శించి నాటి వైభవాన్ని, సామాజిక జీవనాన్ని కూడా అద్భుతంగా వర్ణించారని ఆయన తెలిపారు. అన్నమయ్య దర్శించిన క్షేత్రాలు, ప్రాంతాలను సంకీర్తనల్లో పొందుపరచడం వల్ల ఆనాటి చరిత్రను తెలియజేశారని తెలిపారు. అప్పటి వరకు ఉన్న పద్య, గద్యం కాకుండా పద కవితలతో జన బాహుళ్యంలోకి భక్తి తత్వన్ని తీసుకు వెళ్ళిన్నట్లు తెలిపారు. తిరుపతికి చెందిన విశ్రాంతాచార్యులు డా.వెంకటరమణారెడ్డి " అన్నమయ్య - తాత్త్వికత " అనే అంశంపై ఉపన్యసిస్తూ, వైరాగ్యం, విరక్తి, కోర్కెలు లేక పోవడం వంటి వాటిని ప్రభోదిస్తూ, ప్రజలను ఆధ్యాత్మికత, మోక్ష మార్గంలో నడేపేందుకు అన్నమయ్య సంకీర్తనను రచించిట్లు తెలిపారు. వేదాంతాన్ని భక్తి అనే రసగుళిక ద్వారా సామాన్య ప్రజలకు చేరువ చేసిన మహనీయుడు అన్నమయ్య అన్నారు. నామ సంకీర్తన, నామ జపంతో జాతి, కుల, మతాలకతీతంగా భగవంతుని చేరవచ్చని తెలిపారు. శ్రీవారిని సంకీర్తన ద్వారా సామాన్యులకు చేరువ చేసేందుకు అన్నమయ్య కృషి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డా.మేడసాని మోహన్, సంచాలకులు శ్రీమతి లత, ఇతర అధికారులు, పుర ప్రజలు పాల్గొన్నారు.
అన్నమాచార్య కళామందిరంలో : తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6 గంటలకు విజయవాడకు చెందిన శ్రీ కోదండరామయ్య బృందం, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీరఘునాథ్ బృందం భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
మహతి కళాక్షేత్రంలో : మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన బుల్లెమ్మ బృందం, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీదేవి బృందం సంగీత సభ జరుగనుంది.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ఘనత చంద్రన్న ప్రభుత్వానిదే..

### - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రారంభోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే
- నాగలాపురం లో ప్రత్యేక అవసరాల వ్యక్తులకు అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి
(సత్యవేడు) కేవీబీపురం
ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యవేడు లో నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేయడంతో పాటు వారిని దగ్గరుండి సత్యవేడు - తిరుపతి బస్సులో ఎక్కించి జెండా ఊపి ప్రారంభించిన పిమ్మట వారితో కలిసి ఎమ్మెల్యే ప్రయాణించారు. మార్గ మధ్యంలో నాగలాపురం లో బస్సు ఆపి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గరుండి విద్యాంగులకు భోజనం వడ్డించారు. అక్కడ నుండి విద్యాంగుల ఉచిత బస్సును తిరుపతి కి సాగనంపారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకపై దివ్యాంగులు ఆర్టీసీ బస్సుల్లో తమ పాస్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## చెల్లయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ

నాగలాపురం కు చెందిన చెల్లయ్య మరణించిన నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం మధ్యాహ్నం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నారా సోదరులకు రుద్రాక్షమాలను బహుకరించిన ఎంజీఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు.



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ శాసనసభ్యులు దివంగత నేత నారా రామ్మూర్తి నాయుడు 74 వ జన్మదినం వేడుకలు సందర్భంగా నారావారిపల్లెలో నారా రామ్మూర్తి నాయుడు సతీమణి నారా ఇందిరా మరియు కుమారులు నారా గిరీష్ ,నారా రోహిత్ మరియు బంధుమిత్రుల మధ్య పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కాళహస్తి ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు



మల్లికార్జున్ నాయుడు పాల్గొని శ్రీకాళహస్తి లోని హోటల్ ఎంజీఎం గ్రాండ్ లో ఉన్న తోటలో రుద్రాక్ష పండ్ల నుంచి వచ్చిన 36 రుద్రాక్షలతో తయారు అయిన రుద్రాక్ష మాలను నారా గిరీష్ ,నారా రోహిత్ ,నారా ఇందిరా గార్లకు బహుకరించారు. తదనంతరం నారా రామమూర్తి నాయుడు శృతి వనంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలో పాల్గొని కేకును కట్ చేసి నారా రామమూర్తి నాయుడుతో ఉన్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సమీప బంధువులు మరియు నారా కుటుంబ అభిమానులు, ప్రజాప్రతినిధులు, శాప్ ఛైర్మన్ రవి నాయుడు మరియు యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శాసనసభ్యులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ,స్కూల్ బస్సుల పై, ఆకస్మిక తనిఖీలు




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
విద్యార్థుల భద్రతే ధ్యేయంగా తిరుపతి ఆర్టీవో మురళీమోహన్ ఆదేశాల మేరకు రేణిగుంట పట్టణంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు (బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు) బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులను నిలిపివేసి క్షుణ్ణంగా పరిశీలించారు.బస్సుల్లో ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పర్మిట్ పత్రాలను అధికారులు తనిఖీ చేశారు.విద్యార్థుల రక్షణ కోసం బస్సుల్లో అత్యవసర ద్వారం, ప్రథమ చికిత్స కిట్ మరియు అగ్నిమాపక పరికరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు.వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘించే స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రైతన్నల కళ్ళలో వెలుగు నింపటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్ఎస్ ఎంఈ డైరెక్టర్ చినబాబు





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

ఆరుగాలం కష్టపడి అందరికీ ఆహారాన్ని పండించే రైతన్నల కళ్ళలో వెలుగు నింపటమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సూక్ష్మ చిన్న మధ్య తరగతి పరిశ్రమల డైరెక్టర్ నల్లపనేని మురళీమోహన్ (చినబాబు) అన్నారు. రామచంద్రాపురం మండలం,కమ్మపల్లి పంచాయతీలో బుధవారం రైతులు మరియు కార్యకర్తల అన్నదాత సుఖీభవకు సంభందించిన కర పత్రాలను ఆవిష్కరించి పంచిపెట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు ఖాతాలకు జమ చేసినటు వంటి అన్నదాత సుఖీభవ నిధులను గురించి చినబాబు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు యువ నాయకుడు నారా లోకేష్ రాష్ట్రమంతా పర్యటించి రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు.ఆ సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సంవత్సరానికి 20వేల రూపాయలు అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం గత పాలకులు సాగించిన అనాలోచిత పాలనతో ఆర్థికంగా చితికి పోయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్నల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు.రైతులతో యాంత్రిక వ్యవసాయ పనిముట్లను విత్తనాలను ఎరువులను అందిస్తున్నారని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అందిస్తున్న పథకాలు ఏ ఇతర రాష్ట్రంలోనూ లేవని తెలియజేశారు.పంటలకు అవసరమయ్యే ఎరువులను గ్రామాలలోని ఎక్కడకక్కడ కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని వివరించారు.రైతుల భూములకు సంబంధించి ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పారదర్శకానికి మారుపేరుగా అందిస్తున్నదన్నారు.వ్యవసాయానికి న్యాయమైన కరెంటు అందించడంలో భాగంగా మండలంలో పలు కరెంటు సబ్ స్టేషన్లను మంజూరు చేసిందన్నారు.రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.సమర్థత కలిగిన ఎమ్మెల్యే,దూర ఆలోచన కలిగిన ముఖ్యమంత్రి, ఆధునికతను అవలోహనము చేసుకున్న యువ నాయకుడు వున్న జట్టుతో రైతన్నలకు ఎల్లప్పుడు అన్ని విధాలుగా మంచిగలుగుతుందని తెలియజేశారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా అగ్రిటెక్ ను యువతకు పరిచయం చేసి వ్యవసాయ ఎగుమతులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు.. ఈ జిల్లాల ప్రజలకు వాతావరణశాఖ హెచ్చరిక..



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

భిన్న వాతావరణ పరిస్థితులు ఏపీ, తెలంగాణలో నెలకొన్నాయి. మొన్నటివరకు ఎండ తీవ్రత కొనసాగగా.. రెండ్రోజుల నుంచి వానల పడుతున్నాయి.పలు జిల్లాల్లో కురుస్తున్న చిరు జల్లులతో ఎండ ప్రభావం నుంచి ప్రజలకు చల్లని ఊరటనిచ్చాయి. భానుడి ప్రతాపం నుంచి కొంత ఉపశమనం లభించింది. కొన్ని జిల్లాల్లో స్వల్ప వర్షాలు కురుస్తుండగా.. మరికొన్ని జిల్లాల్లో ఎండలు కొనసాగుతున్నాయి. మంగళవారం తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురవగా.. మార్చి 18న కూడా వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. కొన్ని జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరికలు కూడా ఇచ్చింది. వాతావరణశాఖ అంచనాల ప్రకారం బుధవారం తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఎలా ఉంటుందో చూద్దాం.

ఈ జిల్లాలకు వర్షసూచన

పలు జిల్లాలకుఏపీవిపత్తు నిర్వహణ సంస్థ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. పోలవరం, అల్లూరి సీతా రామరాజు, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇక మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని అంచనా వేసింది. పిడుగులు పడే అవకాశం ఉన్న క్రమంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని సూచించింది. వర్షాల క్రమంలో వచ్చే నాలుగు రోజుల పాటు కోస్తా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని తెలిపింది. రెండు, మూడు డిగ్రీలు ఎండలు తగ్గుతాయని స్పష్టం చేసింది.

తెలంగాణకు వర్షసూచన

ఇక తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ వర్షసూచన జారీ చేసింది. రాబోయే నాలుగు రోజుల పాటు వర్షాలు పడతాయని హెచ్చరించింది. కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరిన్ ప్రాంతం వరకు ద్రోణి ఏర్పడిందని, దీని ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని తెలిపింది. రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, వికారాబాద్, గద్వాల్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక శంషాబాద్, చంద్రాయణగుట్ట, చార్మినార్, ఎల్బీ నగర్, సరూర్ నగర్, వనస్థలిపురం, బండ్లగూడ జాగీర్, కాటేదాన్, కార్వాన్, రాజేంద్రనగర్, బహదూరుపురా ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. కాగా గడిచిన 24 గంటల్లో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, లక్డీకపూర్‌తో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షాల క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. విద్యుత్ స్తంభాల వద్ద ఉండవద్దని, హోర్డింగ్స్, చెట్లు పడిపోయే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

# తిరుపతి అభివృద్ధిలో మరో ముందడుగు

## -ఉప్పరపల్లి - మహిళా యూనివర్సిటీ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ.






ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి నగరాన్ని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దే క్రమంలో భాగంగా, తుడా ఆధ్వర్యంలో ఉప్పరపల్లి చెక్ పోస్ట్ నుండి మహిళా యూనివర్సిటీ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు బుధవారం శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మరియు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథులుగా పాల్గొని పనులను ప్రారంభించారు. తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుపతి పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.ఉప్పరపల్లి నుండి మహిళా వర్సిటీ వరకు ఉన్న ఈ మార్గం అత్యంత కీలకమైనదని,ఈ రోడ్డు విస్తరణ వల్ల వేలమంది విద్యార్థులకు, స్థానిక ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయని,తుడా నిధులతో యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ విస్తరణలో భాగంగా డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ మరియు పాదచారుల కోసం ప్రత్యేక ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా, ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఈ పనులను పూర్తి చేయాలని తుడా అధికారులకు తుడా ఛైర్మన్ సూచించారు.లి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ:చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రహదారులను నేడు ప్రాధాన్యత క్రమంలో బాగు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 20,21 వ తేదీలలో రెండు రోజుల పాటు తిరుమల తిరుపతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

ఈ నెల 20,21 వ తేదీలలో రెండు రోజుల పర్యటన నిమిత్తం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . కుటుంబం సమేతంగా తిరుపతి, తిరుమల కు రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్. పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలసి ఏ ఎస్ ఎల్ లో ( ముందస్తు భద్రత లైజన్ ) భాగంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా ఎలాంటి చిన్న పొరపాట్లు కు తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 20 న శుక్రవారం అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు హెలికాప్టర్ ద్వారా ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకొని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుమల శ్రీపద్మావతి అతిథి గృహం చేరుకుంటారని తెలిపారు. శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని అనంతరం తిరుమల నుండి బయలుదేరి అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు హెలికాప్టర్ ద్వారా ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రత్యేక డాక్టర్లు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు, ఫైర్ సేఫ్టీ,శానిటేషన్, కాన్వాయ్ వాహనాలు తదితరాల ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు.



విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ.. హెలిప్యాడ్ వద్ద పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, హెలిప్యాడ్ నుంచి తిరుమల అతిథి గృహము నకు వెళ్ళు వరకు విధులను జాగ్రత్తగా చూసుకోవాలని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ,ఎస్పీ సుబ్బరాయుడు, సంబంధిత అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించు ప్రదేశాలు, పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవిమనోహర్చారి, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీవోలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, , జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, డి టి సి మురళీమోహన్, ఆర్ అండ్ బి, ఎస్. ఈ రాజా నాయక్, డి ఎస్ ఓ రాజు, డి పి ఓ, సుశీలా దేవి, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సంబంధిత అధికారులు,తహశీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మిట్టమీద గంగమ్మ ఆలయంలో శ్రీ లలితా సహస్రనామ సహస్ర పారాయణం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి గ్రామ పరిధిలోని శ్రీ మిట్ట గంగమ్మ దేవాలయంలో శ్రీ లలితా సహస్రనామ సహస్ర పారాయణం ఘనంగా నిర్వహించారు. ఉదయంఅమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి,పట్టు వస్త్రములు కట్టి బంగారు ఆభరణములు సువాసనలు గోలిపే పుష్పాలతో సింగారించి ధూప దీప నైవేద్య కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం గంగమ్మఆలయములోపూసల గౌరమ్మ బృందంఆధ్వర్యంలో మహిళా భక్తులుశ్రీ లలిత సహస్రనామ పారాయణంమహాసంకల్పం చే 1008 సార్లులలితా పారాయణంచేయుటకు సంకల్పం చేయడం జరిగింది. ఈపారాయణం ఈనెల20వ తేదీ వరకునిర్వహించి,20వ తేదీశుక్రవారం అమ్మవారికి విశేష అభిషేకంనిర్వహించి,మరియు లలితమూలమంత్రం,సహస్రనామ హోమంనిర్వహిస్తారనిఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాపు వీధి సునీల్,ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బు స్వామి,అలంకార నిర్వాహకులు సుబ్రమణ్యం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలి.

**167- తిరువతి అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య.**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

నియోజకవర్గ పరిధిలో పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 ప్రక్రియకు గాను అన్నీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూతు లెవెల్ ఏజెంట్లను నియమించి సదరు జాబితా ను ఆఫీసుకు ఈ వారం లోపు సమర్పించాలని ఆధేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. 2025 జాబితాలోని ఓటర్లను 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్లతో మ్యాపింగ్ ప్రక్రియ చేయు నిమిత్తం అందరూ బూత్ లెవెల్ అధికారులు, సూపెర్వైజర్స్,గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి మ్యాపింగ్ శాతాన్ని పెంచాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ముదిరాజ్ డైరీ ఆవిష్కరణ -- ఐక్యతకు పిలుపులి



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం బహుదూర్పేటలోని నలగంగమ్మ దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సంఘ జిల్లా అధ్యక్షులు వై.వి. రమణయ్య ముదిరాజ్ చేతుల మీదగా ప్రారంభించారు. డైరీ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ముదిరాజ్ సంఘానికి ప్రత్యేక గుర్తింపు లేదా కార్పొరేషన్ లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన అనంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అయినా ముదిరాజ్ వర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇరవై వేల మంది ముదిరాజ్‌లు ఉన్నారని తెలిపారు. ప్రతి ముదిరాజ్ సోదరుడు రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో ముదిరాజ్ సంఘానికి ప్రత్యేక భవనం నిర్మించుకోవాలని, అందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోర్ణ నారాయణ (మాజీ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్), మాధవరావు (మాజీ కార్పొరేషన్ డైరెక్టర్), అల్లిపూడి వెంకటేశ్వర్లు (కపిల్) ముదిరాజ్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), గాండ్లపల్లి కోటేశ్వరరావు (రాష్ట్ర కార్యదర్శి), ఆకుల గురుమూర్తి (శ్రీకాళహస్తి నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్), బొజ్జ గోవింద్ స్వామి (కోశాధికారి) పాల్గొన్నారు.అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు వల్లం కన్నయ్య, ప్రచార కార్యదర్శి రాయలపేట సుబ్రమణ్యం, గౌరవ అధ్యక్షులు మిరపకాయల రాధాకృష్ణ, పిల్లారి నాగరాజ్ హాజరయ్యారు.తొట్టంబేడు సింగిల్ విండో చైర్మన్ భీమాల భాస్కర్, మఠం రాజేంద్ర, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మామందు మునిరాజా, కె.వి.పురం తరణి ధనంజేలు (మాజీ కార్పొరేషన్ డైరెక్టర్), బోనపల్లి రాజేంద్ర, తొట్టంబేడు భూపాల్, చందు, మఠం నాగరాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియగా, ముదిరాజ్ సంఘ ఐక్యతకు ఇది నాంది పలికిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.... మిద్దెల హరి



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలకు మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, ఆప్కో డైరెక్టర్ మిద్దెల హరి పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ నూతన తెలుగు సంవత్సరం లో తెలుగు ప్రజల కుటుంబాల్లో ఆర్థిక, ఆరోగ్య, సంతోషాలను నిలపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 60 ఏళ్ల కాలచక్రంలో పరాభవ 40వ సంవత్సరమని, పరాభవ అంటే మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేదన్నారు.


## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టులకు రూ.70 లక్షలు విరాళం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు బుధవారం రూ.70 లక్షలు విరాళంగా అందింది. నెల్లూరు జిల్లాకు చెందిన శంకర్ ఎంటర్ ప్రైజెస్ అధినేత జయశేఖర్. రూ.10 లక్షలు, చిత్తూరుకు చెందిన బాలాజీ ప్యాకింగ్ ఇండస్ట్రీస్ రమేష్‌బాబు రూ.10 లక్షలు, వినాయక ఫౌల్ట్రీఫాం అధినేత రాధ శ్రీనివాసులు రూ.10 లక్షలు, చిత్తూరు జిల్లా కొటార్లపల్లికి చెందిన మంజునాథ్ రూ.10 లక్షలు, శ్రీవారి ఫౌల్ట్రీఫాం అధినేత హేమాద్రి రూ.10 లక్షలు, ఫౌల్ట్రీఫాం అధినేత శ్రీ రవికుమార్ రూ.10 లక్షలు, పలమనేరుకు చెందిన ఎస్ ఆర్ ఎస్ ఎంటర్ ప్రైజస్ అధినేత శ్రీ పురుషోత్తం రూ.10 లక్షలు విరాళంగా అందించారు . ఈ మేరకు దాతలు విరాళం డిడిలను తిరుపతిలోని ఈవో బంగ్లాలలో టీటీడీ ఈవో ఎం.రవిచంద్రకు అందజేశారు.

# వెల్ డన్ శంకర్ రెడ్డి ........!

## సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కూరపాటి శంకర్ రెడ్డిని అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి సత్యమేడు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నిర్వహించిన తిరుపతి జిల్లా ఎమ్మెల్యేల సమీక్షా సమావేశంలో సత్యవేడు నియోజకవర్గం తరఫున హాజరైన సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి పనితీరుపై ప్రశంసల వర్షం కురిపించారు, నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను అదేవిధంగా అధికారులను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి సత్యవేడు ప్రగతికి సంబంధించి కీలక విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు, దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అక్కడేవున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు. ఎస్పీ సుబ్బరాయుడులకు దిశా నిర్దేశం చేశారు తదనుగుణంగా సత్యవేడు నియోజకవర్గంలో శంకర్ రెడ్డి సూచనలను పరిగణలోకి తీసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన శంకర్ రెడ్డి......!

గ్రామీణ ప్రాంతమైన సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు కేటాయించి తద్వారా అభివృద్ధికి సహకరిస్తున్నందుకు సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, వీరితోపాటు జిల్లా ఇంచార్జ్ మరియు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలు నాని(చంద్రగిరి), జంగాలపల్లి శ్రీనివాసులు(తిరుపతి), పాశం సునీల్(గుడూరు), కురుగొండల్ల రామకృష్ణ(వెంకటగిరి), గాలి భానుప్రకాష్ (నగరి), నెలవల విజయశ్రీ(సూళ్ళూరుపేట), బొజ్జల సుధీర్ రెడ్డి (శ్రీకాళహస్తి) పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 19 మార్చి 2025

# "పండుగల సమయంలో పరస్పర గౌరవం, సహనం పాటిస్తేనే నిజమైన సౌహార్ధత నిలుస్తుంది - ఎస్పి డా. తరుణ్ పహ్వా, ఐపిఎస్

## -శాంతియుత వాతావరణం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలి-డి.ఎస్.పి టి. సాయినాథ్.

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.

ఉగాది, రంజాన్ మరియు శ్రీరామ నవమి పండుగల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బుధవారం పోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఏ ఎస్పీ డా.తరుణ్ పహ్వా, ఐపీఎస్ అధ్యక్షతన ఈ శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది.లిచిత్తూరు పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు మరియు సామాజిక ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ, బుధవారం చిత్తూరు ఎస్ డి పి ఓ టి. సాయినాథ్ పోలీస్ గెస్ట్ హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఏ ఎస్పీ తో పాటుగా చిత్తూరు 1 టౌన్ సీఐ మహేశ్వర్ 2 టౌన్ సీఐ నెట్టికంటయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, హిందూ మత పెద్దలు, బీజేపీ నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.సమావేశంలో రాబోయే పండుగలు ప్రశాంత వాతావరణంలో జరగాలని అధికారులంతా సూచించారు. ఉగాది, రమదాన్ మరియు శ్రీరామ నవమి పండుగలను అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో జరుపుకోవాలని తెలిపారు. వివిధ మతాలకు చెందిన ప్రజలు సహనంతో వ్యవహరించాలని, ఏవైనా సమస్యలు తలెత్తినపుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏఎస్పి డాక్టర్ తరుణ్ పహ్వా, ఐపీఎస్ మాట్లాడుతూ, చిత్తూరు జిల్లా ఎల్లప్పుడూ శాంతి, సౌహార్ధతకు ప్రతీకగా నిలవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మకుండా ఉండాలని, వాటిని పంచుకోవడం వల్ల ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. పండుగల సమయంలో ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే లేదా సామాజిక శాంతిని భంగం కలిగించే చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.చిత్తూరు ఎస్ డి పి ఓ టి. సాయినాథ్ .మాట్లాడుతూ, ప్రజలు చట్టాలను గౌరవిస్తూ, పోలీసులకు సహకరించడం ద్వారా శాంతి భద్రతలను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఊరేగింపులు, ప్రార్థనలు నిర్వహించే సమయంలో పరస్పర అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం సిద్ధంగా ఉంటుందని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మత పెద్దలు మరియు నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉండి, పండుగలను శాంతియుతంగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సమావేశం ద్వారా పరస్పర అవగాహన పెంపొందించి, చిత్తూరు పట్టణంలో శాంతి, సౌహార్దత మరింత బలపడేలా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.






## రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం నేడు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా రెవెన్యూ అధిరి నరసింహులు ....



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ ఆవరణంలో "దివ్యాంగ శక్తి" కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అలిపిరి డిపో నుండి దివ్యాంగులు ఉచితంగా బస్సులో ప్రయాణించి కలెక్టరేట్‌కు చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో పూర్తిగా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. దివ్యాంగులతో పాటు వచ్చే సహాయకుడికి 50 శాతం రాయితీ కల్పించబడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఇతర దివ్యాంగులకు కూడా ఈ పథకం గురించి తెలియజేయాలని డీఆర్ఓ సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనంలో డీఆర్ఓ, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం జగదీష్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏఓ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి నగరంలో గీతం జూనియర్ కళాశాలకు చెందిన యశ్వంత్ అనే విద్యార్థి గల్లంతైన ఘటనపై అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు కి వినతి - ఐక్య విద్యార్థి సంఘాల నేతలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, యశ్వంత్ కనిపించకుండా ఇప్పటికే 8 రోజులు గడిచినా ఇప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అని తెలిపారు. ఒక విద్యార్థి భద్రత విషయంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం దురదృష్టకరమని, ఇది విద్యార్థుల్లో భయాందోళనలు పెంచుతోందని పేర్కొన్నారు. యశ్వంత్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, వారికి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ మరింత వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి ఆచూకీ కోసం ఇప్పటికే చేపట్టిన గాలింపు చర్యలను మరింత విస్తరించి, ప్రత్యేక బృందాలను పెంచి, అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, సమీప ప్రాంతాలు మరియు ఇతర జిల్లాల్లో కూడా అన్వేషణను ముమ్మరం చేయాలని కోరారు. ఈ వినతిపై స్పందించిన అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ., ఈ ఘటన జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు .ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉందని తెలిపారు. ఇప్పటికే పోలీసులు పలు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారని, మరిన్ని బృందాలను రంగంలోకి దించి అన్వేషణను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. యశ్వంత్ ఆచూకీ కనుగొనేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు తేజ, నేషనల్ లా స్టూడెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు సుందర రాజు, ఎన్ ఎస్ఎఫ్ నీరు గట్టు నగేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్సూర్, ఓబీసీ విద్యార్థి సంఘం రాయలసీమ ఇన్చార్జి ఉత్తరాది విజయ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కుమారు మరియు బాధిత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు .జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .....

ప్రజా భూమి ప్రతినిధి నారావారిపల్లె.



మాజీ శాసనసభ్యులు నారా రామ్మూర్తి నాయుడు . జయంతి వేడుకలను పురస్కరించుకుని, తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . నారావారిపల్లి యన్ ఆర్ యన్ పార్క్ దగ్గర రామ్మూర్తి నాయుడు . సమాధి వద్ద ఘన నివాళులు అర్పించారు. నారా రామ్మూర్తి నాయుడు . తన హయాంలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని,కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన గొప్ప నాయకుడని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రామ్మూర్తి నాయుడు . అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

## ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన.



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో నేడు రేణిగుంట మండలం మామండూరు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ప్రధాన కార్యదర్శి డాక్టర్. వెంకటరత్నం మరియు నాగరాజు వారి ఆదేశాల ప్రకారం రాస్ మహిళా పొదుపు సంఘాల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు .



రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్యాధికారి డా. అనూష వారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. మొత్తం 57 పశువులకు గాను 32 దూడలకు పిడుదులు, గోమార్లు, బొటాక్స్ మందులను స్ప్రే చేయడం జరిగింది. అలాగే 17 పశువులకు సాధారణ చికిత్సలు మరియు 8 గర్భకోశ చికిత్సలు అందించారు. ఈ వైద్య శిబిరం 21 కుటుంబాలకు ఉపయోగపడింది. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు సమ్మర్ లో వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అనారోగ్య పశువులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి, అన్బులగన్ ,రామానుజులు, శంకరయ్య, స్వాతి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## -అక్రమ ప్రచారాన్ని అడ్డుకున్న ఐక్య విద్యార్థి సంఘాలు -కరపత్రాలు దగ్ధం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా ప్రచారాలు సాగిస్తున్న గ్లోబల్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా ప్రచారం నిర్వహిస్తున్న గ్లోబల్ జూనియర్ కళాశాల చర్యలను విద్యార్థి సంఘాలు అడ్డుకున్నాయి. ఇందులో భాగంగా సంబంధిత కళాశాల కరపత్రాలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ, నిబంధనలను పూర్తిగా విస్మరించి, అనుమతులు లేకుండా అక్రమ ప్రచారాలు నిర్వహిస్తున్న గ్లోబల్ జూనియర్ కళాశాలతో పాటు మరికొన్ని ప్రైవేటు యాజమాన్యాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య అనే పవిత్ర రంగాన్ని వ్యాపారంగా మార్చుకుని, తప్పుడు ప్రచారాలతో విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్లోబల్ జూనియర్ కళాశాల యాజమాన్యం అనుమతి లేని ప్రకటనలు, తప్పుదారి పట్టించే ర్యాంకులు, ఫలితాలపై అసత్య సమాచారం ప్రచారం చేస్తూ, విద్యార్థులను ఆకర్షించడానికి ప్రయత్నించడం శోచనీయమన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నియమ, నిబంధనలను పాటించకుండా ఇలా అక్రమ ప్రచారాలు చేయడం విద్యా వ్యవస్థను దెబ్బతీసే చర్యలకు పాల్పడడం వల్ల నిజాయితీగా పనిచేస్తున్న ఇతర విద్యాసంస్థలకు కూడా అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ అంశంపై ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకులను కళాశాల యాజమాన్యం అవమానించడం మరింత బాధాకరమని వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కులను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకుల పట్ల సంబంధిత యాజమాన్యం బెదిరింపులకు దిగడం సహించరాని విషయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే ఈ విధమైన అక్రమాలు వెంటనే ఆపివేయాలని కోరారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై సుమోటోగా స్పందించి గ్లోబల్ జూనియర్ కళాశాలపై సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాల ద్వారా అడ్మిషన్లు తీసుకుంటున్నట్లయితే, ఆ అడ్మిషన్లను కూడా రద్దు చేయాలన్నారు. అలాగే ఎటువంటి అనుమతులు లేకుండా ప్రకటనలు చేస్తే భారీ జరిమానాలు విధించాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా ఇలాంటి తప్పుడు ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని, నిజమైన సమాచారం తెలుసుకుని మాత్రమే అడ్మిషన్లు తీసుకోవాలని, విద్యార్థి సంఘాలు ఎప్పటికీ విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాయని చెప్పారు. గ్లోబల్ జూనియర్ కళాశాల యాజమాన్యం తన తీరును మార్చుకోకపోతే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఇద్రీస్, మహేష్, చంద్ర, నాగరాజు, దినేష్, అమర్నాథ్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఈటిపాకం గ్రామం వద్ద గుర్తు తెలియని యువకుడు మృతి....



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పెద్దఈటిపాకం గ్రామానికి సమీపంలో ద్విచక్ర వాహనంతో పాటు యువకుడు ఒకరు మృతి చెందారు.బుధవారం కొందరు గ్రామస్తులు దీన్ని గుర్తించారు. మృతి చెందిన యువకుడు వయసు దాదాపు 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉంటుందని చెప్తున్నారు. పెద్దఈటిపాకం వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కనే ఉన్న చింత చెట్టుకు ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో వాహనంతో పాటు యువకుడు అక్కడే ఉన్న గుంతలో కింద పడి మృతి చెందినట్లు తెలుస్తోంది.రెండు రోజుల క్రితమే ఈ ప్రమాద సంఘటన జరిగినట్టు గ్రామస్తులు పేర్కొంటున్నారు.దీనిపై శ్రీసిటీ పోలీసులు స్పందించి మృతి చెందిన యువకుడు చిరునామా, ఎక్కడ పని చేస్తున్నారు వంటి విషయాలపై దర్యాప్తు చేయాల్సి ఉంది.

## అయ్యప్ప స్వామికి అభిషేకం విశేష పూజలు

### ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



హరిహర సుతుడు అన్నదాన ప్రభువు అయ్యప్ప స్వామికి ప్రతి బుధవారం అభిషేకాలు విశేష పూజలు నిర్వహించబడునని అయ్యప్ప భక్తులు హాజరుకావాలని గురుస్వామి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. అయ్యప్ప స్వామికి ప్రీతిపాత్ర మైన బుధవారం కోర్టు సమాధి వద్ద గల అయ్యప్ప ఆలయం నందు పంచామృతాభిషేకం,విశేష పూజ ల అనంతరం స్వామివారు ప్రత్యేక దర్శనమిచ్చు నని అదేవిధంగా సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు అల్పాహార విందు ఏర్పాటు చేయబడుతున్నాయని కావున భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అయ్యప్ప స్వామి అనుగ్రహానికి పాత్రులు కాగలరని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



రామచంద్రపురం మండలం కొత్త వేపకుప్పం పంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద పశుసంవర్ధక శాఖ ద్వారా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని రైతుల అభివృద్ధికి త్వరలో మినీ గో కులాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మినరల్ మిక్చర్, మల్టీ విటమిన్ సిరప్, పంపిణీ చేయడం జరిగింది. వేయదూడల ప్రదర్శనలు మొదటి బహుమతి రేవతి, రెండవ బహుమతి పాపిరెడ్డి, మూడవ బహుమతి సుబ్రహ్మణ్యం రెడ్డి కీ పాల క్యారియర్లు మినరల్ మిక్చారు మల్టీ విటమిన్ సిరపులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆవుల ప్రసాద్, వెటర్నరీ డాక్టర్లు భువనేశ్వరి, జయ కృష్ణ,కిరణ్, టిడిపి నాయకులు చిన్న స్వామి రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, పంతల వెంకటేష్ రాయల్, జోహార్, తదితరులు పాల్గొన్నారు

## తెలుగు ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ప్రధాన పండుగగా ఉగాది ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలతో, ఘనోత్సవాలుగా జరుపుకోవాలని కోరారు. ఉగాది చైత్ర మాస శుద్ధ పాడ్యమి నాడు వస్తుంది. ఈ రోజున పంచాంగ శ్రవణం చేయడం, షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని భుజించడం ప్రత్యేక సంప్రదాయం. ఇంటి మహిళలు పచ్చడిని తయారు చేసి దేవునికి సమర్పిస్తారు, కుటుంబ సభ్యులు స్నానం చేసి కొత్త బట్టలు ధరించి పచ్చడి సేవించిన తర్వాత అల్పాహారం తీసుకుంటారు. షడ్రుచులు జీవితం లోని సుఖ-దుఃఖాల మిశ్రమాన్ని సూచిస్తాయి. ఉగాది పండుగ సందర్భంగా గ్రామాల్లో జాతరలు, సాంప్రదాయ వేడుకలు ఘనంగా, ఉల్లాసంగా జరుగుతాయని ఆయన తెలిపారు. పట్టణాల కంటే పల్లెల్లో సందడి ఎక్కువగా ఉంటుందని, పల్లెలే దేశానికి "పట్టుసీమలు" అని ఆయన అభిప్రాయపడ్డారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### తెలిపిన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



తెలుగువారి తొలి పండుగ ఉగాది పండుగని, ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షు డు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ పరాభవ నామ సంవత్సరం ప్రతి ఇంట సకల సౌభాగ్యాలు చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉగాది అందరి జీవితాలలో సరికొత్త ఆశలను చిగురింపజేయాలని ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఉగాది పచ్చడితో చేదు బాధలన్నీ తగ్గి, సంతోషమనే తీపి పెరగాలని ఆశిస్తున్నట్లు రాష్ట్ర ప్రజలకు ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## బాలల సంక్షేమమే లక్ష్యంగా సేవలందించండి

### -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

బాలల సంక్షేమమే లక్ష్యంగా బాలసదనాల నిర్వాహకులు సేవలందించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. జిల్లాలోని మూడు ప్రభుత్వ హోమ్ లు, ఎనిమిది స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనాల నిర్వాహకులకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆనంద్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. ఐసీడీఎస్ పీడీ ఎం.శ్రీదేవి, ఐసీపీఎస్ డీసీపీఓ మంజునాథ్ తో కలసి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుడ్డప్ప నగర్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న బాలసదనం(చిల్డ్రన్ హోం) సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసాకు కలెక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం ప్రతి బాలసదనంలో కనీస ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. పిల్లలకు సంబంధించిన ఏ విధమైన సమాచారం అయినా ఐసీడీఎస్ పీడీ, డీసీపీఓకు తక్షణం తెలపాలని సూచించారు. బాలసదనంలోని పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు తలెత్తకుండా చూడటం నిర్వాహకుల ప్రధాన బాధ్యతగా కలెక్టర్ స్పష్టం చేశారు. రీజనల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ప్రొఫెషన్ వెంకట ప్రసాద్, బాలల సంక్షేమ శాఖ డీపీఓ ఖలీల్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మీ చరవాణి పోయిందా..! ఐతే దిగులెందుకు అన్నమయ్య జిల్లా పోలీసులు ఉండగా..!!

## అన్నమయ్య జిల్లా లో రికార్డు స్థాయిలో రూ. 1.54 కోట్ల విలువైన 716 సెల్ ఫోన్లు రికవరీ.

## బాధితుల ముఖాల్లో చిరు నవ్వులు పూయించిన డీఐజీ కోయ ప్రవీణ్ , ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి



సెల్ ఫోన్ పోయిందంటే ఇక రాదు" అనే పాత నమ్మకాన్ని చెరిపేస్తూ, అన్నమయ్య జిల్లా పోలీసులు మరోసారి తమ అత్యాధునిక సాంకేతిక సత్తాను చాటారు. ఒకే విడతలో 716 సెల్ ఫోన్లను (విలువ రూ. 1,54,36,000/-) రికవరీ చేశారు బుధవారం మదనపల్లిలో జరిగిన 9వ విడత ' సెల్ ఫోన్ల రికవరీ మేళా' లో బాధితులకు కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ , జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి బాధితులకు వారి ఫోన్లను అందజేశారు.డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజల నమ్మకమే మాకు అసలైన విజయమని డీఐజీ కోయ ప్రవీణ్ సామాన్యుడికి ఫోన్ అనేది కేవలం వస్తువు కాదు, అది ఎన్నో జ్ఞాపకాల భాండాగారం అన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ వంటి సుదూర ప్రాంతాల నుండి కూడా ఫోన్లను రికవరీ చేసి తీసుకురావడం మా పోలీస్ బృందం అంకితభావానికి నిదర్శనం అన్నారు. ఇప్పటి వరకు అన్నమయ్య జిల్లాలో 2,953 ఫోన్లను (విలువ రూ. 6.20 కోట్లు) రికవరీ చేసి ప్రజలకు అప్పగించి రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా పోలీస్ రికార్డు సాధించారన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ సీఐ మహమ్మద్ అలీ, వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు రానక్కర్లేదు.. ఒక్క వాట్సాప్ చాలన్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గంటల తరబడి స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా మా 8688830012 వాట్సాప్ నంబర్‌కు కేవలం 'హాయ్ ' అని మెసేజ్ పంపితే మీ ఫోన్‌ను మేమే వెతికిస్తామని చెప్పారు. ఈ సేవలకు ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దు, ఇది పూర్తిగా ఉచితమని ఆయన తెలిపారు. ఫోన్ పోతే వెంటనే వాట్సాప్ ద్వారా: 8688830012 కు మెసేజ్ పంపి వివరాలు నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్ లో మీ ఫోన్‌ను వెంటనే బ్లాక్ చేయలని చూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి , రాయచోటి, ఏఆర్ డిఎస్పీలు ఎం. కృష్ణమోహన్ , డి.ఏడుకొండల రెడ్డి , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగాది కానుకగా "దివ్యాంగ శక్తి" దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభంచిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

## కూటమి ప్రభుత్వం సంక్షేమ దిశగా మరో ముందడుగు "దివ్యాంగ శక్తి" ప్రారంభం



మదనపల్లి ప్రజాభూమి ప్రతినిధి, మార్చి 18, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగానే ఉగాది కానుకగా 'దివ్యాంగశక్తి' పేరుతో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టింది. మదనపల్లి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం "దివ్యాంగ శక్తి" (దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం) కార్యక్రమాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష తదితరులు. మదనపల్లి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బుధవారం "దివ్యాంగ శక్తి" (దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం) కార్యక్రమాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష పచ్చజెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి,ఆ బస్సు పాసులను, జీరో బస్సు టికెట్లను స్వయంగా దివ్యాంగులకు అందజేశారు. దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ వారితో సెల్ఫీ దిగారు. అనంతరం వారి సమస్యలను, వారి అభిప్రాయాలను తెలుసుకొని సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ రోజు నుండిదివ్యంగ శక్తి అమలు లోనికి రావడం ద్వారా 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ పథకం వర్తించనుంది. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్. మెట్రో ఎక్స్ ప్రెస్, ఆర్డినరీ, సిటీ బస్సుల్లో దివ్యాంగులు ఇకపై ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఇప్పటికే మహిళలకు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు దివ్యాంగులకు అవకాశం ఇవ్వడంతో సంతోషదాయకమని ఈ పథకం ద్వారా జిల్లాలో సదరం ద్వారా 40 శాతం కంటే ఎక్కువ వికలత్వం ఉన్న వారు 42,560 మంది దివ్యాంగులు ఉన్నారు. వీరంతా కూడా ఆర్టీసీలో దివ్యాంగశక్తి పథకం కింద ప్రయాణించవచ్చు.. ప్రభుత్వ సదుపా యాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష మాట్లాడుతూ..ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వికలాంగులకు పెన్షన్లు అందిస్తున్నామని, అదేవిధంగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మరో ముఖ్య నిర్ణయం తీసుకొని "దివ్యాంగ శక్తి" పథకం దివ్యాంగుల జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కీలక కార్యక్రమమని వారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. వికలాంగులు ఎక్కడికైనా నిరభ్యంతరంగా ప్రయాణించేందుకు ఫ్రీ బస్ పాస్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇది దేశంలోనే అరుదైన విషయమని ఇతర రాష్ట్రాల్లో కనిపించని ప్రత్యేక పథకమని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, ముఖ్యంగా ఫిజికల్‌గా ఛాలెంజ్ ఉన్న వ్యక్తులకు భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడం తమ బాధ్యతగా ఈ ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు. వికలాంగులు ఎలాంటి భయం లేకుండా సమాజంలో స్వేచ్ఛగా జీవించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని స్పష్టం చేశారు.ఈ పథకం ద్వారా వికలాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు, వారి రోజువారీ అవసరాల కోసం ప్రయాణం సులభతరం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రెండవ డిపో మేనేజర్ అమరనాథ్, వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మౌలాలి, టిడిపి నాయకులు నవీన్ చౌదరి,బాలు స్వామి,బొమ్మిశెట్టి పురుషోత్తం,జంగాల వెంకటరమణ,కమలామ్రి కృష్ణ,ముసలికుంట నాగయ్య,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బోనాసి జాన్ బాబు,చల్లా నరసింహులు,బాబు నాయుడు,జీవి నాయుడు,రాధమ్మ,పులి మహాలక్ష్మీ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# భాకరాపేటలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ



ప్రజాభూమి, సిద్దవటం: స్థానిక గ్రామ సచివాలయంలో సర్పంచ్ తుర్ర చిన్నక్క అధ్యక్షతన ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ నరసింహులు మాట్లాడుతూ, 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల పరిశీలనలో భాగంగా ఈ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూలీల నమోదు, పని దినాలు, చెల్లింపుల రికార్డులను తనిఖీ చేస్తామన్నారు. కూలీలు పని ప్రదేశంలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. సర్పంచ్ చిన్నక్క మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పని దినాల పెంపును పరిశీలిస్తోందని, ప్రతి కూలీకి పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్పీ మహేష్, పంచాయతీ సెక్రటరీ సుధీర్, టెక్నికల్ అసిస్టెంట్ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య మరియు కూలీలు పాల్గొన్నారు.

# హెచ్ పివి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలి

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉచిత హెచ్ పివి వ్యాక్సిన్ ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పిహెచ్సి వైద్యులు డా.శాంతి సుశేన్, డా.పృధ్వీకుమార్ రెడ్డి ల పర్యవేక్షణలో 14-15 ఏళ్ల మధ్య బాలికలకు హెచ్ పివి వ్యాక్సినేషన్ చేశారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ హెచ్ పివి వ్యాక్సిన్ కిషోర బాలికలకు వరం లాంటిదని, వీటిని సద్వినియోగ పరుచుకుని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు రక్షణ అని అన్నారు. ఈ వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తో పాటు ఇతరత్రా క్యాన్సర్ లను నివారించే అత్యంత ప్రభావవంతమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిహెచ్ఓలు వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రంగనాథ స్వామి దేవస్థాన ముఖద్వార తలుపులకు పాలిష్ పనులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని అతి పురాతనమైన దేవస్థానం రంగనాథ స్వామి దేవస్థానం ముఖ ద్వారానికి పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు టేకు తలుపులు చేయించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని వాటికి గత మూడు రోజుల నుండి పాలిష్ పనులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ పట్టణ అధ్యక్షు డు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2018లో 4 లక్షల 30 వేల రూపాయలు వ్యయంతో తలుపులు చేయించడం జరిగిందన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని వాటికి సొంత నిధులతో పాలిష్ పన్నులు చేయించడం జరుగు తుందన్నారు. పాలిష్ పనులకు దాదాపు 50 వేల రూపాయలు ఖర్చవుతున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఘనంగా ఉగాది -రంజాన్ ముందస్తు వేడుకలు

## - పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఉగాది--రంజాన్ పండుగల ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించామని పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రదర్శనతో ప్రారంభించి, విద్యార్థులకు పండుగల ప్రాముఖ్య తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ ఆధ్యాత్మికతను వివరించగా, ఉగాది సందర్భంగా తెలుగు సంవత్సరాది విశిష్ట తను, ఉగాది పచ్చడి ప్రాధాన్యాన్ని తెలియజే శారు. జీవితం లోని వివిధ అనుభవాలకు ఉగాది పచ్చడి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యంగా, ఆనందంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతి, నైతిక విలువలను అలవరచుకోవాలని సూచించారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. అన్ని మతాలను గౌరవించడం, సాంస్కృతిక సమైక్యతను కాపాడుకోవడం అవసరమని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

తెలుగువారి తొలి పండుగ ఉగాది అని సరికొత్త ఆశలకు ఆశయాలకు ప్రతీక చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పండుగతో వసంత ఋతువు ప్రారంభమవుతుంది, చెట్లు చిగురించి, ప్రకృతి అందాలను సంతరించుకుంటుందని, ఉగాది పండుగ పరాభవ నామ సంవత్సర ప్రతి ఇంట సకల శుభాలు చేకూరాలని ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజలకు ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది మీ జీవితంలో సరికొత్త ఆశలను చిగురిం పజేయాలని,ఆనందమయంగా ఉండాలని, పరా భవ నామ సంవత్సరం మీ కుటుంబంలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని, ఉగాది పచ్చడిలో బాధలనే చేదు తగ్గి, సంతోషమనే తీపి పెరగాలని ఆశిస్తూ జిల్లా నియోజకవర్గ, ప్రజలకు , వైకాపా నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ప్రజా ప్రతినిధు లకు అధికారులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగులకు ఉగాది కానుక

## రెడ్డప్పగారి ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



ప్రజా భూమి, కడప సిటీ:

దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వంచారిత్రాత్మక ముందడుగు వేసింది. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఉగాది కానుకగా ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చింది అని ఎమ్మెల్యేమాధవి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కడప ఆర్టీసీ బస్టాం డ్‌లో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి పాల్గొని జెండా ఊపి దివ్యాంగ శక్తి పథకం బస్సుల నుప్రారంభించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాల్లో సమానంగా ప్రోత్సహించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్ అన్నారు.ఈ ఉచిత ప్రయా ణ సౌకర్యం వారి ఆర్థిక స్వత శ్రీత్రతకు,సామాజిక ఎదుగుద లకు పెద్ద తోడ్పాటు ఇస్తుంది, ప్రతిదివ్యాంగుడు ఆత్మవిశ్వాసంతో, గౌరవంగా జీవించేలా చేయడమే చంద్రబాబు నాయ డు సంకల్పం అని స్పష్టం చేశా రు.ఈ అద్భుతమైన అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్విని యోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జేసీ,ఆర్టీసీ అధికా రులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



ప్రజాభూమి, సిద్దవటం: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందుబాటులో ఉన్నాయని వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ విజయరాజు తెలిపారు. గాలికుంటు సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం రావడం, నాలుకపై పుండ్లు పడటం మరియు పాల దిగుబడి తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. మార్చి 16 నుండి ఏప్రిల్ 17 వరకు ఈ టీకాల కార్యక్రమం కొనసాగుతుంది. మాచుపల్లి, జ్యోతి, వంతాటిపల్లి, ఎస్. రాజంపేట, పి. కొత్తపల్లె, లింగంపల్లి, దేగనవారిపల్లె తదితర గ్రామాల్లోని పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఆయన సూచించారు.

# ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి



ప్రజాభూమి, సిద్దవటం: పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా మండల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పి. కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి సూచించారు. బుధవారం ఉక్కాయపల్లె గ్రామంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.వడదెబ్బ తగలకుండా కొబ్బరి బోండాలు, శీతల పానీయాలు, నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. 60 ఏళ్లు పైబడిన వారు, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు ఎండల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా గొడుగు వాడాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## -స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు



ప్రజాభూమి, సిద్ధవటం: రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు, బుధవారం సిద్ధవటం మండలం మాధవరం-1 మరియు ఎస్.కే.ఆర్ నగర్‌లో "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న 'అన్నదాత సుఖీభవ' నిధులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్న ఆయన, ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల వివరాలను ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందనే విషయాన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెగడ హరి ప్రసాద్, మావిళ్ళ మురళి, కరమళ్ళ భాషా, సుబ్బరామయ్య, జానపాటి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

## - నేడు శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామివారి గ్రామోత్సవం

## - ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సుభాష్



ప్రజాభూమి, వేంపల్లె

ఉగాది పండుగను పురస్కరించుకుని స్థానిక మెయిన్ బజార్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో నేడు గురువారం సాయంత్రం 4 గంటలకు ఉగాది ఆస్థానం నిర్వహించనున్నట్లు శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.సుభాష్, ఆలయ పాలకమండలి చైర్మన్ పి.వి.రమణ లు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి విశేష ఆరాధనలు నిర్వహించబడతాయి. అనంతరం సాయంత్రం 6 గంటల వరకు పంచాంగ శ్రవణం నిర్వహించబడుతుంది. అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామివారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా అధికారులు కోరారు. రోడ్ మరమ్మత్తుల కారణంగా అడ్డరోడ్ నుంచి బస్టాండ్ వరకు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆ మార్గంలో గ్రామోత్సవాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. యథావిధిగా గ్రామోత్సవం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నుంచి ప్రారంభమై బీడాలమిట్ట, పాత స్టేట్ బ్యాంక్, అమ్మవారి శాల, కాపు వీధి, పాత పేట మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. భక్తులు ఈ మార్పులను గమనించి సహకరించవలసిందిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. సుభాష్, చైర్మన్ పి.వి. రమణ లు విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగుల సాధికారతకు సరికొత్త శక్తి

## ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసేలా దివ్యాంగ శక్తి పథకం

**- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా ప్రయాణం**

**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి,ప్రతినిధి, విజయవాడ:

అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా ముందడుగు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సాధికారతకు కొత్త శక్తినిచ్చేందుకు దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ప్రగతి దిశగా పయనించేందుకు ఈ పథకం దోహదం చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి.. ఉప ముఖ్యమంత్రి, .. మంత్రివర్యులు నారా లోకేష్‌తో కలిసి మంగళగిరిలో ప్రారంభించిన అనంతరం విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ - సిటీ టెర్మినల్ ఒకటో నంబరు ప్లాట్‌ఫాం వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. దివ్యాంగ శక్తి పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. దివ్యాంగులతో కలిసి బస్సులో కొంత దూరం ప్రయాణించారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని వారికి వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గతంలో ఉన్న నిబంధనలను తొలగించి దివ్యాంగ శక్తి ద్వారా 21 కేటగిరీల్లో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత్వం ఉన్నవారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతోంద న్నారు. ముఖ్యమంత్రి పథకాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లాలోనూ అన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమాలు జరిగాయన్నారు. సమాజం అభివృద్ధి పథంలో పయనించాలంటే అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చేయూతనివ్వాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి కూడా ఈ పథకం చేయూతనిస్తుందని వివరించారు.

ఉచిత బస్సు ప్రయాణం దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు వారిని సమాజంలో మరింత చురుకుగా భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ టి.సాయిచరణ్ తేజ, బస్టాండ్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సీహెచ్ సూర్య పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గడపగడపకు 'రైతన్న మీ కోసం'

## అన్నదాతను రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మచిలీపట్నం రూరల్ (ప్రజాభూమి)

కృష్ణా జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం, కానూరు పంచాయతీ పరిధిలోని జీ. కానూరు గ్రామంలో బుధవారం "రైతన్న మీ కోసం" డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు.అన్నదాత సుఖీభవతో రైతుల్లో హర్షంఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. "అన్నదాత సుఖీభవ" నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడంతో ప్రతి రైతు కుటుంబం నేడు సంతోషంగా ఉందన్నారు. రైతులను రాజుగా చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు.సాగు పద్ధతులపై అవగాహన – ప్రకృతి వ్యవసాయంకేవలం పథకాలే కాకుండా, సాగులో ఆధునిక మరియు ప్రకృతి పద్ధతులను పాటించాలని ఆయన రైతులకు సూచించారు. రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని కోరారు.బీజామృతం & విత్తన గుళికలు, బీజ అమృతం తయారీ విధానం మరియు విత్తన గుళికల వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు స్వయంగా వివరించారు.శాస్త్రీయ పద్ధతులు పాటించి సాగు ఖర్చు తగ్గించుకుంటూ, ఆదాయం పెంచుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ 5 ప్రధానాంశాల ప్రచారం ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఐదు కీలక అంశాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో రైతుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్, వీఆర్వో సుబ్బయ్య దాస్, కోపరేటివ్ బ్యాంక్ సెక్రటరీ అడపా శ్రీనివాసరావుతో పాటు ప్రముఖ నాయకులు గోపు వెంకటరమణ, గణపబత్తుల చోడమనిరావు, గణపబతుల తాతయ్య, దివి రంగబాబు, పుప్పాల నాగేశ్వరావు, చిటికినేటి పాండురంగారావు, మరుబోయిన వెంకటాచలం పాల్గొన్నారు. వీరితో పాటు స్వర్ణ గ్రామ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమం కానూరు రైతాంగంలో కొత్త భరోసాను నింపింది.

# పరాభవ నామ మానవత ఉగాది పురస్కారాల ప్రధానం

## మానవతా స్వచ్ఛంద సంస్థ, సన్ స్టార్ల ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు



మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

పరాభవ నామ ఉగాది సంద ర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు బుధవారం సన్ స్టార్ స్కూల్ వేదికగా ఉగా ది పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సన్మాన గ్రహీతలుగామచిలీపట్నం డీఎస్పీ కోడూరి ధర్మేంద్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డెరెక్టర్పి.వి.ఫణి కుమార్ గొర్రెపాటి గోపీచంద్ ,మానవత విద్యానిధి జిల్లా కన్వీనర్ పి. శ్రీ రామ్ ,విశ్రాంత హిందూ కళాశాల అధ్యాపకులు దిట్టకవి.వెంకటేశ్వర రావు,అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రెడ్రౌతు శ్యామ సుందర రావు ,వ్యాయామ ఉపాధ్యాయురాలు వేమూరి వాణి, బాలాజీ విద్యాలయం కరస్పాండెంట్కొమరగిరి చంద్ర శేఖర్ ,ప్రముఖ వైద్యురాలు పొన్నం తేజస్విఅంతర్జాతీయ అథ్లెటిక్స్ విన్నర్ బండి వింధ్య రేఖ వాఙ్మయి వ్యవస్థాపకులు సిరికవి డా.చింతలపాటి మురళి కృష్ణ గారు,ద్విశతాధిక అవార్డుల గ్రహీత డా.పన్యారం సాంబ శివరావుప్రముఖ సంగీత విద్యాంసురాలు కాళీపట్నపు ఉమప్రముఖ కవయిత్రి ఓలేటి ఉమా సరస్వతి,భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు కారుమూరి రాజేంద్ర ప్రసాద్ బాడీ బిల్డర్ బీరం ప్రశాంత్ విచ్చేశారు.సభను ఉద్దేశించి ప్రముఖులు ఉగాది పండుగ ప్రాముఖ్యతను మరియు పిల్లలకు నిత్య జీవితం లో ఉపయోగపడే విషయాలపై ప్రసంగిం చారు. మానవత కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, మానవత ఉపాధ్యక్షులు స్టార్ డైరెక్టర్ బొమ్మిడి స్వామి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జి .కిషోర్ స్టార కాలేజీ ప్రిన్సిపల్ ఎం. ఎల్. ఆదిత్య, పాల్గొన్నారు.

# శ్రీ పరాభవనామ సంవత్సరంలో వైభవంగా ఉండాలి

**– జిల్లా ప్రజలకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఉగాది శుభాకాంక్షలు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అజ్ఞానం, అహంకారం, బలహీనతలను జయించి ఉన్నత స్థితికి ఎదిగేందుకు ప్రతీక అయిన శ్రీ పరాభవనామ సంవత్సరం జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త విజయాల వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజల సంస్కృతిలో ఉగాది పండుగకు విశిష్ట స్థానం ఉందని, ఇది కేవలం కొత్త సంవత్సర ఆరంభం మాత్రమే కాకుండా ఆలోచనలు, ఆశయాలను పునర్నిర్మించుకునే ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు.

ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని, కష్టాలను కూడా సానుకూల దృక్పథంతో స్వీకరించి ముందుకు సాగితేనే నిజమైన విజయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతికూల ఆలోచనలను దూరం చేసి సానుకూల దృక్పథంతో జీవించాలని, అహంకారాన్ని విడిచి వినయంతో ముందుకు సాగితే సమాజం అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ ఉగాది ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఎన్‌టీఆర్ జిల్లా విద్య, వ్యవసాయం, వాణిజ్యం పారిశ్రామిక, పర్యాటకం తదితర రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



# సీఆర్‌డీఏ అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ

**- రాజధాని పనుల్లో మైన్స్ శాఖ భాగస్వామ్యం కీలకం**

**- తాజాగా ఆరు క్వారీ లీజులకు జిల్లాస్థాయి కమిటీ ఆమోదం**

**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

నవ్య రాజధాని అమరావతి పనులకు సంబంధించి సీఆర్‌డీఏ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికతో జిల్లా మైన్స్ శాఖ లీజుల సత్వర అనుమతులపై దృష్టిసారిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ప్రత్యేక కమిటీ సమావేశం జరిగింది. మైన్స్‌తో పాటు రెవెన్యూ, అటవీ, సీఆర్‌డీఏ, పర్యావరణం తదితర విభాగాల అధికారులు హాజరైన ఈ సమావేశంలో రాజధాని పనులకు సంబంధించి సీఆర్‌డీఏ అవసరాలు, జిల్లా సమన్వయ శాఖల భాగస్వామ్యం, ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నిర్మాణ పనులకు అవసరమైన గ్రావెల్, ఇతర మెటీరియల్ సరఫరాలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని.. ఇప్పటికే దాదాపు 11 లక్షల టన్నుల గ్రావెల్‌కు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. మరో ఆరు క్వారీ లీజులకు సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. వీటిలో అయిదు ప్రాంతాలకు తాత్కాలిక అనుమతులిచ్చినట్లు తెలిపారు. లీజు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు మైన్స్ శాఖ.. రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో కూడిన బృందాలు ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. కీలకమైన నిరభ్యంతర పత్రాల (ఎన్‌వోసీ) జారీకి రెవెన్యూ, అటవీ, పీసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి కీలకమైన ప్రాజెక్టు కావడంతో, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేందుకు వీలుగా ఎప్పటికప్పుడు సమన్వయ శాఖల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పర్యావరణ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ అభివృద్ధి పనులు ముందుకు సాగేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ అంశాన్ని జిల్లాస్థాయిలో అత్యంత ముఖ్యమైన కార్యాచరణగా పరిగణించి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు.సమావేశంలో మైన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాస్ కుమార్, సీఆర్‌డీఏ ఇంజనీరింగ్ అధికారి బి.శ్రీనివాసరావు, పీసీబీ ఈఈ శ్రీనివాసరావు, డీఎఫ్‌వో జి.సతీష్, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసమే విజయానికి పునాది

## సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కీర్తి చేకూరి




ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం /పెరవలి

పెరవలి మండలం ఖండవల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా కలెక్టర్ కీర్తి చేకూరి విద్యార్థులతో మమేకమై, వారి పఠన శక్తి, అభ్యాస విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించి స్నేహపూర్వకంగా మాటామంతీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విద్యార్థులు ఎక్కడి నుంచి వచ్చారు, వారి కుటుంబ నేపథ్యం ఏమిటి అనే అంశాలను తెలుసుకొని వారిలో ధైర్యం నింపేలా ప్రోత్సహించారు.వసతి గృహాల్లో బోధన విధానాలు, ఆహార నాణ్యత, రోజువారీ మెను అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా విచారించారు. భోజనం రుచికరంగా అందుతున్నదా, మెను ప్రకారం వడ్డిస్తున్నారా, ఏమైనా మార్పులు అవసరమా అని విద్యార్థులను కలెక్టర్ కీర్తి చేకూరి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలో మరింత మెరుగుదల కోసం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. వార్డెన్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిరభ్యంతరంగా తెలియజేయాలని విద్యార్థులకి సూచించారు.వసతి గృహాల్లో దోమతెరలు అందుబాటులో ఉన్నాయా, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా వంటి మౌలిక సదుపాయాలపై కూడా కలెక్టర్ కీర్తి చేకూరి ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో మాట్లాడి, వారికి ఆసక్తి గల సబ్జెక్టులు, వెనుకబడిన సబ్జెక్టుల గురించి ఆరా తీశారు. వెనుకబడటానికి గల కారణాలు ఏమిటి, అర్థం కాకపోవడం వల్లనా లేదా ఆసక్తి లేకపోవడం వల్లనా అని ప్రశ్నించారు. ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, కేవలం బట్టీ పట్టడం వల్ల ప్రయోజనం ఉండదని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని ఆ దిశగా కృషి చేయాలని ప్రేరణ ఇచ్చారు. హిందీ చదవగలవా, రాయగలవా అని ఒక విద్యార్థిని అడిగి తెలుసుకుని, సబ్జెక్టుల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు బేసిక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్వయంగా ఒక లెక్క ఇచ్చి సమాధానం అతనితో దగ్గరుండి కలెక్టర్ సాల్వ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం డివిజన్లో తెలుగు ఉపాధ్యాయులకు ఉగాది సన్మానాలు

ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స) మచిలీపట్నం డివిజన్ తరపున...పట్టణంలో ఉన్నటు వంటి ప్రైవేట్ స్కూల్స్ లో ఉన్న 40 మంది తెలుగు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఘనమైనటువంటి సత్కా ర ము చేయడమైనది. ఈ కార్యక్ర మంలో పట్టణంలో ప్రముఖులైనటువంటి ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ అయిన పెద్ది రాజు మరియు ప్రముఖ న్యాయవాది సంఘసంస్కర్త, సేవా తత్పరులు లంకిశెట్టి బాలాజీ , ప్రముఖ హో మి యో వైద్యులు నేతి ప్రభాకర్ మరియు ప్రముఖ తెలుగు పండితులు రాజేంద్ర ప్రసాద్ ఆంధ్రప్ర దేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ బందరు డివిజన్ సభ్యులందరూ ఘనంగా సత్కరించుకోవడం జరిగింది.ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల రాబోయే తరానికి తెలుగు పట్ల ఆసక్తి కలుగుతుందని కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తెలియజేసినారు.ఈ కార్యక్ర మంలో ఏపీ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ కొమరగిరి చంద్రశేఖర్ గారు కౌన్సిల్ సభ్యు లు సిహెచ్ఎస్ఎన్ రాజుగారు వి. సుందర రామయ్య గారు జిల్లా అధ్యక్షులుజాన్ గారు అసోసియేషన్ సీనియర్ సభ్యులువి నాగప్రవీణ్ గారుకుమార్ బాబు గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అప్స డివిజన్ అధ్యక్షులు మట్టా నరసయ్య గారు కార్యదర్శి కవిత గారు నవీన్ గారుఅయ్యప్ప స్వామి గార్ల ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమం బ్రిగేడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో జరిగింది.

# ఉత్కృష్ట సేవా పథకం అందుకున్న ఐపీఎస్ అధికారి జి. విజయ్ కుమార్‌కు అభినందనలు



ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం

హోం శాఖ ప్రత్యేక కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఐపీఎస్ అధికారి జి. విజయ్ కుమార్ ఉత్కృష్ట సేవా పథ కం అందుకో వడం పట్ల వివిధ వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.గతంలో కృష్ణా జిల్లా ఎస్పీగా పనిచేసిన సమ యంలో ఆయన క్లిష్టమైన కేసులను చాకచ క్యంగా పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జిల్లా ప్రజలతో పాటు అధికారుల విశ్వా సాన్ని సంపాదించడంలో ఆయన కీలక పాత్ర పోషిం చారు. ప్రజలతో, మీడియా ప్రతినిధులతో సత్సంబంధాలు కొనసా గిస్తూ క్రైమ్ రేట్ తగ్గించడంలో విశేష కృషి చేశారు. అదేవిధంగా సిబ్బంది యోగక్షేమాలను పరిగణలోకి తీసుకుం టూ సమర్థవంతమైన నాయక త్వాన్ని ప్రదర్శించారు.భవిష్యత్తులో జి. విజయ్ కుమార్ మరిన్ని సేవా పథకాలు అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు అరిసె హరి బాబు అభినందనలు తెలిపారు.

# ముస్లిం సోదరులకు చంద్రగిరిలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని...!

## ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొని, ఉపవాస విరమణ అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే...



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చంద్రగిరి పట్టణంలోని ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఇఫ్తార్ విందు అత్యంత ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు, మత పెద్దలు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఫంక్షన్ హాల్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి ముస్లిం మత పెద్దలు ఎదురేగి స్వాగతం పలికారు. అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ ఆయన ఆప్యాయంగా పేరుపేరునా పలకరించారు. ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యేకు టోపీ ధరింపజేసి, సాంప్రదాయ పద్ధతిలో కండువా కప్పి గౌరవించారు. అనంతరం ఆయన వారి సంప్రదాయం ప్రకారం ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఆత్మీయ ఆలింగనం - ఈద్ ముబారక్:కార్యక్రమానికి విచ్చేసిన ముస్లిం సోదరులను ఎమ్మెల్యే పులివర్తి నాని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' అంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో కలిసి సాయంత్రం నమాజ్‌లో పాల్గొని, ఒకరికొకరు పండ్లు, డ్రై ఫ్రూట్స్ తినిపించుకుంటూ ఉపవాస దీక్షను విరమించారు. ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే స్వయంగా ముస్లిం సోదరులకు వంటకాలను వడ్డించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, విందులో కలిసి పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరితో కలిసి సహపంక్తి విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ... సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మంచినీరు కూడా ముట్టకుండా ముస్లిం సోదరులు పాటించే కఠిన ఉపవాస దీక్ష కేవలం శారీరక నియమం మాత్రమే కాదు, అది వారి అచంచలమైన భక్తికి, క్రమశిక్షణకు నిదర్శనం. లోక కల్యాణం కోసం, అల్లాహ్ ఆశీస్సుల కోసం వారు చేసే ఈ తపస్సు అందరికీ స్ఫూర్తిదాయకం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ఇంటి వద్దే ఉంటూ నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరీమణులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. "కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే, పవిత్ర రంజాన్ నియమాలను పాటిస్తున్న మన సోదరీమణులందరికీ నా హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు. వారి ప్రార్థనలు ఫలించి, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. రంజాన్ అంటే కేవలం పండుగ మాత్రమే కాదని, అది పేదవారి ఆకలిని తెలుసుకునే సందర్భమని ఆయన గుర్తు చేశారు. "తమ స్తోమతకు తగ్గట్టుగా నిరుపేదలకు 'జకాత్' (దానం) రూపంలో సాయం చేయడం ముస్లింల గొప్ప సంప్రదాయం. అటువంటి సేవా గుణమే సమాజంలో శాంతిని నెలకొల్పుతుంది" అని ఎమ్మెల్యే పులివర్తి నాని వివరించారు. మసీదులలో ప్రార్థనలు నిర్వహించే ఇమాములకు ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా నూతన వస్త్రాలను అందజేశారు.ముస్లిం మైనారిటీల సంక్షేమమే ధ్యేయం: కూటమి ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యే పులివర్తి నాని వివరణ:చంద్రగిరి నియోజకవర్గంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ, ముస్లిం మైనారిటీల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ చర్యలను వివరిస్తూ, ఆధ్యాత్మిక సేవలో ఉన్న మత పెద్దలను గౌరవించే భాగంగా ఇమాములకు నెలకు ₹10,000, మౌజీములకు నెలకు ₹5,000 గౌరవ వేతనం అందిస్తున్నట్లు తెలిపారు.చంద్రగిరిని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండల కూటమి ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, ముస్లిం సోదరులు అభిమానులు పాల్గొన్నారు.




Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# ఎలక్ట్రిషన్ పై ఆర్ డబ్ల్యూ ఎస్ డిఇ శ్రీనివాస్ ఆగ్రహం.

- స్థానికుల జోక్యంతో కంగు తిన్న డిఇ.
- కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించాలి.
- ఎట్టకేలకు కార్మికులకు జీతాలు విడుదల.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

గొల్లపాలెం రక్షిత మంచినీటి పథకంలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న సత్య వీర వెంకట నాగేశ్వరరావు (కన్నా) పై ఆర్డబ్ల్యూఎస్ డిఇ శ్రీనివాసు తన స్థాయిని మరిచి ఆగ్రహంతో తన ప్రతాపాన్ని చూపించారు. దీంతో అక్కడకు చేరుకున్న స్థానికులు జోక్యం చేసుకుని నిలదీయడంతో తన తప్పును తెలుసుకుని కంగుతిన్నారు.ఈ మేరకు బుధవారం గొల్లపాలెంలో రక్షిత మంచినీటి పథకం వద్దకు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీనివాస్, జెఇ పద్మరూప , కాంట్రాక్టర్ కన్నబాబు విచ్చేసారు.దీంతో డిఇ శ్రీనివాసు జీతాలు విషయంలో సామరస్యంగా పరిష్కరించుకోవాల్సన నీవు పత్రికల్లో కెక్కి పరువుతీసావు అని ఎలక్ట్రిషన్ కన్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆమాట మాట పెరిగి దూషించడంతో అక్కడ ఉన్న స్థానికులు జోక్యం చేసుకుని డిఇ శ్రీనివాసు ప్రవర్తించిన తీరుపై ఘటూగా స్పందించడంతో ఆయన ఒక్క సారిగా షాక్ గురై మౌనం వహించారు.ఇక్కడ పనిచేస్తున్న 11 మంది వర్కర్లలో ఒక వ్యక్తి ఏళ్ళతరబడి అధికారులకు సన్నిహితంగా ఉంటూ ఆర్డబ్ల్యూఎస్ పనుల్లో తన సత్తా చాటుకుంటున్నారని విమర్శించి డిఇ శ్రీనివాస్ వద్ద బాహాటంగా చెప్పటం జరిగింది.అయితే అధికారులు, కాంట్రాక్టర్, స్థానికులు వాదోపవాదాలు నడుమ ఎట్టకేలకు సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు సంకల్పించి అధికారుల సమక్షంలో ఎలక్ట్రిషన్ కన్నా గతంలో తనకు 17500 రూపాయలు నెలకు ఇచ్చేవారని అదేవిధంగా ఇవ్వాలనే పట్టు పట్టుపట్టడంతో ఎట్టకేలకు 17వేల500 రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించారు. అలాగే ఐదు నెలల జీతాలు బకాయిలు గాను రెండు నెలలు తక్షణం ఇచ్చేందుకు కూడా అంగీకరించడంతో సమస్య ఎట్టకేలకు సామరస్యంగా పరిష్కారం అయింది. అయితే తనకు రావాల్సిన జీతం తన బ్యాంక్ అకౌంట్ వేయాలని కన్నా కోరడంతో కన్నాకు తప్ప మిగిలిన వారందరికీ క్యాష్ రూపంలో అందజేసినట్లు కాంట్రాక్టర్ కన్నబాబు సందర్భంగా తెలియజేశారు.

**కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించాలి.**

రాత్రి, పగలు తేడాలేకుండా పనిచేస్తున్న ఇక్కడ కార్మికులకు ఇన్సూరెన్స్ చేయలేదని వారికి తక్షణం ఇన్సూరెన్స్ చేయించాలని డిఇ శ్రీనివాస్ నికోరారు. దీంతో స్పందించిన డిఇ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎక్కడా కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించలేదని విషయం ఉన్నతాధికారులు దృష్టిలో పెట్టి ఇన్సూరెన్స్ చేయించే చర్యలు చేపడతామని డిఇ శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలో త్రాగునీటి సరఫరా విషయంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కొన్ని చోట్ల అయితే త్రాగునీరు అందడం లేదని డిఇ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో అంగర కృష్ణ,అంగర చిన్న,వంకల ఏసు, పోతుల వీరబాబు,అయినాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల శక్తి ఉచిత బస్సు పథకం ప్రారంభం

పచ్చ జెండా వూపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ అంగర, ఎ ఎం సి చైర్మన్ విజయ భాస్కర్



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

దివ్యాంగుల శక్తి ఉచిత బస్సు పథకం బుధవారం పాలకొల్లు లో ప్రారంభం అయ్యింది. మాజీ ఎమ్మెల్సీ అంగర రాంమోహన్, ఎ ఎం సి చైర్మన్ కోడి విజయ్ భాస్కర్ కలసి పచ్చ జెండా వూపి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కర్నేన్ గవురు నాయుడు, రోజా రమణి, పెచెట్టి బాబు, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, మీసాల రాము,ఇంటి శ్రీరాముడు, ఎర్రంశెట్టి పద్మారావు, తులారామ లింగేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల బస్ సర్వీస్ పునః ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

గత కొంత కాలం క్రితం ఆగిపోయిన కొవ్వూరు టు ద్వారకాతిరుమల బస్ సర్వీస్ ను పునః ప్రారంభించటం పట్ల తాళ్లపూడి మండల యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కు ధన్యవాదాలు తెలిపారు. దశాబ్ద కాలంగా ద్వారకా తిరుమల బస్ సర్వీస్ నిలిచి పోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాళ్లపూడి మీదుగా నడుస్తు రద్దైపోయిన కొన్ని బస్ సర్వీస్ లు గురించి శాసన సభ్యులు దృష్టికి తీసుకు రావటం జరిగిందని, కొవ్వూరు..జంగారెడ్డి గుడెం, కొవ్వూరు ద్వారకాతిరుమల బస్ సర్వీస్ లు తమ అన్నదేవరపేట గ్రామం మీదుగా వెళ్లే సర్వీసులు గురించి ప్రస్తావించామని కాకర్ల సత్యేంద్ర తెలిపారు. ఈ మేరకు దివ్యాంగ శక్తి పథకం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే ద్వారాకతిరుమల సర్వీస్ కూడా ప్రారంభించారని అన్నారు. దివ్యాంగ శక్తి పథకం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు స్వయంగా బస్ నడిపారు.ద్వారకాతిరుమల సర్వీస్ బస్ దొమ్మేరు, మలకపల్లి, తాళ్లపూడి, అన్నదేవరపేట మీదుగా వెళ్తుందని ఈ సర్వీస్ ముఖ్యంగా నియోజకవర్గం లోని కొవ్వూరు మండలాల ప్రయాణికుల కోసమే ఎమ్మెల్యే చొరవ తీసుకోవటం పట్ల మండల ప్రజలు తరుపున ధన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా ఇదే విషయంపై తెలుగుదేశం నాయకులు కొప్పాక విజయనంద జవహర్ గతంలో ఆర్టీసీ అభిమన్యానికి ద్వారకాతిరుమల బస్సు కోసం వినతిపత్రాలు అందజేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా కొప్పాక జవహర్ ని అభినందించినట్లు జవహర్ తెలిపారు.

## కోలంక సొసైటి నందు పామాయిల్ సాగుపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

రైతులకు లాభసాటి గల పామాయిల్ సాగుపై దృష్టి సారించిచలని కోలంక సొసైటి అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఉద్యాన శేఖ ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ సాగు ప్రోత్సాహనికి రైతుకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం,కోలంక పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించిడం జరిగింది.ఈ కార్యక్రమం కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు అధ్యక్షతన ఉద్యాన అధికారి కె. శైలజ అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేసాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సూపర్వైజర్ పి. శ్రీనివాస్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న, రైతులు దాట్ల వీర వెంకట సత్యనారాయణ రాజు, తొగరు వీరబాబు, పోలిశెట్టి గోవింద్, నామా కుమార్ స్వామి, బూరెల శ్రీను తదితరులు పాల్గొన్నారు



## అన్నదాన సుఖీభవ పథకంపై ఇంటింటికీ ప్రచారం.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లో సారథ్యంలో ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకాలు గురించి రైతులకు జరుగు లబ్ది పై ఇంటింటికీ వెళ్ళి వివరించే కార్యక్రమం కోలంక గ్రామంలో నిర్వహించారు.ఈమేరకు కాజులూరు మండలం కోతులింకా గ్రామంలో పలువురు రైతులతో మండలవ్యవశాఖ అదికారులతో ఇంటింటికీ వెళ్ళి రైతులకు వివరించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు మేరకు కోలంక గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, డీసీ దాట్ల విజయ గోపాల్ రాజు, అగ్రికల్చర్ ఎ.వో అశోక్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న ,తెలుగుదేశం నాయకులు దాట్ల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర కళాశాలలో ఉగాది వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

శ్రీ వేంకటేశ్వర కళాశాలలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి పంచాంగ పటనం నిర్వహించారు.సాంప్రదాయ వస్త్రాలు ధరించి తెలుగు కవి సి.హెచ్.సంసోన్ ను సత్కరించారు. ఈకార్యక్రమంలో కె.వి.ఆర్.ఎన్.నరసింహరావు,ప్రిన్సిపాల్ కె.మనోహర్, కరాటం.ప్రవీణ్,వై.వరప్రసాద్, సి.హెచ్.జాన్‌పాల్, అరుణ్, వి.ఆర్.ఓ.భరత్, డా.రాయుడు. శ్రీరామచంద్రమూర్తి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.ఉగాది పచ్చడి పంపిణి చేసారు.

## రెడ్డి బాబుకు జిల్లా ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి.నాగ శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా ప్రెస్ క్లబ్ సమావేశం బుధవారం అమలాపురం సర్ అర్థర్ కాటన్ జిల్లా పరిషత్ అతిథి గృహంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.రామారావు మాట్లా డుతూ రాబోయే రోజులలో ప్రెస్ క్లబ్ సభ్యులు తరపున చేయవలసిన సంక్షేమ సేవా కార్యక్రమాలు, పాటించవలసిన నియమ నిబంధనలు, జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ప్రెస్ క్లబ్ సభ్యులందరూ కృషి చేయాలని సూచిం చారు. ప్రెస్ క్లబ్ గౌరాధ్యక్షులు రెడ్డి బాబు ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స పొంది,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆయనకు అమలాపురం లో జిల్లా ప్రెస్ క్లబ్ తరఫున ఆర్థిక సహాయాన్ని మందులు ఖర్చులకు గాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా ప్రెస్ క్లబ్ అమలాపురం తరపున సాలువతో సత్కరించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి నాగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.రామారావు, జాయింట్ సెక్రెటరీ దేవ్ మహేష్, ట్రెజరర్ గోకర కొండ పద్మరాజు,పోలిశెట్టి బాబులు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి ప్రచార ఫ్లెక్సీ ఆవిష్కరించిన ఐటీడీఏ ఏ పీఓ

ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం



రెండవ భద్రాద్రి గా పేరు గాంచిన అల్లూరి సీతా రామ రాజు జిల్లా, వీఆర్ పురం మండలము, శ్రీ రామగిరి గ్రామంలో గల అతి పురాతన స్వయంభూ శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం నందు జరుగు 2025 సంవత్సర శ్రీ రామ నవమి ఉత్సవాలు సందర్భంగా ప్రచార ఫ్లెక్సీ నీ చింతూరు ఐటీడీఏ ఏ పీఓ రామతులసి తన చేతులమీదుగా బుధవారం ప్రారం భించారు. శ్రీరామ నవమి సందర్భంగా మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ చైర్మెన్ పెందుర్తి సుదర్శనరావు, కమిటీ సభ్యులు, కూటమి నాయకులు ఏ పీవో నీ కలిసి శ్రీ రామ నవమి చేయవలసిన ఏర్పాట్ల గురించి చర్చించారు. శ్రీరామ నవమి కి విచ్చేయు భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖలకు ఆదేశాలు ఇస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మాజీ మండల ప్రెసిడెంట్, మాజీ ఆలయ చైర్మెన్ ఆచంట శ్రీనివాస్, ఆలయ అర్చకులు సౌమిత్రి పురు షోత్తమాచర్యులు, చైర్మన్ పెందుర్తి సుదర్శన్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# "రైతన్నా.. నేనున్నా"..
# విత్తనం నుండి విక్రయం వరకు ప్రభుత్వానిదే బాధ్యత

- రైతాంగానికి మంత్రి కందుల దుర్గేష్ భరోసా
- కాపవరం గ్రామంలో విస్తృత పర్యటన.."రైతన్నా మీకోసం" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్
- నిడదవోలు నియోజకవర్గంలో 19,315 మంది రైతుల నుండి ధాన్యం సేకరించి రూ. 38.54 కోట్ల నిధుల జమ చేశామని వెల్లడి
- కాపవరం అభివృద్ధికి రూ. 1.94 కోట్లు వ్యయం చేశామని స్పష్టం..పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్
- కూటమి ప్రభుత్వ హయాంలో ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేశామని పేర్కొన్న మంత్రి దుర్గేష్
- జల్ జీవన్ మిషన్ ద్వారా త్వరలోనే ఇంటింటికీ గోదావరి శుద్ధి జలాల పంపిణీ.
- మార్కెట్ కమిటీకి స్వంత భవనం ఏర్పాటుకు, రైతు బజారు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల లక్ష్యమని, విత్తనం నుండి విక్రయం వరకు పండించిన ప్రతి గింజను కొనే బాధ్యత ప్రభుత్వానిదేనని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరం గ్రామంలో మంత్రి దుర్గేష్ విస్తృతంగా పర్యటించారు. రైతుల ఇంటింటి సందర్శన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మార్చి 16,17,18 మరియు 23,24,25 తేదీల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో కలిసి మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి రైతులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. రైతాంగం సమస్యలు, సాగు అవసరాలు, ఎరువుల లభ్యత తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' నిధులు అందిన తీరును, కలిగిన లబ్ధిని రైతుల ఫోన్లలోనే మెసేజ్ ద్వారా చూపిస్తూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ క్రమంలో రైతులకు అభివాదం చేస్తూ ముందుకు వెళ్లిన మంత్రి దుర్గేష్ కు స్థానిక రైతాంగం, ప్రజానీకం పూలు చల్లి స్వాగతం పలకడం విశేషం.

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

కాపవరం పర్యటనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతుల విజ్ఞప్తి మేరకు సుమారు 600 ఎకరాల ఆయకట్టుకు వెళ్లేందుకు వీలుగా రూ. 35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పుంత రోడ్డు పనులను మంత్రి దుర్గేష్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో 'పల్లె పండుగ' పథకం కింద నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. అనంతరం మార్టేరు–ప్రక్కిలంక ప్రధాన రోడ్డు పనులను పరిశీలించి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో కొత్త రోడ్లు వేయకపోగా కనీసం ఉన్న రోడ్లకు తట్టెడు మట్టి వేసి మరమ్మత్తులు చేసిన పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వంలో యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని మంత్రి దుర్గేష్ వివరించారు.

**కాపవరం గ్రామానికి కూటమి ప్రభుత్వం కేటాయించిన నిధులు,చేసిన అభివృద్ధి కార్యక్రమాలు**

కాపవరం గ్రామ అభివృద్ధి కోసం మొత్తం రూ. 1,94,50,000 ఖర్చు చేశామని మంత్రి దుర్గేష్ గణాంకాలను వెల్లడించారు. ఇందులో పల్లె పండుగ 1 కింద ఒక పనికి రూ.6 లక్షలు, పల్లె పండుగ 2 ద్వారా 4 పనులకు రూ. 66 లక్షలు కేటాయించి రోడ్లు వేశామన్నారు. పంచాయతీ నిధులు రూ. 21.55 లక్షలు, డిస్ట్రిక్ మినరల్ ఫండ్ నుండి రూ.20 లక్షలు, ఎంపీపీ నిధులు రూ.1.08 లక్షలు, గోకులం షెడ్డుకు రూ.2 లక్షలు, నాబార్డ్ నిధులు రూ.1.70 లక్షలు, కాపవరంలో జల్ జీవన్ మిషన్ పనులకు రూ. 75 లక్షలు కేటాయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో జల్ జీవన్ మిషన్ ద్వారా త్వరలోనే గోదావరి నుండి శుద్ధి చేసిన జలాలను కుళాయిల ద్వారా ప్రతి ఇంటికీ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే సంబంధిత కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పెరవలి వేదికగా ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు పాడైన బ్రిడ్జిని బాగు చేసేందుకు ఇప్పటికే అంచనాలు రూపొందించామని, త్వరలోనే నిధులు కేటాయించి పనులు చేపడతామని సానుకూలంగా స్పందించారు.

**వ్యవసాయ పంచసూత్రాలు – స్మార్ట్ ఫార్మింగ్**

ఈ సందర్భంగా కాపవరంలో ఏర్పాటు చేసిన



సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. గతంలో ధాన్యం డబ్బుల కోసం రైతులు నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని, కానీ నేడు ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే, కొన్ని చోట్ల 3–4 గంటల్లోనే నగదు జమ అవుతోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రూ.1600 కోట్లకు పైగా ధాన్యం బకాయిలు పెడితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ బకాయిలు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం రైతును దగా చేస్తే తాము రైతాంగానికి న్యాయం చేస్తున్నామన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఐదు సూత్రాల ప్రణాళికను అనుసరిస్తోందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అందులో భాగంగా నీటి భద్రత (సాగునీటి సరఫరా), డిమాండ్ ఆధారిత పంటలు (లాభదాయక పంటల ఎంపిక),అగ్రిటెక్ (ఆధునిక సాంకేతికత వినియోగం), ఫుడ్ ప్రాసెసింగ్ (పంటకు అదనపు విలువ), ప్రభుత్వ పూర్తి మద్దతు (విత్తనం నుండి విక్రయం వరకు) ను వివరించారు. "కష్టపడి చేసే వ్యవసాయం కంటే స్మార్ట్ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలి. డ్రోన్ల వినియోగానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. రైతు బజార్ల ఏర్పాటు ద్వారా దళారుల ప్రమేయం లేకుండా పంట అమ్ముకునే సదుపాయం కల్పిస్తాం" అని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతు కుటుంబాల అభివృద్ధి కోసమే ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మార్కెట్ కమిటీకి స్వంత భవనం ఏర్పాటుకు, రైతు బజారు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడితో చర్చించామని త్వరలోనే ఆ కల సాకారమవుతుందని హామీ ఇచ్చారు. నిడదవోలు నియోజకవర్గ వ్యాప్తంగా 19,315 మంది రైతులకు రూ. 38.54 కోట్లు జమ చేశామని, ఒక్క కాపవరం గ్రామంలోనే మూడు సీజన్లలో రూ. 103 లక్షలు రైతుల ఖాతాల్లోకి చేరాయని ఆయన వివరించారు. ఈ గణాంకాలే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.రైతు పండించే చివరి గింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వానిదే అని రైతులకు భరోసా ఇచ్చారు. రైతు ఆదాయం పెంపు, పెట్టుబడి వ్యయాల తగ్గింపు, పంటలకు గిట్టుబాటు ధర, ప్రకృతి విపత్తుల్లో రక్షణ, మార్కెట్ స్థిరీకరణ, పొలంబడి ద్వారా శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తున్నట్టు మంత్రి వివరించారు. గత ప్రభుత్వం పాపాలు అధిగమించేందుకు తాము ప్రయత్నం చేస్తున్నామన్నారు. నూటికి నూరు శాతం రైతన్న ఇబ్బందులకు పరిష్కారం చూపిస్తామన్నారు.అందుబాటు లోన్లు, పంట బీమా, నీటి వనరుల మెరుగుదల, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, రైతు సేవా కేంద్రాల బలోపేతం వంటి చర్యలు.. రైతు కుటుంబాల అభివృద్ధి వైపు స్పష్టమైన అడుగులని పేర్కొన్నారు.రాష్ట్రంలో రైతులు స్వయం సమృద్ధి సాధించే పరిస్థితులను క్రమబద్ధంగా తీసుకువస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.ఈ సందర్భంగా రైతుకు సేవ చేయడానికే రాజకీయాల్లో ఉన్నామని చెబుతూ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పేద ప్రజల పక్షాన నిలబడటానికే ఉన్నారన్నారు. చివరగా, "మంచి జరిగితే మంచి జరిగిందని చెప్పండి, సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి. ప్రజలకు సేవ చేయడానికే మేము రాజకీయాల్లో ఉన్నాం" అని చెబుతూ "జై రైతన్నా" నినాదంతో మంత్రి కందుల దుర్గేష్ తన ప్రసంగాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, స్థానిక కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## కోకో సాగుకు ప్రోత్సాహం - రైతులకు ట్రేలు, టార్పాలిన్లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కోకో రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ, కోకో పంటను లాభదాయకంగా మార్చేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కోకో రైతులకు సబ్సిడీపై ప్లాస్టిక్ ట్రేలు, టార్పాలిన్లు, చెక్క బల్లలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించి కోకో రైతులకు అందజే శారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏలూరు జిల్లాలో కోకో సిటీని ఏర్పాటు చేసేందుకు ఇప్ప టికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని, ప్రత్యేకంగా ఈ కోకో సిటీని దెందులూరు నియోజకవర్గానికి కేటాయిస్తూ నియోజకవర్గంలోని కోకో రైతులకు మరింత లాభదాయక పంటలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం ఎంతో గర్వకారణం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

## శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిద్దాం

-చైర్మన్ రాంచంద్ర రావు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణము నందు వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము అభిషేక మండపం లో బుధవారం నాడు 19న జరగబోవు కార్యక్రమములైన శాశ్వత నిత్యాన్నదానం, విశిష్ట ఉగాది పురస్కారం, పంచాంగ శ్రవణం, కొత్త పంచాంగాలు పంచిపెట్టుట, శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవముల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ మొదలైన వాటి గురించి చర్చించడం జరిగింది. అలాగే శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవములు, అభివృద్ధిపై అభిషేక పురోహితులతో సమావేశము ఏర్పాటు చేయడమైనది. ది. 28.3.26 న జరగబోవు కళ్యాణము గురించి రంగ రంగ వైభ వంగా చేయటం కోసం ప్రధాన అర్చకులు, అభిషేక పురోహితులతో సంప్రదించి వారు సూచనలు, సలహాలుతో ముందుకు వెళ్ళుటకు గాను మీటింగ్ నందు చర్చించమైనది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు మరియు ధర్మకర్తలు, సూపరిండెంట్ వాసు, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్, కిష్టప్ప, వీరబాబు, గాయత్రి స్మరత పురోహిత సంఘం అధ్యక్షులు నుదురుపాటి శ్రీనివాస్, సెక్రెటరీ కాశి, వైస్ ప్రెసిడెంట్ టి . శ్రీనివాస్ మరియు అభిషేక పురోహితులు 50 మంది పాల్గొన్నారు

## పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌కు నిర్వాసితుల సమస్యల పై వినతిపత్రం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి కి పోలవరం నిర్వాసితుల సమస్యల పై నాలుగు మండలాల టీడీపీ నాయకులు వినతిపత్రంనీ అందించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, కూనవరం టీడీపీ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు 2022 కటప్ డేట్ వల్ల నష్టపోతున్నారనీ, ఆర్ అండ్ ఆర్ ఫైనల్ పిడిఎఫ్ గ్రామసభలో ఇచ్చిన రోజున కటౌప్ డేట్ ని ప్రకటించాలనీ, పునరావాస కేంద్రంలో పూర్తిగా మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాత ప్రజలను తరలించాలనీ, పెండింగ్లో ఉన్న ఇళ్లకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించాలనీ కోరామని అన్నారు. అలాగే నోటిఫికేషన్ కానీ ఇళ్లకు కూడా త్వరగా నోటిఫికేషన్ ఇచ్చి నష్టపరిహారం చెల్లించాలనీ, గిరిజనులు కొన్ని గ్రామాల్లో కొన్ని ఇల్లు ముంపు గురి అయ్యి అవటం లేదు కానీ పొలాలు ముంపుకు గురి అవుతున్నారు, వాటిని కూడా భూమికి భూమి కాకుండా నష్టపరహారం చెల్లించాలనీ ఆమెకు వివరించి వినతి పత్రాన్ని అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సిద్దు, చెలికాని ఉమ, ఎచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ...
## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

-జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజాభూమి బ్యూరో-కాకినాడ



శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరాది పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.ధర్మం, భక్తి, మరియు సానుకూల ఆలోచనలతో ఈ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించి, విజయవంతమైన జీవితం వైపు అడుగులు వేయాలని, జిల్లా ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఉగాది కానుకగా పోలవరం నిర్వాసితులకు రూ. 250 కోట్ల ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

రాబోయే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, మంగళగిరిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ. 250 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గౌరవ ఎమ్మెల్యేలు మిర్యాల శిరీష దేవి, చెర్రీ బాలరాజు, బోరగం శ్రీనివాసు గారు అలాగే ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పోలవరం నిర్వాసితులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను, అభిప్రాయాలను వివరంగా తెలుసుకున్నారు. నిర్వాసితులు గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులను వివరిస్తూ, ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో ఎదురైన కష్టాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, నిర్వాసితులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ, నిర్వాసితుల పునరావాసం మరియు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నిర్వాసితులు ఈ సందర్భంగా తమ కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయం తమకు ఎంతో భరోసా కలిగించిందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ త్వరగా



పూర్తవాలని, తమ సమస్యలు పూర్తిగా పరిష్కారమవాలని ఆకాంక్షించారు.

ఉగాది పర్వదినానికి ముందు ప్రకటించిన ఈ ఆర్థిక సహాయం, నిర్వాసితుల జీవితాల్లో ఒక కొత్త ఆశను నింపడమే కాకుండా, ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి రుజువు చేస్తోంది. ఈ కార్యక్రమంలో వి ఆర్ పురం టిడిపి మండ ల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమా ర్, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముత్యాల సిద్దార్ధ, వీ.ఆర్ పురం నాయకులు, కూనవ రం మండల అధ్యక్షులు భాస్కర్ రావు, పోల వరం ప్రాజెక్టు నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ప్రతి కుటుంబంలో పారిశ్రామిక ఆధారిత ఉపాధి అవకాశాలను సృష్టించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రావులపాలెం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన, బ్యాంకర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పలు ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తున్నదని, వాటిని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న స్థాయి వ్యాపారాలు ప్రారంభించేందుకు ఎంఎస్ఎంఈ ద్వారా అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. బ్యాంకర్లు మహిళా సంఘాలకు సులభ రుణాలు, ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు, ఆత్రేయపురం, కొత్తపేట, రావులపాలెం మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. మొత్తం కొత్తపేట నుండి 40 మంది, రావులపాలెం నుండి 30 మంది, ఆలమూరు




నుండి 22 మంది, ఆత్రేయపురం నుండి 34 మంది మహిళలు హాజరై ఆసక్తి కనబరిచారు. కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. రాంబాబు, యూనియన్ బ్యాంక్ లీడ్ మేనేజర్ కేశవ వర్మ, సిడ్బి ప్రతినిధి శ్రీనివాసరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.ఎల్.డి.ఓ రాజేశ్వరరావు, రావులపాలెం ఎంపీడీవో సిహెచ్ సుబ్రహ్మణ్యం, నాలుగు మండలాల బ్యాంక్ మేనేజర్లు, ఏపిఎంలు, సీసీలు, వివోఏలు, కూటమి నాయకులు ఆకుల రామకృష్ణ, కొప్పిశెట్టి ప్రసాద్, గుత్తుల పట్టాబిరామారావు, సతీష్ రాజు, కాసా విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికి రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఆదర్శప్రాయమైన వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. అభివృద్ధి కమిటీ సెక్రటరీ, రెడ్డి డ్రగ్స్ అధినేత కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పారిశ్రామిక వేత్తగా మారి సమాజానికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ డాక్టర్ పోతంశెట్టి



శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి విద్యే మూలాధారమని, కుటుంబ వ్యవస్థ బలపడాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్థాయిలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యుడు పి. శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్. అరుణ్ కుమార్, అధ్యాపకులు బిపియన్ రెడ్డి, సుభాషిని, సుమలత, హరిబాబు, చిన్నబాబు, వరప్రసాద్, రాజేంద్ర, సిద్దార్థ, సౌజన్య, దుర్గాదేవి, శ్రీనివాస్, వెంకటలక్ష్మి, యువరాజ్, సుందర్ రామిరెడ్డి, జాయ్ మేడం, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## లింగంపర్తి గ్రామ దేవత నూకాలమ్మని దర్శించుకొని పూజ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో వెలసిన శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవమునకు విచ్చేసి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా అమ్మవారినీ పూజించి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన కూటమీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు వేదికగా ‘శిఖర’

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

స్థానిక వి.యస్.యం కళాశాలలో మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ‘శిఖర’ ఫెస్ట్ రెండో రోజు కార్యక్రమాలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది.క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులను వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఎన్. మూర్తి అభినందించారు. మేనేజ్మెంట్ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. అలీ అన్సారీ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు. ‘శిఖర’ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని ఈవెంట్లకు దారితీస్తాయని పేర్కొన్నారు.



కార్యక్రమం అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మేనేజ్మెంట్ శాఖాధి పతి కె.వి.వి. ప్రకాష్ మరియు ఇతర విభాగాల అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయం




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పేర్ల హర్ష చేజ అనే విద్యార్థి అరుదైన కీళ్ల వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది కలిసి అతని చికిత్స కోసం రూ.15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయాన్ని విద్యార్థి తల్లి ఎం. జానకీదేవికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థి హర్ష చేజ త్వరగా కోలుకుని మళ్లీ పాఠశాలకు హాజరవ్వాలని ఉపాధ్యాయులు, సిబ్బంది మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందేలా బ్యాంకర్ల సహకారం అందించాలి

- వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో కూటమి ప్రభుత్వం ముందడుగు.
- బ్యాంకర్లతో సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు మద్దతునిస్తూ, బ్యాంకర్లు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన పీడీ.డిఆర్డివో.రాంబాబు, ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్, ఎల్డిఎం వర్మ, డి ఎల్ డిఓ ఓరాజేశ్వరరావు, ఆకుల రామకృష్ణ, రావులపాలెం




ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఆత్రేయపురం ఎంపీడీవో రామన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ క్రెడిట్ సౌకర్యాలను విస్తరించేందుకు బ్యాంకర్ల సమావేశం, సంయుక్త మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందేలా బ్యాంకర్లు సహకారం అందించాలన్నారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మరీ ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాల్సిన అవసరం ఉందని, డ్వాక్రా సంఘాల మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఎంఎంస్ఎంఈలకు ప్రొత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలమన్నారు. వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.

## పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో 3 ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు

- భారీ మొత్తంలో నగదు, అక్రమ మద్యంలకు చెక్
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 18.03.2026 నుండి పోలింగ్ తేదీ 09.04.2026 వరకు 24 గంటలూ రొటేషన్ పద్ధతిలో, వారి అధికార పరిధిలో అక్రమ మద్యం, అనుమానాస్పద వస్తువులు లేదా ఆయుధాలను స్వాధీనం చేసుకోవడానికి, నిష్పక్షపాత ఎన్నికలను నిర్వహించడానికి మరియు పెద్ద మొత్తంలో నగదు కదలికలను పర్యవేక్షించడానికి, స్వేచ్ఛాయుతమైన తనిఖీలు సజావుగా జరిగేలా చూసేందుకు చెక్ పోస్టుల వద్ద నిఘా బృందాలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ,ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్ అధికారులను మల్లవరం, నీలపల్లి ,సుంకరపాలెం వద్ద ఏర్పాటు వేసిన చెక్ పోస్టులు వద్ద నియమించడమైనది.ఇరవై నాలుగు గంటల ప్రాతిపదికన పై అధికారులు చెక్ పోస్టుల విధులకు హాజరు కావాలని ఆదేశించారు.షిఫ్ట్ ప్రాతిపదిక పైన పేర్కొన్న ప్రదేశాలలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలనీ జిల్లా ఎస్పీ వారిని కోరారు. చెక్ పోస్ట్ వద్ద టెంట్లు, కుర్చీలు, లైట్లు, నీరు మొదలైన ప్రాథమిక సౌకర్యాలను కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. సంబంధిత అధికారులు చెక్ పోస్ట్ నిర్వహణ కార్యకలాపాలను పర్యవేక్షించాలని మరియు అన్ని సంబంధిత శాఖలతో సమర్థవంతమైన సమన్వయాన్ని నిర్ధారించాలని కాజులూరు మరియు తాళ్లరేవు తహసీల్దార్ల ను కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల సమయంలో జరిగే అవకతవకలను నివారించడానికి చెక్ పోస్టుల వద్ద అత్యంత అప్రమత్తతతో, కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. సంబంధిత అధికారులందరూ తమ విధులను నిర్వర్తించాలని ఉత్తర్వులులో పేర్కొన్నారు. ఉత్తర్వులు విడుదల నాటి నుండి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ,నిర్వహణలో నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి, క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయి. ఏవైనా అవసరమైనప్పుడు పోస్ట్ బృందాలను తనిఖీ చేయడానికి వారి అవసరమైన సహకారం అందించాలన్నారు.